ది మార్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్
వాగేశ్వరరావురోడ్ గాంధీనగరం విజయవాడ 2
యస్ యస్ యల్ సి ప్యాసయిన లేక తప్పిన విద్యార్థులకు సివిల్ మెకానికల్ మరియు ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు గ్రూపులలో గవర్నమెంటు లోయర్, హయ్యర్ గ్రేడు టెక్నికల్ పరీక్షలకు శిక్షణ జూన్ 2వ వారంలో ప్రారంభించబడును 1-5-57 తరువాత ఒకరూపాయి మనియార్డరు ద్వారా పంపి, ప్రాస్పెక్టసు, అప్లికేషన్ ఫారము తెప్పించుకొని వచ్చును
PUBLICITY ARTS

ఆంధ్రపత్రిక

కవిరాజ్ ఎన్ ఎన్ సేన్ వారి
"సిద్ధ మకరధ్వజ"
ఎల్లప్పుడూ వాడండి.
అశాంతమైనఆయుర్వేదమందు సర్వరోగములను నివారించుటకు, స్వస్థత చేకూర్చుటకు బక్కనిటానిక్, పరమల, బలహీనత, నిస్సత్తువ, బుద్ధి మాంద్యం, ఇతరరోగములకు బాగాపనిచేస్తున్నది
కవిరాజ్
ఎన్ ఎన్ సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
18/1,19,లోయర్-చిట్‌పూర్ రోడ్,కలకత్తా-1

The Andhra Patrika - Madras సంపుటం 44 సంచిక 22 FOUNDER: DESODHARAKA K NAGESWARA RAO బుధవారం 24-4-1957 Reg No M 1118 6 పేజీలు 7 నయాపైసలు

గ్రామోద్యోగుల సమస్యల విచారణకు వ్యవధికావాలి

తెలంగాణ ప్రాంతీయ సంఘానికి రూపకల్పన

తొందరపడవద్దని మంత్రి హితవు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 23 గ్రామోద్యోగుల సమస్యను సానుభూతితో పరిశీలించి, తృప్తికరంగా పరిష్కరిస్తానని రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు అన్నారు అయితే అందుకు కొంత వ్యవధి ఇవ్వాలనీ, బెదిరింపులకూ, సమ్మెలకూ లొంగే వ్యక్తినిమాత్రం కానని శ్రీ వెంకటరావు స్పష్టం చేశారు

రాష్ట్రంలో దాదాపు లక్షమంది గ్రామోద్యోగు లున్నారు. ఆంధ్ర జిల్లాల్లో సాధారణంగా గ్రామాలలోని చుమపబులకూ, కరణాలకూ ఇచ్చే సెలవేతం రు 15 వారికి చాలడం లేదు జమాబంది లెఖ్కలూ సర్ చార్జిలెఖ్కల వంటి అనేక లెఖ్కలను వారు తయారు చేస్తున్నారు కొన్నిచోట్ల తలారీలకు ఏడాదికి రు 8, చేతికి మూడు రింగుల కర్ర ఒకటే మాత్రమే ఇస్తున్నారు

వెట్టి, తలారుల జీతాల సమస్యను కూడా పరిశీలించ వలసి ఉన్నది

శ్రీ కళా వెంకటరావు అధీనంలోకి రెవెన్యూ శాఖ కొత్తగా వచ్చినదికనుక రెవెన్యూ శాఖాధికారులను మంత్రి శ్రీ వెంకటరావుకు ఆ శాఖ కార్యదర్శి శ్రీ ఎస్ టి. రాజు విన్నవి పరిచయం చేశారు.

మత్రీకీమరో 47 మంది అరెస్టు

లాహోర్, ఏప్రిల్ 23 పాకిస్థాన్ రాయపుడుగ ఉన్న అల్లా మత్రీఖీని, వారి అనుచరులు 47 మందిని భారత పోలీసులు పరిహద్దులో సంఘటిత శిబిరం ఏర్పాటుచేసినందుకు పోలీసు లు నిన్న అరెస్టు చేశారు

తశిబిరంనుండి కాశ్మీరును విముక్తి చేయటానికి భారతదేశం పైకి దండెత్తి ప్రచారంభిస్తామని అల్లా మాత మత్రీఖీ ప్రకటించివున్నారు.

అరెస్టు చేసినప్పుడు మత్రీఖీ వారి అనుచరులవద్ద రివాల్వర్లు, తేల్పాలు ఉన్నాయనీ, ఒక పహాయ సబ్ ఇన్స్పెక్టరు, ఒక హోలీసును అక్రమంగా శిబిరంలో బంధించినట్లు పోలీసుల ద్వారా తెలుస్తోంది కొన్ని ప్రకటనలు చేయటానికి పోలీసులను బాధించినట్లుకూడా తెలుస్తుంది మత్రీఖీని వారి బంధువులనూ అనుచరులను శిబిరం వద్ద అరెస్టు చేశారు

పాకిస్తాన్‌లో లీగ్ సత్యాగ్రహం

సమష్టి నియోజక వర్గాలకు ప్రతిఘటన

కరాచీ, ఏప్రిల్ 23: పశ్చిమ పాకిస్తాన్‌లో సమష్టి నియోజకవర్గాల పద్ధతిని ప్రతిఘటించడానికి ముస్లింలీగు శాసనోల్లంఘనోద్యమం ప్రారంభం చేయాలని ఆలోచిస్తున్నట్లు, లీగ్ కార్యదర్శి శ్రీ మంజూర్ ఆలం చేదు కబ్బడిచేశారు.

నిన్న జరిగిన ఒక సభలో మాటాడుతూ, ఇందులో పాల్గొనడానికి అప్పటికే వేలమందిదాకా వాలంటీర్లు ముందుకు వచ్చారని, 50 వేల మంది అభిలషణగానే, ఉద్యమం ప్రారంభం అవుతుందని శ్రీ ఆలం అన్నారు

ఈ సభలో ముస్లింలీగ్ అధ్యక్షుడు శ్రీ ఖర్దార్ అబ్దుర్రబ్ నిస్తార్, మౌలానా జార్జుబ్ నూరాని మాట్లాడారు. శ్రీ సురవర్దీ పాకిస్తాన్‌ను నాశనం చేయ్యడానికి పూనుకున్నాడని, ఒక 'దాసు', ఒక 'ఛోర్' ముస్లింలకు ప్రాతినిధ్యం వహించగల పక్షంలో "నాజ్రూలా" వహించ్ తెప్పించటని తీయన గనిపోరు

"నిజానికు కూర్చు పాకిస్తాన్‌లో ఈ సమష్టి నియోజకవర్గాలను పెట్టినప్పుడు హిందువులు శ్రీ సురవర్దీని మెచ్చుకున్నారు పాకిస్తాన్‌ను డొక్కలో కుమ్మడంకుకు సంతోషించారు దీనితో శ్రీ జిన్నా చెప్పిన ద్విజాతి సిద్ధాంతం తూతూరుపోయింది దాన్ని మాత మూర్చాలు శ్రీ సురవర్దీ తూర్చున్నాడు అందుకే అతడ్ని హిందువులు మెచ్చుకుంటున్నారు. కాని ఈ దేశంలో ముస్లింలకు ఎవ్వరికీ ఈసమష్టి నియోజకవర్గాలు వద్దికావు. అంతా ఈ పద్ధతిని ప్రతిఘటించాలి" అన్నారు.

మౌలానా జార్జుబ్ ఇలా అన్నారు "ప్రత్యేక నియోజకవర్గాలను గురించి మనలో మనం పోట్లాడుకోవడం ఘోరంగా వుంది ఒకప్పుడు ముసింలు ప్రత్యేక నియోజకవర్గాలకోసం హిందువులతోను, బ్రిటన్‌తోను పోరాటం సాగించిన రోజులు వున్నాయి ఇవ్వాళ కొందరు ముందుకు వచ్చి, "హిందువులు ముస్లింలు భాయ్ భాయ్" అని కాబుతున్నారు రేపు ఒకరోజున పాకిస్తాన్‌ను తీసుకుపోయి భారతదేశంతో కలిపివేస్తారు.

చుక్కలేని నయాపైసా నాణెములు

చెల్లుతవని రిజర్వు బ్యాంకు ప్రకటన

ముంబాయి, ఏప్రిల్ 23 ఇటీవల ఏప్రిల్ 1వ తేదిని చలువడిన నయాపైసాలలో చుక్కలేక పోవటం కొంత అలజడి కలిగించింది

ఇదంతా దొంగనాణాలు/ చలామణిలో ఉన్నాయని పుకారులవల్ల కలిగింది ఈ అనుమానంతో నాణాలు పరిశీలించగా కొన్నింటిమీద చుక్క ఉండి కొన్నింటిమీద చుక్క లేనివి ఉన్నాయి. ఈ చుక్కనాణాలలో సంవత్సరం అంకెల క్రింద ఉండి కొంతమంది దుకాణదార్లు బస్సు కండక్టర్లుకూడా చుక్కలేని నాణాలను పుచ్చుకోటానికి నిరాకరించారు

దీనికంతటికీ కారణం ప్రభుత్వం దళంకనాణెం బొమ్మలను చిత్రించిన పుస్తకంలో సంవత్సరం అంకెల క్రింద చుక్క ఉన్నట్టు చూపడమే అయి ఉంటుంది ఈ రెండునాణెలు గూడా చలామణీ అవుతాయని యీ నాళ అధికార రీత్యా ప్రకటించారు. రిజర్వు బ్యాంకు కరెన్సీ ఆఫీసర్ యీ వ్యత్యాసాన్ని గురించి చెబుతూ కొన్ని నాణాలు బొంబాయిలోను కొన్ని అలిపూరు టంకశాలలోను తయారైనవని బొంబాయిలో తయారైన వాటికి చుక్కఉన్నదని అలిపూరులో తయారైనవాటికి లేదని వివరం చేశారు

ఒరిస్సా మంత్రి వర్గం

ఆంధ్రులకు ప్రాతినిధ్య మివ్వాలని విజ్ఞప్తి

బరంపురం, ఏప్రిల్ 22 ఒరిస్సా ఆంధ్రులు ప్రస్తుత మంత్రి వర్గంలో తమకు ప్రాతినిధ్యం లేనందుకు దాలా అసమ్మతి తెలియబరుస్తున్నారని, అల్ప సంఖ్యాకులకు తగిన రక్షణలు కల్పించాలన్న సూత్రాన్ని ఆదరించాలంటే పక్షుర్లైన ఆంధ్రప్రముఖునికి రాష్ట్ర మంత్రి వర్గంలో స్థానం ఇవ్వించడానికి కాంగ్రెసు అగ్రనాయకులు, ఆంధ్ర నాయకులు కృషి చేయాలని, ఆంధ్ర ప్రదేశ్ ఉత్తర సరిహద్దు సంఘ సభ్యులు శ్రీ శ్రీపాదవంశేశ్వర్లు విజ్ఞప్తి చేస్తున్నారు

రాష్ట్రపతి ఎన్నిక

కమ్యూనిస్టు సభ్యులు ఓటుచేయరు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 రాష్ట్రపతి ఎన్నికలో కమ్యూనిస్టు శాసనసభ్యులు పాల్గొనరని పార్టీ పాలిట్ బ్యూరో ప్రకటించింది

దీనికి కారణాలను వివరిస్తూ, రాష్ట్రపతి పదవికి ఒక వ్యక్తిని పదే పదే నియమించటం ఉత్తమ రాజ్యాంగ సంప్రదాయం కాదనీ, ప్రజాస్వామ్యం అభివృద్ధి పొందటానికి గూడా యీ పద్ధతి ఉపకరించదనీ పాలిట్ బ్యూరో తెలియజేసింది

దాల్మియాపై అభియోగం విచారణ

మే 3 కు వాయిదా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 భారత్ భీమాసంస్థ అభియోగంలో ముద్దాయిలుగా విచారిస్తున్న రామకృష్ణదాల్మియా, మురి ఎనిమిదిమంది విచారణను ఢిల్లీ, అదనపుజిల్లా మేజస్ట్రేటు శ్రీ డి. డి శర్మ మే 3వ తేదీకి వాయిదా వేశారు

ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ ఎన్నిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 ఉపరాష్ట్రపతి పదవికి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పోటీలేకుండా ఎన్నిక అయినట్లు రిటర్నింగ్ అధికారి శ్రీ యమ్ యన్, కౌల్ యివాళ ప్రకటించారు

డాక్టర్ రాధాకృష్ణన్ మరో అయిదు సంవత్సరాల పాటు ఉపరాష్ట్రపతిగా ఉంటారు

ఈ పదవికి మరెవరూ పోటీ చేయలేదు

రష్యా పరిపాలన వ్యవస్థ గతిస్తోంది

అట్లీ జోస్యం

వాషింగ్టన్ (న్యూయార్కు) ఏప్రిల్ 28 పోలియట్ పరిపాలక వ్యవస్థ క్రమంగా అంతరించిపోతుందని బ్రిటిష్ ప్రధాని లార్డ్ అట్లీ యిక్కడ జోస్యం చెప్పారు

హంగరీలో యిటీవల సంభవించిన తిరుగుబాటు, పోలియట్ యువకులలో వ్యక్తం అవుతున్న మూడనిక సంచలనం, కమ్యూనిస్టుల పరిపాలనకి చిహ్నాలని గూడా శ్రీ అట్లీ తెలియచేశారు.

దేవాదాయశాఖ కమీషనర్

పైడి లక్ష్మయ్య నియామకం

హైదరాబాదు, ఏప్రిల్ 28 శ్రీ రెడ్డి వారి వెంకటరెడ్డికి బదులు ఆంధ్ర జిల్లాల దేవదాయ మతాదాయ శాఖ కమీషనరుగా కంట్రాక్టు పద్ధతిలో మూడుసంవత్సరాలపాటు శ్రీ పైడి లక్ష్మయ్యను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించ దలచినదని తెలుస్తోంది.

ప్రమాదం నివారణలో మరో ప్రమాదం నిర్లక్ష్యంవల్ల కాదు

బస్సు డ్రైవరు శిక్ష రద్దుచేస్తూ ఆంధ్ర హైకోర్టు తీర్పు

హైదరాబాదు, ఏప్రిల్ 22: ఒక ప్రమాదాన్ని తప్పించి బస్సును నడిపించడంలో మరొక ప్రమాదం జరిగితే అందుకు బస్సుడ్రైవరు నిర్లక్ష్యం కారణమని చెప్పరాదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి కె రెడ్డి నిర్ణయించారు.

"బెజవాడ నివాసి శ్రీ కె లక్ష్మీనారాయణ అనే బస్సు డ్రైవరు పెట్టుకున్న అప్పీలును హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. కె రెడ్డి దాఖలు చేసుకుని, లక్ష్మీనారాయణకు కృష్ణాజిల్లా సెషన్సు జడి విధించిన 6 నెలల శిక్షను రద్దుచేశారు

"1955 జూన్ 28వ గుణదల నెజవాడ రోడ్డుమీద లక్ష్మీనారాయణ ఒక బస్సును నడుపుతున్నాడు బెజవాడ పురపాలక సంఘం శివార్లలో బస్సు ఒక రాళ్లగుట్టమీదికి ఎక్కింది, దాని మీదనుంచి దిగడంలో ఒక స్త్రీ మీదుగా బస్సు పోయింది ఆమె అప్పటికప్పుడే మరణించింది" అని నేరారోపణలు అరుపించారు

మొదటి విచారణ జరిపిన న్యాయస్థానం బస్సును లక్ష్మీనారాయణ నిర్లక్ష్యంగా, దుందుడుకుగా నడిపినటు నిర్ణయించి సంవత్సరం కఠినశిక్ష విధించింది. దానిపై లక్ష్మీనారాయణ సెషన్సు అప్పీలు చేసుకోగా శిక్షను 6 నెలలకు తగ్గించారు దానిపై ఇప్పుడు హైకోర్టులో లక్ష్మీనారాయణ అప్పీలు చేసుకున్నాడు

గంటకు 15 30 మైళ్లి మామూలు వేగంతో బస్సును నడుపుకుంటూ బెజవాడ పురపాలక సంఘం శివారదాకా వెళ్ళేప్పటికి ఎదురుగా ఒక రిక్షా రావడం కనిపించింది. దానిని తప్పించుకుపోగా రోడ్డుపక్కనున్న రాళ్లగుట్టమీదికి బస్సు ఎక్కింది ఆ గుట్టమీద నుంచి దిగేప్పటికి బస్సు దేనినో తొలగతోసినట్టుతోసి వెంటనే అపివేయగా ఒక స్త్రీ దెబ్బపడి ఉన్నది "అని దరఖాస్తులో లక్ష్మీనారాయణ వివరించాడు

అప్పీలును దాఖలు చేసుకొంటూ హైకోర్టు న్యాయమూర్తి ఇట్లా అన్నారు "ఒక ప్రమాదాన్ని నివారించేందుకు చేసిన యత్నంలో ఒక రాళ్ళగుట్టపైకి బస్సు ఎక్కింది. అంతటిలోనే ఒక స్త్రీ మీదుగా బస్సు పోవడం జరిగింది రాళ్ళగుట్ట మీదికి బస్సును పోనివ్వాలా లేక ఎదురుగా వస్తున్న రిక్షాను ఢీకొనడమా అనే పరిస్థితిని బస్సు డ్రైవరు ఎదుర్కొని రాళ్లగుట్టమీదికి బస్సును పోనిచ్చాడు కనుక నిర్లక్ష్యం గాని, దుందుడుకు గా గాని బస్సును పోనిచ్చాడన డానికి వీలులేదు రిక్షాను ఢీకొనే ప్రమాదాన్ని నివారించడానికే ప్రతి డైవరు సాధారణంగా యిత్నిస్తాడు అట్లా చేయడంలో అంటే ఒక ప్రమాదాన్ని నివారించడంలో మరొక ప్రమాదం జరిగితే అందుకు బస్సుడైవరు నిర్లక్ష్యం కారణ మనడం న్యాయం కాదు"

కేంద్ర ఆదేశం: త్వరలో రాష్ట్ర మంత్రివర్గ ఉపసంఘ పరిశీలన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 23 "భారత ప్రభుత్వ తుది ఆమోదానికి లోబడి తెలంగాణా ప్రాంతీయ సంఘాన్ని ఎటువంటి స్వరూపంలో ఏర్పాటుచెయ్యాలి? ఆ సంఘం చేయవలసిన పనులు ఏమిటి?" అనే సమస్యను మంత్రివర్గ ఉపసంఘం ఒకటి పరిశీలించే అవకాశం కనిపిస్తోందని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులలో ఒకరు చెప్పారు

తెలంగాణా ప్రాంత ప్రజల ప్రయోజనాలకు రక్షణ కల్పించే విషయమై ఆంధ్రప్రదేశ్ ఏర్పడే ముందు తెలంగాణా, ఆంధ్రప్రాంతాల కాంగ్రెసు నాయకుల మధ్య పెద్దమనుషుల ఒప్పందం జరిగిన సంగతి పాఠకులకు తెలిసినదే ఆ ఒప్పందం ప్రకారం జనాభా దామాషా పనుపరించి ఆంధ్ర ప్రదేశ్ ఆదాయాన్ని ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలకు వినియోగించాలి; తెలంగాణా ప్రాంతం నుంచి సమకూరే ఆదాయంలో ఆ ప్రాంతానికి అత్యావశ్యకత పోగా ఇంకా ఏమైనా మిగిలితే తెలంగాణా అభివృద్ధికి ఒప్పందం ప్రకారం ఖర్చు పెయ్యాలి. తెలంగాణా ప్రాంతంలో ఏర్పడే ఉద్యోగాలు ఖాళీలలోనూ, కళాశాలల్లో విద్యార్థులను చేర్చుకునే సందర్భంలో కూడా అయిదు సంవత్సరాల పాటు "మల్టీ" పద్ధతిని పాటించాలి.

ఈ రక్షణల కోసం తెలంగాణా ప్రాంతీయ సంఘం కృషిచెయ్యాలి తగినంత మంది తెలంగాణా శాసన సభ్యులూ, మంత్రులలో ఈ ప్రాంతీయ సంఘాన్ని ఏర్పాటు చేయవలసి ఉన్నది. "పెద్దమనుషుల ఒప్పందం" ప్రకారం తెలంగాణా అభివృద్ధికి డబ్బు ఎట్లా ఖర్చు చేయ వలసినదీ మంత్రి వర్గానికి ఈ ప్రాంతీయ సంఘం సలహా ఇవ్వాలి. ఒకవేళ ఏ వ్యవహారం గురించి అయినా మంత్రి వర్గానికీ, ప్రాంతీయ సంఘానికీ అభిప్రాయ భేదాలు వస్తే — ఆ సమస్యను గవర్నరు పరిష్కరిస్తారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం స్వరూప స్వభావాలనూ, అదిచేసే పనులనూ వివరించే ముసాయిదాను తయారు చేయవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం కోరినట్టు తెలుస్తున్నది రాజ్యాంగం నిబంధనలకు ముసాయిదా విరుద్ధంగా లేకపోతే దానిని ఆమోదిస్తూ ప్రాంతీయ సంఘాన్ని ఏర్పాటుచేస్తూ రాష్ట్రపతి ఆర్డినెన్సును జారీ చేస్తారు.

తదనుగుణంగా తెలంగాణాకు చెందిన రాష్ట్ర మంత్రులలో ఒకరు ఈ ముసాయిదాను తయారుచేశారు ప్రస్తుతం అది రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది లోకడ ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల కాంగ్రెసునాయకుల మధ్య జరిగిన పెద్దమనుషుల ఒప్పందానికి స్పష్టమైన రూపమిచ్చినవారు ఈనాయకులే

రాజ్యాంగం దృష్ట్యా, ఈ ముసాయిదా, ప్రాంతీయ సంఘం వ్యవహారమూ, ఇందుకు సంబంధించిన అధికారులకు ఒక చిక్కుగా తయారయినట్టు కనిపిస్తుంది ప్రాంతీయ సంఘానికీ, మంత్రివర్గానికీ ఏదైనా ఒక సమస్యపై అభిప్రాయ భేదంవస్తే — ఆ సమస్యను రాష్ట్రగవర్నరు పరిష్కరించాలని పెద్దమనుషుల ఒప్పందంలో ఉన్నది. అంటే రాజ్యాంగంలోని రాష్ట్రానికి అధికారమే అయిన గవర్నరు మంత్రివర్గ నిర్ణయాన్ని తోసిపేసినట్టవుతుంది మరి మంత్రి వర్గ నిర్ణయాన్ని తోసిరాజనే అధికారం రాజ్యాంగం ప్రకారం గవర్నరుకు లేదు అదికాక, ఆచరణలో, దైనందిన వ్యవహార నిర్వహణలో ఒక ప్రభుత్వంలో మరొక ప్రభుత్వం జోక్యం కలిగించుకోవటం ఈ ప్రాంతీయ సంఘం వ్యవహరించవచ్చు ఒకే ఒకరాష్ట్రంలో ఇటువంటి పరిస్థితి అపందర్భం కనా ఇటువంటి సమస్యలన్నింటినీ పరిష్కరించి ఆ తరువాత ప్రాంతీయ సంఘం ముసాయిదాను కేంద్ర ప్రభుత్వానికి పంపించవలసి ఉంటుంది.

రాచర్లలో 216 ఇండ్లు దగ్ధం

రాచర్ల, ఏప్రిల్ 20 మొన్న మధ్యాహ్నం గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదానికి 216 ఇండ్లు ఆహుతియైనవి సుమారు రు 62100 అస్తి నష్టమైనది కొన్ని పశువులతోపాటు, గడ్డివాములు, ధాన్యం, కాలిపోయాయి స్త్రీలను, పిల్లలను ఇండ్లనుండి బయటకు తీసుకురావడంలో శ్రీ వి జగన్మోహనరావు, శ్రీ యం కె విల్సన్ ఎంతో కృషి చేశారు అగ్నిమాపకదళ అధికారి శ్రీ వి కె జేబిడ్ తమదళ సహాయంతో రాత్రింతా మంటలు నార్పారు

ప్రభుత్వం తక్షణ సహాయం అందజేయాలని సంచాయతీ అధ్యక్షుడు శ్రీ దప్పిలి రంగారెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారు

మే 17 న మద్రాసుకు నెహ్రూ రాక

మద్రాసు, ఏప్రిల్ 23 భారత ప్రధాని పండిత జవహర్ లాల్ నెహ్రూ మే 17 వ తేదీని మధ్యాహ్నానికి అక్కడ బయల్దేరి సుమారుపరి నిర్వాణ దినవరి పరమాత్మ ప్రత్యేకవిమానంలో బస్తా ఆరోజు ఉ॥ 11-30 గంటల ప్రాంతాన మద్రాసు చేరతారు ప్రధాని నెహ్రూ గిండీ రాజభవనంలో రెండు గంటసేపు ఆగి తరువాత ప్రయాణం సాగిస్తారు

కేదార్‌నాథ్-గంగోత్రి దగ్గర మార్గం

అలహాబాద్ ఏప్రిల్ 22 కేదార్ నాథ్ నుంచి గంగోత్రికి దగ్గర మార్గాన్ని కనిపెట్టే ఉద్దేశ్యంతో నలుగురు పర్వతారోహకుల బృందం హిమాలయాలలోని రుద్రగైర శిఖరానికి యీ 28 వ బయలుదేరారు వీరు 8 గంగోత్రి శిఖరాలను గూడా

రష్యాలో జరిగిన భయంకర సంఘటనలు

బ్రిటిష్ కమ్యూనిస్టుల సభలో దూషణపూరితమైన చర్చలు

లండన్, ఏప్రిల్ 22: బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీ సమావేశం, క్రీబలు బొబ్బలతోను, ఒకరినొకరు దెబ్బలుదాటిట్టుకొనటంతోను ముగిసింది పశ్చిమల పరస్పరం; పంది అనీ 'శత్రుముఖాడాడు' అని నిందించుకున్నారు

సుప్రసిద్ధ గణిత శాస్త్రజ్ఞుడు ఆచార్య హైమన్ లెవి నిన్న చేసిన ప్రసంగంపై యివాళ యీదురూరం చెలరేగింది

శ్రీ లెవి నిన్నటి సమావేశంలో మాట్లాడుతూ రష్యాలో మహా భయంకరమైన కార్యాలు జరిగాయని చెబుతూ తమ రెండువారాల రష్యా పర్యటనలో, కడుపునిండి పోయిందనీ జీవితాంతవరకూ ఆహారం తీసుకోవలసిన పని లేదనీ తెలియచేశారు.

రష్యాలో ఏమి జరుగుతున్నదీ తెలిసి ఉండి కూడా బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు ప్రజలకు సత్యాన్ని చెప్పకుండా మరుగు పరుస్తున్నారనీ, యీ నాయకులు గంగలో మునుగున్న పార్టీ సభ్యుడుగా తాము ఉండటం లేదనీ ఆచార్య లెవి అన్నారు

లండన్ పత్రికా రచయిత శ్రీ ఆండ్రూలాంగ్‌స్టీల్ యివాళ శ్రీ లెవిని వెన్నెముక లేని మేధావంతుడని విమర్శించారు

ఘనిక వర్గాలకు చెందిన వార్తా పత్రికలు పార్టీ విరోధులను మన్నించి గౌరవించటంలో ఎప్పుడూ తయారుగా ఉంటాయని శ్రీ కాప్‌స్టీన్ అన్నప్పుడు ఈ విధానాన్ని తెగనాడుతూ సభ్యులు హర్షధ్వానాలు చేశారు

దినికి జాన్ మెక్లానిన్ అనే ఒక దుకాణదారుడు లేచినిలబడి 'నీవే శత్రువర్గంలోని వాడివి' 'అబద్ధాలాడుతున్న పందివి' అని తీవ్రంగా నిందించారు

ఈ దుమారం అణిగిన తరువాత, పార్టీలోని అంతర ప్రజాస్వామ్యానికి సంబంధించిన ఒక నివేదికపై చర్చ ప్రారంభం అయింది.

ఈ సమయంలో ఆక్స్‌ఫర్డ్ కళాశాలలో ఆంగ్ల చరిత్రోపన్యాసకుడు శ్రీ క్రిస్టాఫర్ హిల్ పార్టీని దుయ్యబట్టుతూ, బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీకి ప్రపంచంతో సంబంధం లేదనీ, తన స్వకపోల కల్పితమైన ప్రపంచంలోనే విహరిస్తూ ఉంటుందనీ అన్నారు ఈ కాల్పనిక జగత్తులో ఆచార్య లెవి కొంత కొత్త జాతావరణాన్ని ప్రవేశపెట్టారని శ్రీ హిల్ చెప్పారు

హంగరీ పంపటనల మూలంగానిదో కొద్దిమంది మాత్రం పార్టీనుంచి వైదొలగారని కార్యవర్గం భావిస్తున్నదనీ, నిజానికి మొత్తం 27 వేలమంది సభ్యులకు 7 వేలమంది తప్పుకోవటం జరిగిందనీ వీరు తెలియచేశారు

ఈ దోషులకు అన్నిటికీ పార్టీ నాయకులను దుయ్యబట్టటం భావ్యం కాదనీ, ప్రస్తుత పార్టీ పరిస్థితికి తాము కూడా బాధ్యులేనని గూడా శ్రీ హిల్ చెప్పారు.

భారత పబ్లిక్ సర్వీస్ కమీషన్

హైదరాబాదులో పరీక్షా కేంద్రం ఏర్పాటు

హైదరాబాదు ఏప్రిల్ 23 రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషి ఫలితంగా యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరీక్షా కేంద్రాన్ని హైదరాబాదులో ఏర్పాటు చేయడానికి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ అంగీకరించినది. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ అధ్యక్షుడు మొదటిసారిగా హైదరాబాదులో 1957 సెప్టెంబరులో పరీక్ష జరుగుతుంది ఇంతవరకు జాతీయపరీక్షలకు హాజరు కావడానికి హైదరాబాదు అభ్యర్థులు ముదరాబాదు, సికింద్రాబాదు వెళ్ళవలసి వచ్చేది ఇటువంటి పరీక్షల కేంద్రాన్ని హైదరాబాదులో ఏర్పాటు చేయవలసినదిగా ఉస్మానియా పట్టభద్రుల సంఘం ఆంధ్రోత్సవచేస్తూ వచ్చింది

అధిరోహిస్తాయి.

హిమాలయా పర్వతారోహణ క్లబ్బు కార్యదర్శి శ్రీ యస్ పి, అగర్వాల్ యీ బృందానికి నాయకులు.

శేపార్ శాఖ్, గంగోత్రిలను కలిపే యీ దగ్గరదారిని సరించి స్కందపురాణంలోని శేదారఖండంలో చేర్చటం జరిగింది, అయితే దీనిని యింతవరకు ఒక్క ప్రయాణీకుడు గూడా గుర్తించలేదు

తెలంగాణా ప్రాంతీయ సంఘం స్వరూప స్వభావాలనూ, అదిచేసే పనులనూ వివరించే ముసాయిదాను తయారు చేయవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం కోరినట్టు తెలుస్తున్నది రాజ్యాంగం నిబంధనలకు ముసాయిదా విరుద్ధంగా లేకపోతే దానిని ఆమోదిస్తూ ప్రాంతీయ సంఘాన్ని ఏర్పాటుచేస్తూ రాష్ట్రపతి ఆర్డినెన్సును జారీ చేస్తారు.

తదనుగుణంగా తెలంగాణాకు చెందిన రాష్ట్ర మంత్రులలో ఒకరు ఈ ముసాయిదాను తయారుచేశారు ప్రస్తుతం అది రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది లోకడ ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల కాంగ్రెసునాయకుల మధ్య జరిగిన పెద్దమనుషుల ఒప్పందానికి స్పష్టమైన రూపమిచ్చినవారు ఈనాయకులే

రాజ్యాంగం దృష్ట్యా, ఈ ముసాయిదా, ప్రాంతీయ సంఘం వ్యవహారమూ, ఇందుకు సంబంధించిన అధికారులకు ఒక చిక్కుగా తయారయినట్టు కనిపిస్తుంది ప్రాంతీయ సంఘానికీ, మంత్రివర్గానికీ ఏదైనా ఒక సమస్యపై అభిప్రాయ భేదంవస్తే — ఆ సమస్యను రాష్ట్రగవర్నరు పరిష్కరించాలని పెద్దమనుషుల ఒప్పందంలో ఉన్నది. అంటే రాజ్యాంగంలోని రాష్ట్రానికి అధికారమే అయిన గవర్నరు మంత్రివర్గ నిర్ణయాన్ని తోసిపేసినట్టవుతుంది మరి మంత్రి వర్గ నిర్ణయాన్ని తోసిరాజనే అధికారం రాజ్యాంగం ప్రకారం గవర్నరుకు లేదు అదికాక, ఆచరణలో, దైనందిన వ్యవహార నిర్వహణలో ఒక ప్రభుత్వంలో మరొక ప్రభుత్వం జోక్యం కలిగించుకోవటం ఈ ప్రాంతీయ సంఘం వ్యవహరించవచ్చు ఒకే ఒకరాష్ట్రంలో ఇటువంటి పరిస్థితి అపందర్భం కనా ఇటువంటి సమస్యలన్నింటినీ పరిష్కరించి ఆ తరువాత ప్రాంతీయ సంఘం ముసాయిదాను కేంద్ర ప్రభుత్వానికి పంపించవలసి ఉంటుంది.

ఉన్నవారిభూమి లాక్కొని పేదలకు పంచడం పరిష్కారమార్గం కాదు

కమ్యూనిస్టు రెవెన్యూమంత్రి హెచ్చరిక

జడ్జిలేనిజిల్లా

బందరు, ఏప్రిల్ 22

జిల్లాజడ్జీ శ్రీ యస్ ఓబులరెడ్డి ఏప్రిల్ 1 నాడు సెలవు పెట్టినారు తర్వాత ఏప్రిల్ 10 నాడు హైకోర్టు రిజిస్ట్రారుగా పదవి స్వీకరించారు అయితే జిల్లా జడ్జిగా యింతవరకూ ఎవ్వరినీ నియమించలేదు కోర్టుపనులున్నవారికి చాలా యిబ్బంది కలుగుతున్నది అప్పీళ్లు పోగుపడ్తున్నాయి జామీను వుత్తరువులు పొందే వీలులేకుండా పోతోంది వీరంతా హైకోర్టుకు వెళ్ళాలేమో తెలియదు.

తిరువేంద్రం, ఏప్రిల్ 22 ధూపాన్నుల ధూములను పంపిణీ తీసేందుకు ఎలాంటి శాసనాన్ని అమలు జరిపినప్పటికీ రాష్ట్రంలోని ధూపమస్థలకు అది పరిశుద్ధమైన పరిష్కారమార్గం కాలేదనీ శేరళ రెవెన్యూమంత్రి శ్రీమతి కె ఆర్ గౌరి చెప్పారు ఈ కారణం చేత ధూమిలేని రైతులకు, ప్రభుత్వ ధూములను పంపిణీ చేసే అంశాన్ని మాత్రమే తాము పరిశీలించవలసి ఉన్నదని, జిల్లా కలెక్టర్ల సమావేశాన్ని ప్రారంభిస్తూ, రెవెన్యూమంత్రి తెలియజేశారు

రాష్ట్రంలో భూమి లేనివారు అధికంగాను, పంపిణీకి అవకాశం ఉన్న భూమి పరిమితంగాను ఉన్నందువల్ల ధూపమస్యలపై జరిగే చర్చ అతి ముఖ్యమని వివరించారు

జాతీయ కరణ ప్రభుత్వ అభిమతం కాదు

కాలికట్, ఏప్రిల్ 22 కేరళలో ప్రాతిపదిక పరిశ్రమలను జాతీయంచేయటం ప్రభుత్వ అభిమతం కాదనీ, పరిశ్రమలు లేనిది, రాష్ట్రం అస్తిత్వానికి భంగకరమనీ కేరళ పరిశ్రమల మంత్రి శ్రీ కె పి గోపాలన్ చెప్పారు

తమ గౌరవార్థం మలబార్ వాణిజ్య మండలి ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రసంగిస్తూ, వ్యాపారస్తులకు పూర్తి సహాయం లభిస్తుందని మంత్రి హామీయిచ్చారు కేరళ

ఆంధ్రపత్రిక

కడపటి వార్తలు 1 4-57 తేదీ నుండి ఆదివారపు సంచికతో సహా చందా వివరములు

	రూ	(వయా) పైసలు
సంవత్సర చందా	28	00
అర్ధ సంవత్సర చందా	14	00
3 మాసముల చందా	7	00
నెల చందా	2	50
విడిప్రతి సాధారణ దినములలో		7
ఆదివారపు దినపత్రిక		18
సచిత్ర వారపత్రిక		
సంవత్సర చందా	18	00
అర్ధ సంవత్సరచందా	6	50
విడి ప్రతి		25
భారతి (మాస పత్రిక)		
సంవత్సర చందా	12	00
అర్ధ సంవత్సర చందా	6	00
విడి ప్రతి	1	00

మేనేజర్, ఆంధ్రపత్రిక

కావలెను

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంతబాధ్యతపై విక్రయించుకొనుటకు స్యూట్ వెండర్లు కావలెను

ఊరు	జిల్లా
మంగళగిరి	గుంటూరు
బద్వేలు	కడప
ధర్మవరం	అనంతపురం
ముడికశిర	"
కిర్లంపేట	హైదరాబాద్
చిమ్నూరు	"

మేనేజర్, ఆంధ్రపత్రిక

యాత్రా మార్గదర్శి

గంగోత్రి యమునోత్తరి బదరీ కేదార కైలాస మానసరోవరము కాశీ రామేశ్వరాది వందలకొలది క్షేత్రములను వివరించు గ్రంథము 1100 పే 2 కా 300 బ్లాకులు రూ 8/- పో 1-10-0

శ్రీ రామబాబు క్షేత్రము, గుంటూరు-1

బాలి 1920

మహిళల చర్మ సుఖ వ్యాధులకు గ్యారంటీచికిత్స

కృష్ణాగుంటూరు జిల్లాలు

రెడ్డిక్షత్రియ కాలపురం మాచుగోదావరిజిల్లా (కీలకం) కీలకం (ఆంధ్రదేశం)

కోటనుండి నేమ్ వాడండి

క్రమంతప్పకుండా నీమ్ టూత్ పేస్ట్ చిన్నతనంనుంచి వాడితే, పళ్లు, చిగుళ్లు గట్టిపడి జీవితాంతం బాగా వుంటాయి

వేపలోవున్న గుణాలు, దానివల్ల అతిచంగల ప్రయోజనాలు అన్ని మాత్రమే గాక, ఆధునిక దంత వైద్యంలో ప్రశస్తిగాంచిన క్లోరోఫిల్‌లోని గుణాలు కూడా దీనిలో కలవు దంత క్షయం నిరోధించి, నోటిలోని దుర్గంధాన్ని తొలగించి, ఉశ్వాస నిశ్వాసలలో ఊర్వాసన లేకుండా చేస్తుంది.

నీమ్ టూత్ పేస్ట్ అన్నివిధాల శ్రేష్ఠమైనది; అన్ని గుణగణాలు గల మరొక టూత్ పేస్ట్ లేదు

నీమ్ టూత్ పేస్ట్

వేపలోని గుణాలు అన్ని కలవు

Neem TOOTH-PASTE

ఏ కలకత్తా కెమికల్ కం, లిమిటెడ్ కలకత్తా - 29

దక్షిణ ఇండియా కార్యాలయం 5/149 బ్రాడ్వే మద్రాసు-1

Telugu

రాష్ట్ర వార్తలు

రాజమండ్రి

హోమియోపతి వైద్య విధానాన్ని కనుగొన్న డా॥ శామ్యూల్ హానిమన్ 202 వ జన్మదినోత్సవం ఇటీవల ఇక్కడ జరిగింది. ఆంధ్ర హోమియోపతీ పరిశోధన కేంద్రం యాజమాన్యాన జరిగిన ఈ ఉత్సవంలో వైద్యానికి సంబంధించిన వివిధ విషయాలపై శ్రీయుతులు పి. దీక్షితులు, ఎం రామకృష్ణరావు, పి ఎస్ కృష్ణమూర్తి, కె ఆర్ వి శంకరరావు, సి హనుమంతరావు ప్రభృతులు పరిశోధనా వ్యాసాలు చదివారు. అనంతరం జరిగిన బహిరంగసభకు శ్రీ పోతుల వీరభద్రరావు అధ్యక్షత వహించారు. హోమియో వైద్య ప్రాముఖ్యాన్ని గూర్చి శ్రీయుతులు వి మి రామణిర్మ, పి జనార్దనరావు మొదలైనవారు మాట్లాడారు. శ్రీ ఎం రామకృష్ణరావు పట్టణంలో హోమియో వైద్యాలయాన్ని నెలకొల్పవలసిన ఆవశ్యకతను వివరించారు. శ్రీ పి ఎస్ కృష్ణమూర్తి వందన సమర్పణం చేశారు.

విశాఖపట్టణం

జిల్లా హోమియోపతి వైద్యసంఘం ఆధ్వర్యాన ఇటీవల డా॥ హానిమన్ జన్మదినోత్సవం జరిగింది. సభకు శ్రీ వి రామారావు అధ్యక్షత వహించారు.

చిత్తూరు

ఈ నియోజకవర్గం నుంచి లోక్ సభకు ఎన్నికైన శ్రీ ఎం అనంతశయనం అయ్యంగారిని సన్మానించే నిమిత్తం పట్టణ కాంగ్రెసు ఆధ్వర్యాన ఇటీవల ఒక సభ జరిగింది. శ్రీ టి కె టి ఎస్ ఆర్ శాస్త్రాచార్యులు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు వి కృష్ణమూర్తి రావు, జి రామమూర్తి, కె సి వెంకటరాజా మొదలైన వారు శ్రీ అయ్యంగారి కీర్తి పాండిత్యాలను ప్రశంసించారు. శ్రీఅయ్యంగారు ఉచిత రీతి సమాధానం చెప్పారు. శ్రీ డి ఆంజనేయులు వందన సమర్పణం చేశారు.

ఆత్మకూరు

హోమియో వైద్య విధానాన్ని కనుగొన్న డా॥ శామ్యూలుహానిమన్ జన్మదినోత్సవం ఇటీవల డా॥ పద్మజాభాచార్యులు గృహంలో జరిగింది. సభకు డా॥ నరసింహాచార్యులు అధ్యక్షత వహించారు. శ్రీ వెంకటస్వామి డా॥ హానిమన్ జీవితవిశేషాలు తెల్పారు. శ్రీ పద్మజాభాచార్యులవందన సమర్పణం చేశారు.

పోతవరం

పంగిర విద్యాంసుడు శ్రీ పి. ఆంజనేయశాస్త్రికి ఇటీవల దేవాలయ ధర్మకర్త శ్రీ జె మాధవరావు నూతనవస్త్రాలు, రజతపాత్ర బహూకరించారు. శ్రీ ఆంజనేయశాస్త్రి పాటకచేరి నిర్వహించారు. శ్రీ మస్తాన్‌రావు వందన సమర్పణం చేశారు.

అల్లూరు

స్థానిక రామకృష్ణా ఉన్నతపాఠశాల పాలకవర్గాధ్యక్షుడు శ్రీ నూకలపాటి వెంకటేశ్వర్లు రెడ్డి అధ్యక్షతనుఏప్రిల్ 19 వ తేదిని పాఠశాల ఆవరణలో ఒక సభ జరిగినది. శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి పాఠశాలలో చదువుతూ ఇటీవల మరణించిన దేవిరెడ్డి వెంకటరమణారెడ్డి చిత్రపటాన్ని, శ్రీ కే భువనపల్లి సీతారామశాస్త్రిలు చిత్రపటాన్ని ఆవిష్కరించారు. దేవిరెడ్డి వెంకటరమణారెడ్డి జ్ఞాపకార్థం ఆతని తండ్రి శ్రీ దేవిరెడ్డి వెంకటరెడ్డి పాఠశాలలో ఒక గది నిర్మించి ఇచ్చారు. శ్రీ సీతారామశాస్త్రిలు జ్ఞాపకార్థం ఆయన కుమార్తె శ్రీమతి వావిళ్ళ సుబ్బమ్మ మరొకగది నిర్మించి ఇచ్చారు. పాఠశాల కార్యదర్శి శ్రీ అల్లంపాటి రమణారెడ్డి అతిథులకు స్వాగతం ఇచ్చారు. శ్రీ మారంరెడ్డి రామిరెడ్డి ప్రసంగించారు. సహాయ ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎస్ కృష్ణమూచారి వందనసమర్పణ చేశారు. సభకు ముందు శ్రీ వెంకటరెడ్డి తేనీటి విందు చేశారు. రాత్రి విద్యార్థులచే వినోద ప్రదర్శనలు జరిగినవి.

ద్రోణాచలం

కన్యకా పరమేశ్వరి ఉన్నత పాఠశాల విద్యార్థులకు జాయకుడుగా వుండి విద్యార్థులకు అనేక బహుమతులు పాంధించినందుకు శ్రీ వి శేషగిరిరావుకు యీనెల 20 వ విద్యార్థులు సన్మానం చేశారు.

చిత్తూరు

బోర్డుఉన్నత పాఠశాల, పకలార్ధ పాఠశాల ఉపాధ్యాయులు యీనెల 19 నుంచి 3 రోజులపాటు త్యాగరాజ జయంత్యుత్సవాలు జరిపారు. శ్రీ అన్నామలై ప్రభృతులు సంగీత కచేరీలు చేశారు.

హైదరాబాదులో స్త్రీ హత్య

హైదరాబాదు, ఏప్రిల్ 22 నూర్బీఅనే 30 సంవత్సరాల వయస్సు స్త్రీ శవం అమెరికన్ అబ్దుల్ హాకీం ఇంట్లో నేటిఉదయం కనిపించింది. ఏవోతగాదాల కారణంగా ఈమె తన తల్లిదండ్రుల ఇంటికి కొంతకాలం కిందట వెళ్లిపోయిందట. కిందటిరాత్రే ఇంటికి తిరిగివచ్చిందట. నేటిఉదయం ఆమె చచ్చిపడిఉన్నది. పదునైన ఆయుధంతో గొంతుఎవరో కోసినట్టున్నది. పోలీసులు అక్కడికివెళ్లి శవ పంచాయతీ జరిపారు. ఆమెభర్త పరారీఅయినాడు.

చిల్లంచర్ల నియోజకవర్గంలో మధ్యతరగతి కృషిక ఉద్యమం

కమ్యూనిస్టు, భూస్వాముల దౌర్జన్యాల నివారణకు రాజలింగం సంకల్పం

హైదరాబాదు, ఏప్రిల్ 22 — "చిల్లంచర్ల నియోజకవర్గంలో కొన్ని గ్రామాలకు రవాణా సౌకర్యాలు లేవు. అక్కడికి అంతసులభంగా వెళ్లే సౌకర్యం లేదు. కమ్యూనిస్టులూ, భూస్వాములూ ఇంకా ఆ గ్రామాలలో దౌర్జన్యాలు చేస్తున్నారు. ఇటువంటి శిక్షలకు వ్యతిరేకంగా పటిష్ఠమయిన మధ్యతరగతి కర్షకుల ఉద్యమాన్ని రూపొందిస్తాను. కిందటి ఎన్నికలలో నన్ను బలపరచిన కార్యకర్తలందరూ ఈ కృషిలోకూడా సహకరిస్తారని ఆశిస్తున్నాను" అని గుండిపూడి గ్రామంలో జరిగిన సభలో శాసనసభ్యుడు శ్రీ ఎమ్ ఎస్ రాజలింగం అన్నారు.

చిల్లంచర్ల నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ రాజలింగం ఎన్నికయిన సందర్భంలో ఆయనను సన్మానించడానికి యీ సభజరిగింది. శ్రీ రాజలింగానికి శ్రీ రామారావు స్వాగతం చెప్పారు. కాంగ్రెసుసంస్థ ద్వారానూ ఉపమంత్రిగానూ శ్రీ రాజలింగం ప్రజలకుచేసిన సేవను శ్రీ రామారావు ఉద్గడించారు.

అనేక చిక్కులు వచ్చినా లెక్కచెయ్యకుండా ఎన్నికలలో తనను గెలిపించిన ప్రజలకూ, మిత్రులకూ శ్రీ రాజలింగం ఇట్లా కృతజ్ఞత చెప్పారు.

"శాసనసభలోవున్నా లేకపోయినా ఇక్కడి ప్రజల సుఖశాంతులకు కృషి చేయడమే నా కర్తవ్యం. పెద్దపెట్టున దౌర్జన్యాలు జరిగిన ప్రాంతం కనుక చిల్లంచర్ల నియోజకవర్గంలో కొన్ని ప్రత్యేక సమస్యలున్నవి. ఇందుకు ఏ ఒక్క పార్టినిగాని, లేక ఏ ఒక్క వ్యక్తినిగాని నిందించి, సొమ్మిన్ని ప్రయోజనంలేదు. ఈ నియోజకవర్గంలో ఆస్తిపాస్తులకూ, ప్రాణానికీ భద్రత లేకుండా పోయింది. వ్యక్తిస్వాతంత్ర్యం అడుగంటింది. రాజకీయస్వాతంత్ర్యం లేదు. ఈపరిస్థితికి పెద్దరాజకీయ పక్షాలన్నీ కారణమే అయినవి. సులభముగా అక్కడికి వెళ్ళడానికి వీలులేని కొన్ని గ్రామాలు ఈ నియోజకవర్గంలో ఉన్నవి. భూస్వాములూ, కమ్యూనిస్టులూ ఇంకా ఆ గ్రామాలలో దౌర్జన్యాలు సాగిస్తున్నారు. అటువంటి శిక్షలను ఎదుర్కొనేందుకు పటిష్ఠమైన బలీయమైన మధ్యతరగతి రైతుల ఉద్యమాన్ని నిర్మించేందుకు నేను కృషిచేస్తాను. ఎన్నికలలో నాకు విజయానికి తోడ్పడిన కార్యకర్తలందరూ ఈ కృషిలోకూడా సహకరిస్తారని ఆశిస్తున్నాను."

చీరాలలో పన్నుల హెచ్చింపుకు నిరసన

చీరాల, ఏప్రిల్ 19: స్థానిక పురపాలక సంఘం పన్నులు పెంచినందుకు నిరసన వెలిబుచ్చుతూ, పెంచిన మేరకు పన్నుల వసూలు నిలుపుచేయమని అధ్యక్షుణ్ణి గత సాయంకాలం ఇక్కడి గడియారస్తంభంవద్ద జరిగిన బహిరంగ సభలో తీర్మానించడమైనది. పట్టణ ప్రజాబాహుళ్యసంఘపార్టీ కార్యదర్శి శ్రీ బి పి ఆర్ విఠల్ బహిరంగసభకు అధ్యక్షత వహించారు. శ్రీ జి ఆనందరావు ప్రసంగించారు.

పట్టణంలోని మేదర పారిశ్రామికులకు, క్షౌర శాలలకు లైసెన్సు రుసుం రద్దుచేయాలని కూడా పురపాలక సంఘాన్ని కోరుతూ సభలో తీర్మానించడమైనది.

కందాడులో భారత సేవక సమాజం స్థాపన

కాకినాడ, ఏప్రిల్ 17 కందాడు గ్రామంలో భారత సేవక సమాజశాఖకు తాలూకా సమావేశకర్త శ్రీ ఆర్. కె నాయుడు ప్రారంభం చేశారు. శ్రీ యం వెంకటసుబ్బాయమ్మ అధ్యక్షత వహించారు. సేవక సమాజ లక్ష్యాలను వివరిస్తూ ఉభయులు ప్రసంగించారు. గ్రామ ప్రజలు ఎక్కువగా చెరి సహకరించాలని కోరారు.

గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీ కె యస్ వారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ యం. వెంగమనాయుడు, కార్యదర్శి శ్రీ కె వెంకటకృష్ణయ్య, సహాయ కార్యదర్శి-శ్రీ యం కోళయ్య, మరో 14 మంది సభ్యులు (స్వ వి)

మలయా లాటరీ దొంగటిక్కెట్ల అమ్మకం

మద్రాసులో ఒకర్ని అరెస్టు

మద్రాసు, ఏప్రిల్ 23 మలయాలో సాగుతున్న లాటరీ దొంగటిక్కెట్లను భారతదేశంలో చాలాచోట్లలో అమ్మి ప్రజలను మోసగించిన పుదుక్కోట నివాసి ఆర్ బాలకృష్ణన్ అను 30 యేళ్ళ వానిని సి బి డి ఇన్‌స్పెక్టరు శ్రీ గోపాల్ 20వ తేదీన యిక్కడి అరెస్టు చేశారు. ఇతడు ఈ దొంగ టికెట్లను సుమారు రూ 5000 వరకు అమ్మినాడని తెలుస్తున్నది.

స్థానిక సంస్థల సిబ్బంది పిల్లలకు ఉచితవిద్య

మద్రాసు, ఏప్రిల్ 22 స్థానిక సంస్థల ఆధీన తరగతి ఉద్యోగుల పిల్లలకుకూడా 4 వ ఫారంనుంచి 6 వఫారం వరకూ చదివేవారికి జీతాల తగ్గింపు వసతిని వర్తింపచేయటానికి మద్రాసు ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

లచ్చన్న ఇంట్లో చోరీ

ఇద్దరు దొంగలకు చెరి ఏడాది శిక్ష

హైదరాబాదు, ఏప్రిల్ 22

అబ్దుల్ గఫార్ అనే ఎ జి ఖాన్, మహమ్మద్ షరీఫ్ అనే అమీర్ ఖాన్-అనే ఇద్దరు దొంగలకూ చెరి ఒక సంవత్సరం కఠిన శిక్షను జిల్లా మేజస్ట్రేట్ శ్రీ శంకర్ ప్రసాద్ విధించారు. ఈ దొంగలిద్దరూ బెంగుళూరు సెంట్రల్ జైలు నుంచి తప్పించుకుని వచ్చి హైదరాబాదులో దొంగతనాలు చేస్తున్నారు. శ్రీ గాతు లచ్చన్న ఇంట్లోనూ, నగర ప్రధాన సివిల్ కోర్టు న్యాయమూర్తి, శ్రీ తారాచంద్ గుప్త ఇంట్లోనూ ఇటీవల జరిగిన దొంగతనాలు వీళ్లు చేసినవే.

సికిందరాబాదులోని ఒకహోటల్లోకి వెళ్తాండిగా ఈనెల 2 వ తేదిన పిల్లిని పోలీసులు అరెస్టు చేశారు. అప్పటి కప్పుడు సోదాచేయగా పిల్లి దగర ఒక రివాల్వరూ, బంగారు గొలుసు మొదలయినవి దొరికినవి. శ్రీ యుతులు లచ్చన్న తారాచంద్ గుప్త గారల ఇళ్లలోపోయిన చేనని వీటిని ఆతరువాత గుర్తు పట్టారు.

నేరాలను వీళ్ళు ఒప్పుకున్నారు. బెంగుళూరు సెంట్రలు జైలు నుంచి తప్పించుకు వచ్చినట్టుకూడా అంగీకరించారు.

ఆదర్శ మహిళాసంస్థ వార్షికోత్సవం

కాకినాడ, ఏప్రిల్ 18 ఇక్కడి ఆదర్శ మహిళాసంస్థ ప్రథమ వార్షికోత్సవంగతసాయంకాలంజరిగినది. జ్యుడిషియల్ సబ్ మాజిస్ట్రేట్ శ్రీ వి సుందరలాల్ అధ్యక్షత వహించారు. విద్యార్థినుల ప్రార్థనతో వార్షికోత్సవ సభ ప్రారంభమైనది. కార్యదర్శిని నివేదిక సమర్పించారు. స్థానిక పంచాయతి అధ్యక్షుడు శ్రీ మెండు నరసింహారావు సాంఘిక సంక్షేమ కార్యక్రమాలుఉన్నాయని సహాయసహకారాలతో అవులు జరుగుతున్నవని సూచిస్తూ, ఇక్కడ ఆదర్శ మహిళా సంస్థ స్థాపించి నిర్వహిస్తున్న శ్రీమతి బి. కె వెంకటరమణమ్మ కృషిని ప్రశంసించారు. ఈ సంస్థకు తోడ్పడవలసినదని ఆయన పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

క్రీయుతులు బి వి నరసింహారావు, జి ముల్లికార్జునరావు, బొమ్మిరెడ్డి పల్లి రామలింగేశ్వరరావు, శ్రీమతి తిరుమల భాగ్యలక్ష్మమ్మ మున్నగువారు ప్రసంగించారు. శ్రీమతి సి హెచ్, సత్యవతీదేవి పాటకచేరి జరిగినది. విద్యార్థినులు 'పాడి-పోస్యం' 'కరుణామయి' నాటికలు ప్రదర్శించారు. (స్వ వి)

రేవేంద్రపాడు ఉన్నత పాఠశాల

రేవేంద్రపాడు, ఏప్రిల్ 19: గుంటూరు జిల్లా రేవేంద్రపాడు చంద్రమౌళి బోర్డు ఉన్నత పాఠశాల వార్షికోత్సవం నిన్న శ్రీ జటా వల్లభుల పురుషోత్తం అధ్యక్షతను జరిగినది. శ్రీ ఎస్ జి రంగా పతాక ప్రతిష్ఠాపనంచేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కార్లమూడి రామేశ్వరరావు వార్షిక నివేదిక సమర్పించారు. శ్రీకొండవీటి వెంకటకవి ఆంధ్ర సాహిత్య విశారదుడు గురించి ప్రసంగించారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టడమైనది. రాత్రి విద్యార్థులచే వినోద ప్రదర్శనము జరిగినది.

కడప

కడప, ఏప్రిల్ 21 ప్రభుత్వ బహుకార్డ సాధక ఉపాధ్యాయినీ శిక్షణ పాఠశాల వార్షికోత్సవం నిన్న శ్రీ ఎస్ రంగారెడ్డి అధ్యక్షతను జరిగింది.

పాఠశాల సాంఘిక సంక్షేమ సంఘ సభ్యులు ఉదయం పారిజనవాడను శుభ్రపరిచారు. బీదపిల్లలకు వస్త్రాలు, మిఠాయి పంచిపెట్టారు. సాయంత్రం జరిగిన బహిరంగసభలో పాఠశాల సూపరింటెండెంట్ శ్రీమతి ఎస్ పోమిరెడ్డి వార్షిక నివేదిక సమర్పించారు. సభాధ్యక్షుడు తమ ప్రసంగంలో పాఠశాలను మరోపక్కా భవనంలోకి మార్చవలసిన అవసరాన్ని గూర్చి, స్త్రీలకు పనికివచ్చే విద్యగూర్చి ప్రసంగించారు. విద్యార్థినులు సాంస్కృతిక వినోద కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీ రంగారెడ్డి బహుమానాలు పంచిపెట్టారు. (స్వ వి)

జంషెడ్పూర్ ఆంధ్రుల శ్రీరామనవమి ఉత్సవం

జంషెడ్పూర్, ఏప్రిల్ 18 "బర్రా మైన్స్" ఆంధ్ర సంఘం యాజమాన్యాన ఈనెలకు 6 తేదీనుంచీ 16 వతేదీ వరకూ శ్రీరామనవమి ఉత్సవాలు జరిగాయి.

ప్రతిరోజు హరికథలు, బుఱ్ఱకథలు, సంగీత కచేరీలు మొదలైన కార్యక్రమాలు నిర్వహించారు. 17 వ తేదిన శ్రీ భాస్కరరావు 200 మంది బీదలకు అన్నదానం చేశారు.

ఆకాశవాణి

గురువారం, ఏప్రిల్ 25

హైదరాబాద్ (411 మీటర్లు)

ఉ॥ 6-50 సుప్రభాత్ 7 కె వా 7-15 డి పార్వతి, 7-45 క వా 8 ఆం వా 8-15 హిం వా 8 30 సితార్ 8 45 భజన్

మ॥ 12-30 శాస్త్రీయసంగీత్ 12-50 సు వా 1 మహిళా మండలి (మద్రాసు నుండి రిలే) 1 30 వాద్యవైవిధ్యం, 1-50 కె వా

సా॥ 5-30 కె శారదాదేవి 5 45 హిందూస్థానీ సంగీతపాఠం 6 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వా 6-15 సితార్ 6-30 గ్రామసీమ 7 కె వా 7-15 గ్రామసీమ 7 30 రాష్ట్ర పరిపాలనా విషయములు (దర్శ) 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7 50 జి బాలరాజ్ 8 ఆంధ్రప్రదేశ్ జానపదగీతాలు (విజయవాడ నుంచి రిలే), 8-15 రాగం, తానం, పల్లవి (మద్రాసు నుంచి రిలే) 9 ఆం వా 9-15 ఉపా 9-30 డి పార్వతి, 10 ఏ హెచ్ గూంజ్ కర్ 10-30 ప్రసార సమాప్తి

విజయవాడ (357 మీటర్లు)

ఉ॥ 6 30 సుభోదయం, 6-35 ప్రసార విశేషాలు 6-40 భక్తిరంజని 7 కె వా 7-15 డి పార్వతి (హైదరాబాద్ నుంచి రిలే) 7-45 సంగీత శిక్షణ, 8 ఆం, వా

మ॥ 12 30 వడులిన్ 1 మహిళా మండలి (మద్రాసు నుంచి రిలే) 1 30 గానసుధ, 1 40 హిం వా 1 50 కె వా 2 సారంగి

సా॥ 5-50 కొండపల్లి సీతారామయ్య 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా 6 15 గ్రామస్థుల కార్యక్రమం 7 కె. వా 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 రాష్ట్రపతి పాలనా విషయాలు (హైదరాబాదు నుంచి రిలే) 7 45 ఆకాశవాణి వాద్యబృందం 8 ఆంధ్రప్రదేశ్ జానపదగీతాలు 8-15 రాగం, తానం, పల్లవి (మద్రాసునుంచి రిలే) 9 ఆం వా 9 15 గీతాలు 9-30 కె సీతారామయ్య 10 వడులిన్ షేక్ దాదా 10-30 ప్రసార సమాప్తి

మద్రాస్ (ఎ) (819 1 మీటర్లు)

ఉ॥ 6 50 స్వాగతం 6-55 కార్యక్రమ వివరణ 7 వాద్యసమ్మేళనం 7-15 కె వా 7-30 శారదా శంకర్

మ॥ 12-30 ఎస్ ప్రమీల 1 మహిళామండలి 1-30 గీతమంజరి 1-40 హిం వా 1-50 గీతమాలిక 2 కె వా 2-10 కె ఆర్, వెంకటరామన్ 2-40 వేణువు 2-50 జయలక్ష్మి సుందరాజన్,

సా॥ కర్ణాటక సంగీతం 5-30 నాదస్వరం ఎస్ నటరాజప్పిళ్ళ 6-05 ప్రాంతీయ వా 6-15 ఎస్ రామచంద్రన్ 6-45 శారదా శంకర్ 7-15 కె. వా 7-30 కె ప్రసంగం 7-45 బి వరళి 8 ఆంధ్రప్రదేశ్ జానపద గీతాలు 8-15 రాగం, తానం, పల్లవి 9 వాద్యసంగీతం 9 30 సుగమ సంగీత్ (తిరుచి నుంచి రిలే) 10 శ్రోతలు కోరినపాటలు 10 80 ప్రసార సమాప్తి

మద్రాస్ (బి) (211 8, 41 82 మీటర్లు)

ఉ॥ 6-50 (ఎ) వరె 7 తెనుగు వా 7-15 ఉదయగానం 7-80 (ఎ) వరె 8 ఆంగ్ల వా

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-80 (ఎ) వరె 1 గీత మాలిక 1 80 ఆంగ్ల వా 1-40 గీత మంజరి 1-50 తెనుగు వా 2 సుగమ సంగీత్ 2 10(ఎ) వరె.

సా॥ కర్ (ఎ) వరె 5-50 స్థానిక ప్రకటనలు 6 ఆంగ్ల వా 6-05 ప్రాంతీయ వా 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 కె.వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 రాష్ట్ర పరిపాలనావిషయాలు (హైదరాబాదు నుంచి రిలే) 7-45 సంధ్యాగానం 8 (ఎ) వరె 9 ఆంగ్ల వా 9-15 ఆంగ్ల ప్రసంగం 9-30 రభళి రిలిండి (నాటిక) 9-45 (ఎ) వరె 10-80 ప్రసారసమాప్తి

మంత్రుల గదుల మార్పు

హైదరాబాదు, ఏప్రిల్ 22 సచివాలయంలో ఇదివరకు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి కూర్చునే గదిలో పోలీసు శాఖ మంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి యివాళ కూర్చుని పని ప్రారంభించారు.

శ్రీ రంగారెడ్డి నిన్న మొన్నటిదాకా వినియోగించిన గదిలోకి ఆర్థిక మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి కూర్చుని రెవెన్యూశాఖ మంత్రి శ్రీ కళా వెంకటరావు ఇదివరకటి తన గదిలోనే తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు.

మంత్రుల కార్యక్రమం

హైదరాబాదు, ఏప్రిల్ 22 కడపలో ఈ నెల 28 వ జరిగే జిల్లా రెవెన్యూ శాఖ ఉద్యోగుల ఆటల పోటీలకు ఆర్థిక మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహిస్తారు. 24 వ ముద్దనూరు, ప్రొద్దుటూరు చూస్తారు. 24 రాత్రి కర్నూలులోమకాం. 25 వ పత్తికొండ తాలూకాలోపర్యటన. 26 వ సికిందరాబాదుకు తిరిగి వస్తారు.

పాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ డి సంజీవయ్య ఈ నెల 24 వ కర్నూలు వెళ్తారు. 25 వ గిద్దలూరు, 27 వ నంద్యాల వెళ్తారు. 28 వ గుంటూరు మీదుగా తెనాలి వెళ్తారు. 29 వ సికిందరాబాదుకు తిరిగి వస్తారు.

క్రీడారంగం

వీరరాఘవగుప్త జన్మదినోత్సవం

గుంటూరు, ఏప్రిల్ 15 వ్యాయామ కళోద్ధారకులైన ఆచార్య గర్రె వీరరాఘవగుప్త 61 వ జన్మదినోత్సవము నిన్న ఇక్కడి శ్రీ కన్యకాపరమేశ్వరీ గుడిలో జరిగినది. తెనాలి వాస్తవ్యులు శ్రీ నందిపాటి వెంకటనారాయణ అధ్యక్షతన వహించారు. శ్రీ దాచేపల్లి రామబ్రహ్మ సిద్ధాంతి వేదోక్తమైన ఆశీర్వాద ప్రవచనంతో జన్మదినోత్సవ సభ ప్రారంభమైనది. శాసనసభ్యులు శ్రీ తెన్నేటి జాలయ్య, మ్యునిసిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఎమ్ వి కృష్ణయ్యశెట్టి, శ్రీ కర్పూరపు రామకృష్ణమూర్తి ప్రభృతులు హాజరైనారు.

అధ్యక్షులు వ్యాయామకళ ఉద్ధరించడానికి శ్రీ వీరరాఘవగుప్త గత 88 సంవత్సరాలుగా చేసినకృషి ప్రశంసిస్తూ, వారివద్దను, వారి శిష్యులవద్దను వేలకొలది యువజనులు శిక్షణ పొందారని చెప్పారు. వారు తాము ఆర్జించిన దంతా ఆరోగ్య విజ్ఞానవ్యాప్తికి ఖర్చు పెట్టుతూ వచ్చారు.

శ్రీ గుప్తను పూలమాలలతో అలంకరించారు. వాణిజ్యమండలి స్థానిక పత్రికా రచయితల సంఘము పట్టణ కాంగ్రెసు సంఘము తదితర సంస్థల తరపున ఆయనకు పూలమాలలు సమర్పించడం జరిగినది.

శ్రీ జాలయ్య, శ్రీ కృష్ణయ్యశెట్టి గారలు శ్రీ గుప్తారావు సేవను కొనియాడుతూ ప్రసంగించారు.

శ్రీ గుప్త తమకుజరిగిన సన్మానానికి కృతజ్ఞత తెలియపరచుతూ యథోచితంగా సమాధానం ఇచ్చారు.

వైశ్య వ్యాయామసంఘ యజమాన్యాన ఈ జన్మదినోత్సవము జరిగినది.

మధ్యరకం ప్రాజెక్టులు

రాయలసీమ ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి

హైదరాబాదు, ఏప్రిల్ 28 కర్నూలుజిల్లా పరదరాజుల ప్రాజెక్టు జాలేరు ఆనకట్ట, పరిటేరు ప్రాజెక్టుల పనిని మధ్యరకం ప్రాజెక్టులుగా ప్రారంభించ నలసినదిగా పార్లమెంటు సభ్యుడు శ్రీ పెండెకంటి వెంకటసుబ్బయ్య, శాసన సభ్యుడు శ్రీ విజయ భాస్కర రెడ్డి ముఖ్యమంత్రికి విజ్ఞప్తిచేశారు.

కరువు నివారణ పథకాలలో రెండవ పంచవర్ష ప్రణాళికలో పైన వివరించిన ప్రాజెక్టులను చేర్చవలసినదుకు విజ్ఞప్తిలో కృతజ్ఞత తెలియచేశారు. నిరుద్యోగులకు వృత్తి చూపించడానికి వీలుగా వీటి పనులను వెంటనే ప్రారంభించవలసినదిగా కోరారు.

సర్వోదయ సమ్మేళనం ప్రకాశంగారి ఆసక్తి

హైదరాబాదు, ఏప్రియల్ 19 సేవాగ్రామం ఆశ్రమంనుంచి నిన్న ఇక్కడికి వచ్చిన ఆచార్య భవ్యాలీ నేటి ఉదయం శ్రీ ప్రకాశంపంతులు గారిని వారి వసతి గృహంలో కలుసుకొని సర్వోదయ ప్రచారం గ్రామరాజ్యస్థాపన, భూక్రాంతి, విషయాలను గురించి చర్చించారు.

స్వరాజ్యంతోపాటు గ్రామరాజ్య స్థాపనకూడా మీరు చూడాలని కోరెక్క అని శ్రీ భవ్యాలీ అనగా, 'చూస్తూనే ఉన్నానని' పంతులుగారు బదులు చెప్పారు

'వచ్చే సర్వోదయ సమ్మేళనానికి మీ ఆశీర్వచనాలు పంపాలి, అని శ్రీ భవ్యాలీగారు అనగా పంతులుగారు నవ్వుతూ ఆశీర్వచనాలు పంపటమేమిటికి? నేను స్వయంగా ఈసర్వోదయం "సర్వోదయ సమ్మేళనానికి రాకతప్పదనవి అనుకుంటున్నాను, వస్తాను" అని చెప్పారు

శ్రీ భవ్యాలీతోపాటు, శ్రీ ప్రభాకర్ జీ, శ్రీ ఉమ్మెత్తల శేషయ్యరావు, శ్రీ ఊటుకూరి నరసింహారావు, ప్రభృతులు ప్రకాశంగారితో సంభాషించారు

అనంతపురంలో ఇళ్ల పన్ను రాబడి

నిరుటికన్నా ఎక్కువైంది

అనంతపురం, ఏప్రిల్ 22 మామూలుగా జాలుగు సంవత్సరాల కొకసారి పన్నులను పరిచేసే పద్ధతిలో ఈసారి అనంతపురం పురపాలక సంఘం ఇళ్ళ పన్ను మొత్తాన్ని రు 82,885 కి పెంచారు

మొదటి ఎక్కువపడినవి పన్నులపై 2648 అప్పీళ్లు రాగా అందుకు సంబంధించిన అధికారి వాటిని విచారించి రు 4856 తగ్గించినతరువాత సే1956-57 రెండవ అర్థ సంవత్సరానికి ఇళ్ళ పన్ను పద్దున పురపాలక సంఘానికి రు 32,985 ఆదాయం చేరినది. మొదటి అర్థసంవత్సరానికి తూడ్చున పురపాలక సంఘానికి మొత్తం రు. 1,71,017 వసూలు అయినది. ఇంటి పన్ను రేటును అంత ఎక్కువ చేయలేదుగాని, ఇది వరకు తక్కువపన్ను వసూలుచేస్తున్న ఇళ్ళపై పన్ను ఇప్పుడు ఎక్కువచేసి నందున ఇదివరకటికంటే

సమష్టి నియోజకవర్గాల వల్ల విప్లవం తప్పదు

పాక్ పార్లమెంటులో క్రైస్తవ నాయకుని హెచ్చరిక

అధికసంఖ్యాకులను నమ్మితే రక్షణ ఉంటుందని సురావర్దీ జవాబు

కరాచీ, ఏప్రిల్ 22 పశ్చిమ పాకిస్తాన్‌లో సమిష్టి నియోజకవర్గాల పద్ధతిని ప్రవేశపెట్టడాన్ని గురించి నేడు పాక్ పార్లమెంటులో చర్చ ప్రారంభమైంది పాక్ క్రైస్తవ నాయకుడు, శ్రీ సురవర్దీ ప్రభుత్వం తలపెట్టిన ఈ మార్పును గట్టిగా విమర్శించారు ప్రభుత్వం అల్పసంఖ్యాకులను ఖాతరు చేయక, ఈ పద్ధతిని ప్రవేశపెడితే, దేశంలో విప్లవం తప్పదని, ఆ క్రైస్తవ నాయకుడు శ్రీ గిబ్బన్ హెచ్చరించారు

1956 నియోజక వర్గాల పట్టానికి శకరణ రూపంగా, పశ్చిమ పాకిస్తాన్‌లో వున్న ప్రత్యేక నియోజకవర్గాల పద్ధతిని మార్చాలని ప్రభుత్వం తలపెట్టి, బిల్లును తెచ్చింది దీన్నిగూర్చి ముందు శ్రీ సురవర్దీ మాట్లాడారు ఈమాటల్లో భారతదేశం విభిన్న అదిగాగల అనేక అంశాలు వచ్చాయి పశ్చిమ పాకిస్తాన్‌లో ప్రత్యేక నియోజక వర్గాలు ఎందుకు అనవసరమో అన్ని విషయాలను వివరిస్తూ శ్రీ సురవర్దీ ఒక గంటకు పైగా మాట్లాడారు క్రైస్తవ నాయకుడు శ్రీ గిబ్బన్ ధాదాపు రెండు గంటల సేపు మాట్లాడారు సభ లేచేవరికి ఆయన ప్రసంగం ఇంకా పూర్తి కాలేదు శ్రీ గిబ్బన్ ప్రసంగంలో శ్రీ సురవర్దీ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు

అబద్ధాలపై బ్రతికే ప్రభుత్వం

శ్రీ సురవర్దీ ప్రభుత్వం తెచ్చిన ఈ సవరణల్లో, పాకిస్తాన్‌లో అల్పసంఖ్యాకులు మాత్రమే పోరారని, దీన్నిగూర్చి జనభావం ఏమీ తెలుసుకోలేదని శ్రీ గిబ్బన్ ప్రభుత్వాన్ని కోరారు "సురవర్దీ ప్రభుత్వం (అబద్ధాలమీద బ్రతుకుతోంది. ఈ నియోజక వర్గాలను గురించి ఢాకాలో ఒకమాట, ఇక్కడ ఒకమాట చెబుతోంది ఇది ఇస్లాం లాగాలేదు పాక్ రాజ్యాంగంలోంచి ఆ ఇస్లాం అనే మాటను తొలగించడం మంచిది మీ కంటే ఆ భారత దేశం నాలెంట్ అక్కడ వారు ఒక ప్రత్యేక వర్గానికి 10 సంవత్సరాలపాటు రాజ్యాంగంలో రక్షణ ఇచ్చారు' అన్నారు

జిన్నా ఇచ్చిన హామీ

పాకిస్తాన్ ఏర్పడేముందు, అల్పసంఖ్యాకులకు ప్రత్యేక నియోజక వర్గాలు వుంటాయని శ్రీ జిన్నా వ్రాతమూలకంగా హామీ ఇచ్చివున్న సంగతిని శ్రీ గిబ్బన్ సభకు నివేదించారు తర్వాత ఈ సురవర్దీ ప్రభుత్వంగూడా అట్టిహామీని ఇచ్చింది ఇప్పుడు తన మాట నేగాక, అప్పుడు శ్రీ జిన్నా వ్రాతమూలకంగా ఇచ్చిన హామీని గూడా భంగంచేస్తున్నది అని శ్రీ గిబ్బన్ శ్రీ సురవర్దీ ప్రభుత్వాన్ని నిందించారు అల్పసంఖ్యాకుల సంరక్షణను గూర్చి ఇట్లా ఆటలు ఆడితే విప్లవం తప్పదని హెచ్చరించారు. ఇటువంటి పరిస్థితులలో విప్లవం తప్పని పరిఅవుతోంది ఈ పద్ధతి కొనసాగితే, మేము తప్పకుండా విప్లవం లేవదీసి తీరుతాము. మీకు బలం వున్నదని, మమ్మల్ని అణచగల్గితే, అణచవచ్చు; అయితే నేను అన్ని త్యాగాలు చెయ్యడానికి సిద్ధంగా వున్నానని చెబుతున్నాను నా ప్రజలకోసం నేను ఏమైనా చేస్తాను అన్నారు

రెండురకాల పద్ధతులు హానికరమని సురావర్దీ

శ్రీ సురవర్దీ తన ప్రసంగంలో పశ్చిమ పాకిస్తాన్‌లో ప్రత్యేక నియోజక వర్గాలను తీసివేసి, సమిష్టి నియోజక వర్గాలను ఎందుకు అమలుపరచవలసి వస్తున్నది వివరించారు అందుకు ఆయన చెప్పిన కారణాలు ఇట్లా వున్నాయి (1) తూర్పు పాకిస్తాన్‌లో ఒకరకం నియోజకవర్గాలు, పశ్చిమ పాకిస్తాన్‌లో ఇంకోరకం నియోజక వర్గాలు వుండటం బాగుండదు అట్లా వుంటే, అందరు మనల్ని కొట్టిరిస్తారు. పాకిస్తాన్ రెండు భాగాలైపోయిందనీ అందులో ఒకరికి, ఒకరికి పడదని అంటారు. (2) తూర్పు పాకిస్తాన్‌లో ఒక పద్ధతి పశ్చిమ పాకిస్తాన్‌లో ఇంకో పద్ధతి అమలులో వుంటే, దేశద్రోహ శక్తులు తలఎత్తి, బలపడతాయి పాకిస్తాన్‌లోని ఈ రెండు భాగాలమధ్య విరోధాన్ని తెచ్చేందుకు ప్రయత్నిస్తాయి (3) తూర్పు పాకిస్తాన్‌లో జరిగిన ఎన్నికలు, ఇతరత్రా జరిగిన ఉపఎన్నికలు వీటిఅన్నింటివల్ల ప్రజలకు సమిష్టి నియోజకవర్గాల పద్ధతి నచ్చిందని తేలిపోయింది అందువల్ల ముస్లింలీగు, ఇంకా ఇతరులు, ఈ జనభావాన్ని ఆహ్వానించడం మంచిది (4) పశ్చిమ పాకిస్తాన్‌లో 100కి 98 మంది ముస్లింలు. అందువల్ల ఇక్కడ ఏరకమైన నియోజకవర్గాల పద్ధతి అమలులోవున్నా, వచ్చే పెద్దతేడా ఏమీ లేదు (5) అదీకాక ఒక అల్పసంఖ్యాకులకు ఏకొద్ది స్థానాలో శాసనభల్లోను అక్కడ లభ్యమైనంతమాత్రంచేత వారికి రక్షణ దొరకడంలేదు వారి రక్షణ అంతా అధిక సంఖ్యాకులను నమ్మడంలోవుంది. అల్పసంఖ్యాకులను రక్షించడం అధిక సంఖ్యాకుల బాధ్యత (6) పాకిస్తాన్ ప్రధాన సూత్రాలలో ప్రత్యేక నియోజక వర్గాలప్రధానమైనవి అందులో అనుమానం ఏమీలేదు కాని ఇస్లాంకు గూడా ఇవి ప్రధానం అనడం అపహాస్యంగా వుంటుంది ఇతర ముస్లిం దేశాలలో ఈప్రత్యేక నియోజకవర్గాలు లేవు అందుచేత వారు ముస్లింలుకారంటామా? అదితప్పు ఇస్లాము, ప్రత్యేక నియోజక వర్గాలు ఒకటికాదు అందువల్ల సమష్టి నియోజకవర్గాలు పద్ధతిని అనుసరించడంలో తప్పేమీ లేదు. (7) ప్రత్యేక నియోజక వర్గాల పద్ధతిని అనుసరిస్తే, నియోజకవర్గాలను నిర్ణయించడం కష్టమైపోతుంది కష్టం కాదు, అసలు సాధ్యమేకాదు పైగా అనవసరపు తగాదాలను తెచ్చిపెడుతుంది ఖాదియాన్‌లు ముస్లింలా? కాదా? అన్న తగాదావంటి తగాదాలు మళ్లీ తలఎత్తుతాయి ఇటువంటి అన్ని తగాదాలు, సమిష్టి నియోజకవర్గాలను ఆమోదిస్తే, శాంతియుతంగా తీరిపోతాయి

భారతదేశ విభజన కారణాలు

ఈ సందర్భంలో శ్రీ సురవర్దీ భారత దేశం విభజన ఎందుకు జరిగిందో వివరించారు. భారతదేశం ఏక ఖండంగా వున్నప్పుడు ముస్లింలకు, ప్రత్యేక నియోజకవర్గాలు అవసరమైనాయని, అయితే అక్కడ ముస్లింలు, హిందువులకన్న తక్కువ సంఖ్యలోవున్నా, దేశంలో పెద్దజనాభాలో ఒకరు అవడంవల్ల, అప్పుడు అట్లా ఏర్పాటుచేయడం అవసరం అయిందని, నిజంగా భారతదేశంలోని హిందువులు, ముస్లింల హక్కులను గుర్తించివుంటే, దేశవిభజనే అక్కర లేకుండా పోయేదని, హిందువులు సరిగా వ్యవహరించనందువల్ల, దేశం విభక్తం అయిందని శ్రీ సురవర్దీ వివరించారు

క్రైస్తవ నాయకుని ఖండన

శ్రీ గిబ్బన్ తన ప్రసంగంలో, శ్రీ సురవర్దీ, దేశవిభజనకు చెప్పిన ఈ కారణాన్ని ఖండించారు దేశవిభజన నిజంగా జరగవలసిన అవసరం లేదన్న శ్రీ సురవర్దీ అనడం, నిజానికి, యథార్థానికి, దూరంగావుంది అన్నారు. డా॥ అంబేద్కర్ దేశవిభజనను గురించి వ్రాసిన గ్రంథంలోంచి, కొన్ని భాగాలు చదివి వినిపించి, శ్రీ గిబ్బన్ శ్రీ సురవర్దీ వాదాన్ని ఖండించారు

శ్రీ సురవర్దీ తన ప్రసంగంలో ఒకచోట, కాస్త, అదినుంచి అల్పసంఖ్యాకుల సంరక్షణ అంటే మహాఅసక్తి గలవాడినని అన్నారు. దీన్నిగూడా శ్రీ గిబ్బన్ ఖండించారు. శ్రీ సురవర్దీ 1948 లో మాట్లాడిన మాటలను ఇక్కడ ఉట్టంకించారు. 1948 లో ఈ సురవర్దీ ఎక్కడ వున్నారో? ఇక్కడా లేదు, అక్కడా లేదు పాకిస్తాన్ రాజకీయాల్లోనే లేదు. అప్పుడు ఈయన ఇచ్చిన సంరక్షణ ఏమిటో? అని ప్రశ్నించారు ఇప్పుడు శ్రీ సురవర్దీకి సత్యం ఏమిటో, సిద్ధాంతం ఏమిటో అవసరం లేకుండా వుంది ఆ రెంటికీ శ్రీ సురవర్దీ ఇప్పుడు ద్రోహం చేస్తున్నారు ద్వంద్వవ్యక్తిత్వం చేత బాధ పడుతున్నట్లు కన్పిస్తుంది అబ్బా, బుబ్బాలాగా, ఆయన పాకిస్తానీ కాకాలను పంటున్నాడు ప్రపంచపౌరుడిలాగా వ్యవహరిద్దామను పంటున్నారు అన్నారు శ్రీ గిబ్బన్

రిపబ్లికన్ పార్టీ

శ్రీ గిబ్బన్ ఒక్క శ్రీ సురవర్దీనే గాక, రిపబ్లికన్ పార్టీని గూడా దుయ్యబట్టారు ఈ రిపబ్లికన్‌లు ఎవరు? వీరందరు కలిసి 28½ మంది వున్నారు. వీరు ఎవరికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు? దేశంలో అల్లర్లు తిప్పవు దేశం నాశనగల్గంతం అయిపోతుంది అని హెచ్చరించారు

ముస్లింలీగు ప్రదర్శనలు

ఖలీఖుజ్జమాన్ హెచ్చరిక

పార్లమెంటులో ఈ గల్లంతు ఇట్లా జరుగుతూ వుంటే, బయట ముస్లింలీగర్లు ప్రదర్శనల కొలువు ప్రారంభించారు. సురావర్దీ బొమ్మను ఒకదాన్ని తెచ్చి, దాన్ని పడిబజారులో తగులబెట్టారు. పశ్చిమ పాకిస్తాన్‌లో సమిష్టి నియోజకవర్గ పద్ధతిని ప్రవేశపెట్టడానికి వ్యతిరేకంగా ఈ ప్రదర్శనలు ప్రారంభం అయినాయి గల్లంతు జరక్కుండా ప్రభుత్వం గట్టి పోలీసు బందోబస్తూ, అది చేసింది పార్లమెంటు భవనం చుట్టూ ముళ్ళతీగలు వెయ్యడమేగాక, సాయుధ పోలీసు బలగాన్ని కాపాలా ఉంచింది ఈ ప్రదర్శనలలో ప్రముఖుడు ముస్లింలీగు నాయకుడు శ్రీ చౌదరి ఖలీఖుజ్జమాన్‌గూడా వున్నారు. శ్రీ సురవర్దీ పాకిస్తాన్‌కు, పాకిస్తాన్ ధర్మానికి చేస్తున్న అపకారాన్ని, అవ మానాన్ని, తాను ఎప్పుడు విస్మరించక పని, తిరిగి పాత ధర్మాన్ని స్థాపించే దాకా నిద్రపోనని అన్నారు

జపానుకు సురావర్దీ

పార్లమెంటులో మాటాడ వలసిన కాలంగుమాటలు మాటాడి, శ్రీ సురావర్దీ జపానుకు బయలుదేరి వెళ్ళిపోయారు దారిలో కలకత్తాలో ఒకగంట ఆగారు అక్కడ ఆయన పాతమిత్రులు, వాళ్లూ ఆయన్ను కలుసుకున్నారు. పత్రికా విలేకరుల ప్రశ్నలకు సమాధానం ఇస్తూ తాను శ్రీ జారింగ్ జాత్యాన్ని గురించి గాని, ఆయన నివేదికను గురించిగాని, ఇప్పుడు ఒక్కమాట గూడా చెప్పనన్నారు లండన్‌లో కామన్‌వెల్త్ ప్రధానుల సభ అప్పుడు శ్రీ నెహ్రూతాను కలుసుకుంటానని, మార్గంలో వున్నాను గనుక, వేరే ప్రకటన ఏమీ చెయ్యనని గూడా చెప్పారు.

రాజ్యసభకు కేరళ ప్రతినిధి

తిరువేంద్రం, ఏప్రిల్ 22 కేరళ నుంచి స్వతంత్ర పక్షీయుడు డాక్టర్ పి కె థామస్ పోటీ లేకుండా రాజ్యసభకు ఎన్నిక అయినారు

మరో స్థానానికి కమ్యూనిస్టు, పి యన్ పి అభ్యర్థులు పోటీచేస్తున్నారు ఈ 29 న పోలింగ్ జరుగుతుంది ఈ రెండు స్థానాలకు కాంగ్రెస్ పార్టీఅభ్యర్థులను నిలబడలేదు,

నిమ్నజాతి సమాఖ్యచే కొత్త పార్టీ ఏర్పాటు

నాగపూర్, ఏప్రిల్ 22: అఖిల భారత నిమ్నజాతి సమాఖ్య కార్యవర్గం 'జాతీయ రిపబ్లికన్‌పార్టీ' అనే పేరుతో నూతన పక్షాన్ని ఏర్పాటు చేయటానికి, అక్టోబర్ 8 న లేదీన యిక్కడ సర్వ సభ్య సమావేశం జరపాలని నిర్ణయించింది.

డా॥ అంబేద్కర్ ఆశయానికి అనుగుణంగా యీపార్టీ స్థాపన జరుగుతున్నదని, సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ హరిదాస్ ఆవాలే చెప్పారు.



విశాఖపట్టణం జిల్లాలో నిరుద్యోగ సమస్య చాలా తీవ్రతరమైనది — దానికి తోడు తక్కువ అన్ని జిల్లాలకన్నా — జనాభివృద్ధి ఎక్కువ స్వతంత్రంగా — తిండికొరతవల్ల — బర్మా, మలయా, మరితర దీవులకూ వలసవెళ్లి — ప్రజానీకము బ్రతికేవారు రెండవ ప్రపంచ సంగ్రామంలో — వెళ్లిన జనమంతా వాపసు వచ్చారు యుద్ధకాలంలో దొరికిన — ఉద్యోగాలూ పోయాయి గత పన్నెండు ఏళ్లనుంచీ — ఉద్యోగసాధక కార్యాలయంవద్ద — కదిపిన తేనెపట్టు చుట్టూ, ఈగలు మూగినట్లు — పేరులు నమోదు చేయించుకోవటంకోసం ఎడతెరిపిలేకుండా మూగుతున్నారు నిరాశుఎరగరు కార్మిక శాఖాధికారి శ్రీ ప్రభాకరరావు నాయుడు, ఉద్యోగ సాధక కేంద్రోద్యోగి శ్రీ వీరాస్వామీ, నిరుద్యోగులతో.

కలకత్తా ఆంధ్ర సంఘం ఏప్రిల్ 20 నాడు "సుమస్తా" నాటకాన్ని చేశారు నటులు శ్రీ డి. జ కర్మ, శ్రీ చక్రవర్తి, శ్రీ పి యస్ రామారావ్, శ్రీ జ భాస్కర్



కాజేపల్లిగూడెం 'ఆదర్శ మహిళా సంఘ'లో 'లేడీస్ క్లబ్'లో ఏర్పాటు చేసుకున్న క్రీడారంగం

ఆంధ్ర బ్యాంకు సిబ్బంది కోర్కె

ప్రభుత్వోద్యోగి మధ్యవర్తిత్వం

తాత్కాలికంగా ప్రదర్శనల నిలుపుదల

మదరాసు, ఏప్రిల్ 23 ఆంధ్ర ప్రదేశ్ మధ్యవర్తి ఉద్యోగి ఆంధ్రా బ్యాంకు ఉద్యోగుల కోర్కెల పరిశీలనకు పూనుకుంటున్నట్లు తెలుస్తుంది ఈపరిశీలన పర్యవసానం తేలేవరకు ఆంధ్రాబ్యాంకు ఉద్యోగుల సంఘం ప్రదర్శనమును తాత్కాలికంగా ఆపుజేసింది

మదరాసులోని ఆంధ్రా బ్యాంకు ఉద్యోగుల సమాజేశం 20 తేదీన అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ జజార్జనపల్లి అధ్యక్షతనను జరిగింది

ప్రారంభంలో శ్రీ ఆర్ యస్ మూర్తి ఉద్యోగులసంఘం తమ కోర్కెలను తెలియబర్చి నప్పటినుండి ఇంతవరకు జరిపిన కృషిని సమీక్షించారు ఆంధ్రాబ్యాంకు ఉద్యోగుల వైద్య సహాయం, కలుపు కార్యాలు ఎక్కువ చేయటమేగాక జీవనభృతి ఇప్పించాలని కోరారు ఏప్రిల్ 4వ తేదీన కోర్కెల దినం జరిపి, 8 వ తేదీ నుండి భోజన కాల సమయంలో లింగిచెట్టివీధిలోని బ్యాంకు కార్యాలయంముందు ప్రదర్శనం చేస్తూవున్నారు కాని బ్యాంకు యాజమాన్యం సరియైన సమాధానం ఇవ్వలేదనీ చెప్పారు

శ్రీ, నీళ్లే 1949 నుండి బ్యాంకు ఉద్యోగులు ఉద్యోగపరిస్థితులను బాగు చేసుకోవటానికి సాగిస్తున్న పోరాటం గూర్చి చెప్పి పోరాటం సాగిస్తున్నందుకు ఆంధ్రాబ్యాంకు ఉద్యోగులను అభినందించారు

శ్రీయుతులు సి శ్రీరాములు, టి వి అనంతరామన్, వి కృష్ణమూర్తి కూడా ఉద్యోగులలో ఐకమత్యం ఆవశ్యకతగూర్చి మాట్లాడారు

విదేశాంగశాఖ స్థాపనకు ఘానాకు నిపుణులు

కొలంబో, ఏప్రిల్ 23 ఇటీవల స్వాతంత్ర్యం పొందిన ఆఫ్రికన్ రాజ్యం ఘానా విదేశాంగ కార్యాలయం స్థాపించుకోవానికి సలహాకోసం నిపుణులను పంపవలసిందని సీలంకు ప్రభుత్వాన్ని అడిగింది

కాని సీలంకు మేతర విదేశాంగ కార్యాలయాన్ని పునర్నిర్మించుకోవలసిన స్థితిలో ఉన్నందువల్ల నిపుణులను పంపలేదని అధికారులు చెప్పారు

అనంతపురం, ఏప్రిల్ 22 అనంతపురం జిల్లా కేంద్ర గ్రంథాలయం యాజమాన్యాన పామిడిలో ఒకగ్రంథాలయాన్ని ఏర్పాటుచేశారు ప్రారంభోత్సవ సభకు పంచాయతీ ఉపాధ్యక్షుడు శ్రీ గుప్త అధ్యక్షత వహించారు సభికులకు ప్రధానోపాధ్యాయుడు శ్రీ అహమ్మద్ స్వాగతం చెప్పారు కేంద్ర గ్రంథాలయాధికారి శ్రీ కె ఎస్ ప్రసంగించారు. శ్రీ నరసింహమూర్తి వందన సమర్పణ చేశారు

అణ్వస్త్ర పరీక్షల నిలుపుదల

జపాన్ విజ్ఞప్తికి అమెరికా నిరాకరణ

వాషింగ్టన్, ఏప్రిల్ 23: అణ్వస్త్ర పరీక్షలను ఆపుచేయించాలనే ఉద్దేశంతో జపాన్ ప్రధాని నుండి ప్రత్యేక రాయబారి కాని నుట్సుషీటా అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డలెస్‌ను కలుసుకున్నారు

అమెరికా అణ్వస్త్ర పరీక్షలను ఆపు చెయ్యడల్చుకోలేదని శ్రీ డలెస్ చెప్పేశారట

రష్యాలో సభా ప్రపంచం అంతా నిరాయుధీకరణకు ఒక ఒప్పందానికి వస్తే అమెరికా పరీక్షలు మానవచ్చారట. అయితే ఈ పరీక్షలవల్ల కలిగింపబడానికి వీలుంటుందో గమనించి తగు విధంగా జాగ్రత్త పడగలరని చెప్పారు

క్రిస్టమస్ దీవులలో బ్రిటిష్ మొగటాన్ బాంబు పరీక్షలపైనా ఆపుచేయించాలని జపాన్ ప్రతినిధి విజ్ఞప్తి చేశారు దీనికి కూడా శ్రీ డలెస్ ఒప్పుకోలేదట

సంయుక్త విజ్ఞప్తికి క్రుష్చేవ్ సూచన

జపాన్ ఆలోచిస్తుందిట

టోకియో, ఏప్రిల్ 22 అణ్వస్త్ర పరీక్షలవల్ల ఆహారాదికాలు కలుషం కాలేదనీ, ప్రజలకు హానిలేదనీ విశదీకరిస్తూ, జపాన్ ప్రభుత్వం ఇటీవల తన ప్రజలకు ఇచ్చిన హెచ్చరికను ఉపసంహరించుకుంది.

పరీక్షలను తాత్కాలికంగా నైనా ఆపుచేయాలని బ్రిటన్ అమెరికాలను రష్యా జపాన్‌లు సంయుక్త విజ్ఞప్తి చెయ్యాలని రష్యా కమ్యూనిస్టు కార్యదర్శి శ్రీ క్రుష్చేవ్ చేసిన సూచనను గురించి ఆలోచిస్తున్నట్లు తమకు తెలియదని జపాన్ ప్రధాని ఇకాడా పార్లమెంటు సభ్యులకు చెప్పారు అయితే శ్రీ క్రుష్చేవ్ సూచన రాయబారిద్వారా అధికారరీత్యా అందలేదని ప్రధాని చెప్పారు

అయుఃక్షీణం

వాషింగ్టన్, ఏప్రిల్ 22 రేడియో ధార్మికశక్తి మనుష్యులపై ప్రసరించి పట్టయితే వారికి, వారికి పుట్టుందు కలిగే సంతతికికూడా అయుఃక్షీణంకన్పడదని పరిశోధనలవల్ల విదర్శకులు కనుపడినట్లు, అమెరికన్ అణుశక్తి సంస్థకు శాస్త్ర పరిశోధకుడు డా॥ రాబర్ చెప్పుకున్నారు.

ఎలుకలపై ఈశక్తిని ప్రసరింపచేసి చూడగా పైనిదర్శనాలు కనుపడ్డాయట అయితే ఈప్రభావానికి ప్రత్యక్షంగా లోనైయ్యే మనుష్యులకే అయుఃక్షీణం కలుగుతుందట

ప్రమాదం లేదు

టోకియో, ఏప్రిల్ 22 ఇటీవల రష్యన్ అణ్వస్త్ర పరీక్షలవల్ల ఆహారాదికాలు కలుషం కాలేదనీ, ప్రజలకు హానిలేదనీ విశదీకరిస్తూ, జపాన్ ప్రభుత్వం ఇటీవల తన ప్రజలకు ఇచ్చిన హెచ్చరికను ఉపసంహరించుకుంది.

1957 లో మీ యొక్క అదృష్టము

ఒక పోస్టు కార్డుపైన వీకిష్టమగు ఒక పువ్వుపేరున్నూ, వీ పేరున్నూ, విడువామయున్నూ వ్రాసినవంతవలో, వీవు కార్డు వ్రాసిన తేదీ అగాయతు 12 మాసములలోను వీయొక్క అదృష్టము, వ్యాపారంలో లాభనష్టములు ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు మార్పులు, సంతానము, వివాహము, శ్రీ సుఖము, ఆరోగ్య విషయము మొదలగు వాటిని గురించి స్పష్టముగా వ్రాసి రూ 1-4-0 లకు మాత్రము వి.పి గా పంపగలము (వి పి ఖర్చులు ప్రత్యేకం) దుష్టగ్రహములు లేవైన యన్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపుదుచేయుడమగును ఒకసారి పరీక్షించి చూడుడు

Pt. Dev Dutt Shastri Rai Jyotshi (P 13) JUULLUNUR CITY

Iris Inks for ALL PENS IN FIVE COLOURS

ఐరిస్ సిరాలు

ఫౌంటెన్ కలాలకు చాలా మంచివి.

తయారు చేయువారు:

Research Chemical Laboratories,
Madras-4, Bangalore-3, New Delhi-1

"కమల్"

అగ్గిపెట్టెలు

ఎల్లప్పుడు కమల్ అగ్గిపెట్టెలను వాడి తద్వారా 500 తక్కువ ఆదాయపు స్త్రీలకు సహాయపడండి

ది ముషీరాబాద్ మ్యాచ్ ఇండస్ట్రియల్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్,
అజమాబాద్, హైద్రాబాద్

అన్ని జిల్లాలలో ఏజంట్లు కావలెను.



నా ప్రియమైన సిగరెట్

సిజేర్స్

టెండరు నోటీసు

కడపజిల్లా, నందలూరు పంచాయతీ వారికి ఈ క్రింద సుదహరించిన పనికి సీలువేసిన టెండర్లు 2-5-1957 నేడు సాయంకాలం 4 గంటల వరకు ఈదినమున సంతకము చేసిన వారిచే వేరువేరుగా తీసికొనబడును అదినమే సాయంకాలం 5 గంటలకు నందలూరు పంచాయతీ ఆఫీసులో టెండర్లు తెరువబడును వివరములు కావలసినవారు ఆఫీసు పనిచేయు వేళలలో తెలిసికొనవచ్చును

1. 1957-58 వ సంవత్సరములో పెల 1 కు సుమారు 18 డబ్బాలు సప్లయి చేయుట (డబ్బా 1 కి 4 గ్యాలనులు) కట్టవలసిన డిపాజిట్ రు 25/-
2. 1957-58 వ సంవత్సరమునకు కావలసిన స్టేషనరీ సామానులు సప్లయి చేయుట కట్టవలసిన డిపాజిట్ రు 15/-
3. 1957-58 సంవత్సరమునకు 400 C. P 6 పెట్రోమాక్సులైట్లు పెలింగుట కట్టవలసిన డిపాజిట్ రు 50/-

(సం) పి వెంకటరమణారెడ్డి,
కార్యనిర్వహణాధికారి
నందలూరు పంచాయతీ, తేది 22 4 57

విరేచనము క్రమంగా లేనప్పుడు

లాక్సిల్

వాడండి

చాకలేట్ మాదిరి రుచిగా ఉండు బేధి ఔషధము

బెంగాల్ కెమికల్ కలకత్తా బొంబై కాన్పూర్

మద్రాసు స్టేట్‌కు డిస్ట్రిబ్యూటర్లు
M/S. ఆర్ ఎల్ గౌండర్ & కో, 59, బందర్ వీధి మద్రాసు

ఆంధ్ర స్టేట్‌కు డిస్ట్రిబ్యూటర్లు M/S సత్యనారాయణ ఫార్మసీ, మమ్మురివీధి, విజయవాడ-1 & విజయనగరం

గంటల పంచాంగం

శ్రీ హేమలంబ సం॥ చైత్ర బ॥ దశమి
1957 సం॥ ఏప్రిల్ 24 బుధవారం
బు॥ దశమి 22 25 ధని 14-48
వర్జ్యం 21-47 ల 28 35 వ
బు॥ ఏకాదశి ఏప్రిల్ 25 గురువారం
గురు॥ ఏకాదశి 24-39 శత 16-35
వర్జ్యం 23-40 ల రా 1-26 వ

ఆంధ్రపత్రిక

ఒకరికి తుది మొదలిండిన
వరవరి యప్రియము తన మనంబున కగు దా
నొడలుంక కవసేయకునికి
వరాయణము వరమధర్మ పథములెల్లన్
(మహాభారతము)

శ్రీ హేమలంబ సం॥ చైత్ర బ॥ దశమి
బుధవారం

గ్రామోద్యోగుల సమస్యలు

ప్రభుత్వంనుంచి వేతనాలు పుచ్చుకుంటున్నా గ్రామాధికారులు ఉద్యోగులుకారు. అధికారం వంశపారంపర్యా సంక్రమిస్తున్నా అది వృత్తిగాదు. వీరు పూర్తిగా అధికార వర్గానికి చెందరు. కేవలం అనధికారులు గాదు. అందువల్లనే వీరి ఆర్థిక స్థితిని వృద్ధిచేయడం, వీరి ఆదాయాన్ని హెచ్చించడం ఎలాగా అన్న విషయంమీద ప్రభుత్వం ఇంతవరకు ఒక నిర్ణయానికి రాలేకపోయినది. వీరి వేతనాలను పెంచాలనే నిర్ణయానికి ప్రభుత్వం వచ్చినా, ఆ నిర్ణయాన్ని అమలు జరపడం అంత సులభంగాదు. వీరి ఆర్థికస్థితిలో మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి పూర్వం గ్రామాధికారుల ప్రతిపత్తిని గురించి ఒక నిర్ణయానికి రావలసి వుంటుంది గ్రామాధికారులను పూర్తిగా ప్రభుత్వోద్యోగులుగా పరిగణించే పక్షంలో వారికి కనీస వేతనాలను, కరువుభత్యాన్ని నిర్ణయించక తప్పదు. గ్రామాధికారులు ప్రభుత్వోద్యోగులు కారని, ప్రభుత్వం వారి కిస్తున్నది వేతనంగాక, గౌరవ భృతి మాత్రమే నని భావించే యెడల వారికి ఇతర ఉపవృత్తులను కల్పింపవలసి వుంటుంది వీటన్నింటినీ శ్రద్ధగా విచారించి గ్రామపరిపాలనా వ్యవస్థ సంస్కరణకు తగిన సూచనలు చేయడానికి ఒక ప్రత్యేక సంఘాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం వున్నది

గడచిన సంవత్సరంగా గ్రామాధికారులు సహాయ నిరాకరణ విధానాన్ని అవలంబిస్తున్నారు. భూమిశిస్తు వసూలును మించి, అదనంగా ఏపని చేయడానికీ వారు నిరాకరిస్తున్నారు వేతనాలను పెంచితేగాని సర్చార్జీని వసూలు చేయమని స్పష్టంచేశారు. ఈ వ్యవహారం ఇలా వుండగా క్రిందటి వారం గ్రామోద్యోగుల సంఘాలు కొన్ని గ్రామాధికారుల సమస్యలను వివరిస్తూ ఆ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొనని పక్షంలో "పనులు విరమించి సమ్మె" జరపదలచినట్లు ప్రకటించినవి గ్రామాధికారులు కోరినట్లు కరువుభత్యాన్ని పెంచడానికి తక్షణం చర్యలు తీసుకోవడం సాధ్యంగాదు జమాబందిని జూన్ వరకూ వాయిదా వేయడం, కొందరిపై విధించిన జరిమానాలను రద్దు చేసే విషయం ప్రభుత్వం పునఃపరిశీలించి వెంటనే నిర్ణయానికి రావచ్చును గ్రామోద్యోగుల సంఘాల తీర్మానాలను వెదిరింపులుగా గాక, కోర్కెల వివరణగానే భావించి అదనపు ఖర్చులతో నిమిత్తం లేని కోర్కెలను తీర్చడానికి రాష్ట్ర రెవెన్యూమంత్రి శ్రీ వెంకట్రావు వెంటనే చర్యలు తీసుకోవచ్చును మొన్నటి వరకూ ఆర్థికమంత్రిగా వున్న శ్రీ వెంకట్రావు ఇప్పుడు రెవెన్యూ శాఖను స్వీకరించారు వారు గ్రామాధికారుల విజ్ఞాపనలను పరిశీలించి ఒక నిర్ణయానికి రావడానికి కొంత వ్యవధి అవసరం కాబట్టి గ్రామాధికారులు సమ్మె సంకల్పాన్ని విరమించి రెవెన్యూ మంత్రితో సంప్రతింపులకు ఒక రాయబార వర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం మంచిది త్వరపడి వారు తీవ్ర పరిణామాలకు దారితీయ గల చర్యలను తీసుకొనరని విశ్వసిస్తున్నాము

రాజధానికి ప్రయాణ సదుపాయాలు

కర్నూలును రాష్ట్ర రాజధానిగా ఎన్నుకొన్న తరువాత రాకపోకల సౌకర్యాలను వృద్ధి చేయడానికి రైల్వేశాఖ ప్రత్యేక శ్రద్ధ వహించినది. కర్నూలు సమీపంగా విమానాలు దిగడానికి సదుపాయాలను కల్పించే విషయంలో కేంద్రప్రభుత్వం ఒక నిర్ణయానికి రావడంకూడా జరిగింది విజయవాడ సమీపంలోని విమానాశ్రయాన్నికూడా సద్వినియోగం చేసే విషయం ప్రభుత్వాలోచనలోనికి వచ్చినది. కర్నూలుకు రైల్వే సౌకర్యాలు వృద్ధి అయినవి. విమానయాన సౌకర్యాలను కల్పించే విషయంలో కేంద్రప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చేలోపున రాష్ట్ర రాజధాని మారిపోయినది అంతటితో కేంద్రప్రభుత్వం విమానయాన సదుపాయాలను కల్పించే కార్యక్రమాన్ని విరమించినది కాని ఆంధ్రప్రదేశ్ రాజధాని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వెళ్ళిరావడానికి రైల్వే సౌకర్యాలను వృద్ధి చేయవలసిన అవసరాన్ని కేంద్రప్రభుత్వం గుర్తించలేదు ఇప్పటి ఏర్పాట్లు చాలా అసంతృప్తికరంగా వున్నవని, ప్రయాణసౌకర్యాలను వృద్ధిచేయడానికి రైల్వే బోర్డు వెంటనే చర్యలు తీసుకోవలసి వుంటుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూచించినది. రైల్వే శాఖగాని, పౌరవిమాన శాఖగాని ఈ విషయానికి ఇంతవరకూ ప్రాధాన్యం ఇచ్చినట్లు కన్పించదు.

వాస్తవానికు, హైదరాబాదు నగరాలమధ్య మెయిలుబండిని నడపవలసిన అవసరాన్ని, కర్నూలు, నంద్యాల పట్టణాల మీదుగా మైసూరు హైదరాబాదుల మధ్య మరొక మెయిలు బండిని నడపవలసిన అవశ్యకతను కేంద్రప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నచ్చచెప్పనున్నట్లు స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పడంతారు ఇదివరకే రైల్వే శాఖామంత్రికి ఈ ప్రతిపాదనలను అందజేసినట్లు తెలుస్తున్నది రైల్వేమంత్రి ఈ ప్రతిపాదనలను ఆమోదించి వెంటనే చర్యలు తీసుకోగలరని ఆశిస్తున్నాము రైల్వే ప్రయాణసౌకర్యాలను కల్పించడంతోబాటు విశాఖపట్నం—విజయవాడ—హైదరాబాదుల మధ్య విమానయాన సౌకర్యాలను కల్పించడం గురించికూడా పౌర విమానయాన శాఖవారు పరిశీలించవలసి వుంటుంది ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే ఒక నిర్ణయానికి రాలేకపోవచ్చును ఈ విమానయాన సౌకర్యాలనుకల్పించడంతోనిమిత్తం లేకనే హైదరాబాద్ - మద్రాసుల మధ్య ప్రత్యేకంగా ఎక్స్ప్రెస్ రైలును నడపడం అవసరం హైదరాబాద్ : మద్రాసుల మధ్య ప్రస్తుతం గ్రాండ్ ట్రంక్ ఎక్స్ప్రెస్‌లో వున్న సౌకర్యాలు ఏమాత్రం తృప్తికరంగాలేవు రైల్వే శాఖవారు వీటన్నింటిని విచారించి శీఘ్రంగా నిర్ణయానికి రాగలరని, ఆంధ్ర రాజధానికి ప్రయాణ సౌకర్యాలు త్వరలో వృద్ధికాగలవని ఆశిస్తున్నాము

సూయజ్ పై రాయబారాలు

మీనన్ పథకమే చివరకు శరణ్యం కావచ్చు

కైరో ఏప్రిల్ 22 సూయజ్ పై ఈజిప్టు అమెరికా, హంగ్రేరీల మధ్య సాగుతున్న రాయబారాలు తీవ్రంగా అఖరి అటో ఇటో తేలిపోతుందని, నికటి రాయబారవర్గాలవారు చెప్తున్నారు

రాయబారాలు సాగిసాగి, చివరకు మీనన్ పథకం దరిగాపులోకి ఉభయ పక్షాలవారు చేరుకున్నారట

ఈజిప్టు తన అభిప్రాయాలను ఇవాళ అమెరికా, రష్యా, భారత దేశం, యుగోస్లావియాలకు, సమితి కార్యదర్శి శ్రీ హామర్షెల్డ్‌కు తెలియపరిచింది ఇందులో శ్రీ హామర్షెల్డ్ అడిగిన కొన్ని ప్రశ్నలకు జవాబులు అందచేశారట అమెరికా ఈజిప్టుల రాయబారాలలో ప్రతిష్టంభన ఏర్పడినప్పుడు, శ్రీ హామర్షెల్డ్ కార్యం చేయబుని రాయబారాలు తిరిగి ప్రారంభింపచేశారు

శ్రీ మీనన్ తమ పథకాన్ని కిందటి అఖిలభులో తెలియపరిచారు ఈ పథకంప్రకారం వివాదాలు వస్తే సమితి పరిష్కారానికి ఈజిప్టు ఒప్పుకోవాలి కాలువ నిర్వహణ అభివృద్ధి విషయాలలో వివిధోద్యోగదార్లు చలామణీలను గమనించడానికి ఈజిప్టు ఒప్పుకోవాలి కాలువ నిర్వహణను హక్కుభుక్తుల పూర్తిగా ఈజిప్టుకే వదిలివెయ్యాలి

కాలువ నిర్వహణ గురించి కొన్ని అదనపు అంశాలు తమ ప్రకటనలో చేర్చడానికి ఈజిప్టు ఒప్పుకొందని తెలుస్తున్నది. 1888 ఒప్పందంలో అరం ఇదంటే కాదు అదని వివాదాలువస్తే, ప్రపంచ న్యాయస్థానంచేత పరిష్కరింప చెయ్యడానికి కూడా ఈజిప్టు ఒప్పుకొన్నట్లు తెలుస్తున్నది

అమెరికా చేసిన రెండు ముఖ్య సూచనలకు మాత్రం ఈజిప్టు సమ్మతించ లేదు సూయజ్ నిర్వహణ గురించి ఈజిప్టు ఒక్కటే ప్రకటించకూడదనీ, ఈజిప్టు, వినియోగదార్లు యిన రాజ్యాలు అన్నీ కలిసి ప్రకటించి సమితి చేత సమర్థన చేయించాలని అమెరికా అడుగుతోంది తమ ప్రకటన సమితికి అందచేసినందువల్ల అంతర్జాతీయ పత్రంగానే పరిగణించాలని ఈజిప్టువాదం

భద్రతామండలి నిర్వచించిన అరు సూత్రాలకూ లోబడి వ్యవహరిస్తారని ఈజిప్టు ప్రకటనలో స్పష్టంగా ఉందాలని అమెరికా పట్టుబడుతోంది కాని ఆ సూత్రాలకు పాశ్చాత్య రాజ్యాలు తమ చిత్తం వచ్చిన అర్థాలు చెప్తున్నందువల్ల అందుకు ఈజిప్టు ఒప్పుకోడంలేదు

రాజరికంపట్ల అసంతృప్తి

కైరో, ఏప్రిల్ 23 జాతీయవాదులు కోర్డాన్ నది పశ్చిమతీరాన ఒకచోట పెద్ద బహిరంగసభ జరిపి, రాజబంధువు రెండవ రాజకీయాలలో జోక్యం చేసుకోరాదనీ, ఖలీదీ మంత్రివర్గము రాజీనామా ఇవ్వాలనీ ఒక తీర్మానం ద్వారా తమ అభిప్రాయం ప్రకటించారు బ్రిటిష్‌బలగాలు ప్రతిష్టాన్ని ఆమోదించ కూడదని కూడా తీర్మానం చేశారు ఇంకా పిలు ఈ క్రింది విషయాలు చెప్పి తీర్మానం చేశారు

పైన్యంనుంచి రాజ ఆజ్ఞప్రకారం బర్తరఫ్ చేసిన ఉద్యోగు లందరినీ విధుల చేసి తిరిగి చేర్చుకోవాలి వారిపై విచారణ ఉపసంహరించుకోవాలి జోర్డాన్‌నుంచి వారిపోయిన వారందరినీ దేశం రప్పించి వారివారి పదవులను వారికివ్వాలి

రాజబంధువు పరంలో కొందరిని దేశం నుంచి బహిష్కరించాలి

జర్రా సంఘటన గురించి విచారణకు పార్లమెంటు సభ్యులతో ఒక సంఘాన్ని నియమించాలి

ఖలీదీ మంత్రివర్గం రాజీనామాఇచ్చి ఈజిప్టు నిరీయాలతో రాజకీయైక్యతకు కృషిచేసే జాతీయ ప్రభుత్వాన్ని నెలకొల్పాలి

అమెరికారాయబారిని, వారికార్యాలయంలోని పైనికోద్యోగుల మార్పేశంనుంచి తిరిమివెయ్యాలి

పట్రలలో పాల్గొనేవారిని విచారించి శిక్షించడానికి ప్రత్యేకం జాతీయ న్యాయస్థానం నెలకొల్పాలి.

రాజకీయ బాధితుల సమస్యకు ప్రథమస్థానం

తరువాతే భూసంస్కరణలు : రెవెన్యూమంత్రి సంకల్పం

బకాయిల వసూళ్లకు గట్టిచర్య

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 23 రాజకీయ బాధితులకు భూములను ఇచ్చే సమస్యకు ఆంధ్రప్రదేశ్ రెవన్యూశాఖ మంత్రి శ్రీ కళా వెంకట్రావు ప్రాధాన్యం ఇస్తున్నారు రాజకీయ బాధితులకు తలా అయిదెకరాల భూమి ఇస్తామని 1947 ఆగస్టు 15 న ప్రభుత్వం ప్రకటించింది దాదాపు పది సంవత్సరాలు కావస్తున్నా "మాకు భూములు ముట్టలేదంటే, మాకూ ముట్టలేదని" గుంటూరు, నెల్లూరు, కృష్ణ, ఉభయ గోదావరి జిల్లాల్లో రాజకీయ బాధితులు ఆందోళన చేస్తున్నారు

రెవన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు ఈ నెల 25 న ఇక్కడ బయలుదేరి 26 న నెల్లూరుకు వెళ్తారు ఆ జిల్లాలో భూముల వ్యవహారం గురించి ఈ జిల్లా కలెక్టరుతో కూడాడతారు కొడవటూరులో ఈ నెల 26 న జరిగే జిల్లా కాంగ్రెసు కార్యకర్తల సభలో మంత్రి ప్రసంగిస్తారు 27 న రావూరు, అల్లూరు, గ్రామాలను చూస్తారు కౌలారీ చట్టం ఎట్లా అమలు జరుగుతుందో కూడా చూచి 29 కి ఇక్కడికి తిరిగి వస్తారు

ఇంతవరకూ పరిష్కారం కాకుండా నిలిచిఉన్న దరఖాస్తుల పరిష్కారం సందర్భంలో స్వయంగా మంత్రి ఉత్తరువులు ఇవ్వదలిచారు.

భూమిసంస్కరణలు

రాజకీయ బాధితులకు భూములను ఇచ్చే సమస్య తరువాత విలయితే ఆంధ్ర జిల్లాలలో భూమి సంస్కరణలను అమలుజరిపే బిల్లును మూడు నెలల్లో తయారుచెయ్యాలని రెవన్యూ మంత్రి సంకల్పం జూలైలో జరిగే శాసనసభ సమావేశం బడ్జెట్ సమావేశం కనుక ఆ సమావేశంలో ఈ బిల్లు చర్చకు రావచ్చు

శాసనాల విలీనీకరణ

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో ఇప్పుడు అమలులో ఉంటున్న దాదాపు 400 శాసనాలవిలీనీకరణ లేదా అనుకరణ అవసరమైనందున ఈ సంవత్సరం శాసన సభ సమావేశాలు తరుచుగా జరుగుతూ ఉంటవి విలీనీకరణ కావలసిన వాటిలో ఒక్క రెవన్యూ శాసనాలే 180 ఉన్నవని తెలుస్తున్నది ఈ శాసనాల విలీకరణ సమస్యను కూడా మంత్రి శ్రద్ధగా ఆలోచిస్తున్నారు

తెలంగాణాలో భూమి సంస్కరణలు ఎట్లా అమలు జరుగుతున్నదీ చూచేందుకు ఈ నెల 27 న ఇంకా మంత్రి ఇక్కడినుంచి బయలుదేరి వరంగల్లు వెళ్తారు హైదరాబాదు కౌలారీచట్టం ఎట్లా అమలు జరుగుతున్నదీ ఇక్కడి అధికారులతో మాట్లాడతారు / వచ్చే నెల మొదటి తేదీన ఖమ్మంవెళ్ళి ములుగు తాలూకాలో భూమి సంస్కరణలు ఎట్లా అమలు జరుగుతున్నదనే విషయమై అక్కడి అధికారులతో సమావేశమవుతారు జరుగుతున్నదనే విషయమై అక్కడి అధికారులతో సమావేశమవుతారు తమ పరిశీలనకు అందచేసినందువల్ల అంతర్జాతీయ పత్రంగానే పరిగణించాలని ఈజిప్టువాదం

భద్రతామండలి నిర్వచించిన ఆరు సూత్రాలకూ లోబడి వ్యవహరిస్తారని ఈజిప్టు ప్రకటనలో స్పష్టంగా ఉండాలని అమెరికా పట్టుబడుతోంది కాని ఆ సూత్రాలకు పాశ్చాత్య రాజ్యాలు తమ చిత్తం వచ్చిన అర్థాలు చెప్తున్నందువల్ల అందుకు ఈజిప్టు ఒప్పుకోడంలేదు

పాలకు 18 లక్షల ఆదాయం వస్తోంది ఈ భూములన్నింటినీ వేలం చేయించకుండా కౌలారీ సమాకార పంపూలకు ఇప్పించాలని ప్రతిపక్షాల సభ్యులు కోరుతున్నారు మొత్తం లంక భూములలో మూడింట ఒక వంతు భూమిని వేలం చెయ్యాలని ప్రభుత్వం ఉత్తరువులు వెళ్ళింది ఈ సమస్యను కూడా అందరికీ తృప్తికలిగిలేట్టు త్వరలో పరిష్కరించాలని రెవన్యూ మంత్రి సంకల్పించారు

జమీందారీ భూములసర్వే

ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న జమీందారీభూముల సర్వే సెటిల్మెంటు త్వరగా జరిపించవలసి ఉన్నది. పత్తి గులీ పడకగా ప్రస్తుతం ఈ పని జరుగుతోంది ఈ పని త్వరగా ఎందుకని జరగడంలేదంటే సాంకేతిక సిబ్బంది తగినంతమంది లేదంటారు సెటిల్మెంట్ ఆలస్యం కావడం ఇటు ప్రభుత్వానికీ అటు జమీందారులకూ, రైతులకూ కూడా చిక్కే కనుక ఈ సమస్యను కూడా త్వరగా పరిష్కరించడానికి మంత్రి పూనుకున్నారు

బుణాలూ, శిస్తుల బకాయిల సమస్యలు

పిటన్నింటికంటే బుణాలూ, శిస్తుల బకాయిల వసూలు సమస్య మంత్రికి తలనొప్పి కలిగిస్తోంది గత సంవత్సరం వరకూ ఆంధ్ర జిల్లాల్లో దాదాపు 72కోటి లక్షలూ, తెలంగాణా జిల్లాలనుంచి రు 928 లక్షలూ, ఈ బాపతున వసూలు కావలసి ఉన్నదట మొత్తం దాదాపు రు 16 కోట్లు బకాయిల మొత్తాలు వసూలు కావలసి ఉన్నవని అందట

కిందటి సంవత్సరం దాదాపు మరో రు3కోట్లు రైతులకు అప్పులుగా ఇచ్చారు రక్కాపి బుణాలు, వ్యవసాయ పరికరాలూ, విత్తులూ, ఎరువులూ కొనేందుకు, భూమివిభాగం చేసేందుకు ఇచ్చిన అప్పులవంటివన్నీ ఉన్నవి వీటి వసూలును తాత్కాలికంగా నిలిపివేసే ఉత్తరువులను రెవన్యూ మంత్రి ఇక ఇవ్వరట. ఖచ్చితంగా ఈ బుణాలను వసూలు చేయవలసినదిగా ఉత్తరువులు ఇస్తారని తెలుస్తోంది

ఎక్సయిజు శాఖ బకాయిలు

రెవన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు నిర్వహిస్తున్న ఆబ్కారీ (ఎక్సయిజు) శాఖలో కూడా కోట్లు దాకా బకాయిలు ఉన్నదట వాటిని కూడా నిష్కర్షగా వసూలు చేయించాలని నిశ్చయించారు

బకాయిల వసూలు సందర్భంలో రెవన్యూ శాఖమంత్రి ప్రతి జిల్లాకూ స్వయంగావెళ్ళి అధికారులను హెచ్చరించనున్నారు ఇందుకు అవసరమైన ఉత్తరువులను రెవన్యూబోర్డు జారీ చేయిస్తారు

సెటిల్మెంట్ ప్రాంతం పత్తి దిగుమతులు

లైసెన్సులు మంజూరు

బొంబాయి, ఏప్రిల్ 22 సెటిల్మెంటు ప్రాంతంనుంచి, డాలర్ ప్రాంతాలు గాని ఇతర సులభచలామణీ ప్రాంతాల నుంచి, 1 8/16 అంగుళాల ఎంజక్లీన పత్తిని దిగుమతిచేసుకోడానికి భారత ప్రభుత్వం ఇవ్వాళనుంచి లైసెన్సులు ఇవ్వదలచుకున్నట్లు ఎగుమతి దిగుమతుల సమిష్టి ప్రధాన కంట్రోలరు ప్రకటించారు

ఈ రకం పత్తి వివరాలుగూడా ఈ ప్రకటనలో వున్నాయి (1) అన్ని రకాల కర్నాల్, మెకేటీలు (2) కూడాన్ గిర్జా "ఎస్" రకాన్ని అన్నీ (3) ఎల్ రకంలో జి ఎల్. వరకు అన్నిరకాలు, (4) ప్రైవేటు ఎస్టేటు కూడాన్‌లు, వార్గవ్ గోదు దాకా

ఈ లైసెన్సులకింద 20 వేల బేళ్లదాకా ఇట్టి పత్తిని దిగుమతి చేసుకోవచ్చు ఆ తర్వాత ఈ లైసెన్సులు చెల్లవు 1957 జూన్ 30 దాకా ఇవి అమలులో వుంటాయి స్వంత ఖాతాకు ఈ పత్తిని దిగుమతి చేసుకోనివ్వరు

'సుబ్బారావు ప్రధాన న్యాయమూర్తిగా ఉండడం అదృష్టం'

ముత్తా వెంకటసుబ్బారావు ప్రశంస : మద్రాసు హైకోర్టులో చిత్రపటావిష్కరణ

మద్రాసు, ఏప్రిల్ 23 "న్యాయమూర్తులు పౌరుల హక్కుల సంరక్షణకే గాకుండా రాజ్యవ్యవస్థను పరిరక్షిడంలో రాజకీయ నేతికంటే బాధ్యత ఉండాలి" అంటే న్యాయమూర్తి సర్ ముత్తా వెంకట సుబ్బారావు విన్న సాయంత్రం మద్రాసు హైకోర్టులో ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రధాన న్యాయమూర్తి అయిన శ్రీ కోకా సుబ్బారావు నిండు విగ్రహం రాయా చిత్రాన్ని ఆవిష్కరిస్తూ చెప్పారు

ఈ సభకు సర్ యస్ వరదాచారి, (ఫెడరల్ కోర్టు రిటైర్డు జడ్జి) భారత ప్రధాన న్యాయమూర్తిగా విరమించిన శ్రీ యం పతంజలిశాస్త్రి, మద్రాసు రిటైర్డుజడ్జి శ్రీ కే ఎల్ లక్ష్మణరావు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కే ఉమా మహేశ్వరం, కేరళ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి ఎ వైద్యలింగం మొదలైన పలువురు ప్రముఖులు హాజరైనారు

శ్రీ కే. ఆర్ వెంకటరామ శర్మ ప్రార్థనగానం చేశాక న్యాయవాదుల సంఘాధ్యక్షుడు శ్రీ టి యం కృష్ణస్వామిఅయ్యర్ స్వాగతం చెప్పారు హైకోర్టులో యీ చిత్రాలలో న్యాయశాస్త్రం శుద్ధిలనే గౌరవం పడసిన మేధావంతులకు సంబంధించి ఉన్నాయని పర్కొన్నారు న్యాయవాదుల సంఘం బహూకరిస్తున్న న్యాయశ్రీ కోకా సుబ్బారావు చిత్రపటమును హైకోర్టు అధికారుల తరఫున స్వీకరించమని ప్రధాన శ్రీ పి వి రాజమన్నారును కోరారు.

ప్రధాన న్యాయమూర్తి పర్ ముత్తా వెంకట సుబ్బారావు చిత్రపటమును ఆవిష్కరిస్తూ మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి పర్ ముత్తా వెంకట సుబ్బారావు విన్న సాయంత్రం మద్రాసు హైకోర్టులో ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రధాన న్యాయమూర్తి అయిన శ్రీ కోకా సుబ్బారావు నిండు విగ్రహం రాయా చిత్రాన్ని ఆవిష్కరిస్తూ చెప్పారు

ఈసభకు పర్ యస్ వరదాచారి, (ఫెడరల్ కోర్టు రిటైర్డు జడ్జి) భారత ప్రధాన న్యాయమూర్తిగా విరమించిన శ్రీ యం పతంజలిశాస్త్రి, మద్రాసు రిటైర్డుజడ్జి శ్రీ కే ఎల్ లక్ష్మణరావు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కే ఉమా మహేశ్వరం, కేరళ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి ఎ వైద్యలింగం మొదలైన పలువురు ప్రముఖులు హాజరైనారు

శ్రీ కే. ఆర్ వెంకటరామ శర్మ ప్రార్థనగానం చేశాక న్యాయవాదుల సంఘాధ్యక్షుడు శ్రీ టి యం కృష్ణస్వామిఅయ్యర్ స్వాగతం చెప్పారు హైకోర్టులో యీ చిత్రాలలో న్యాయశాస్త్రం శుద్ధిలనే గౌరవం పడసిన మేధావంతులకు సంబంధించి ఉన్నాయని పర్కొన్నారు న్యాయవాదుల సంఘం బహూకరిస్తున్న న్యాయశ్రీ కోకా సుబ్బారావు చిత్రపటమును హైకోర్టు అధికారుల తరఫున స్వీకరించమని ప్రధాన శ్రీ పి వి రాజమన్నారును కోరారు.

ప్రధాన న్యాయమూర్తి పర్ ముత్తా వెంకట సుబ్బారావు చిత్రపటమును స్వీకరించారు మద్రాసు హైకోర్టుచిత్రాల విభాగానికి విలువైన కానుక అనదగిన శ్రీ కోకా సుబ్బారావు చిత్రమును ఆవిష్కరించుటకు పర్ ముత్తా వెంకట సుబ్బారావు వంటివారు రావడం తమకు పరమ సంతోషమన్నారు పర్ వెంకట సుబ్బారావు న్యాయమూర్తిగా పూర్వం విశేషం ఖ్యాతి పొందినవారని చెప్పారు

సర్ వెంకట సుబ్బారావు శ్రీ కోకా సుబ్బారావు చిత్రపటమును ఆవిష్కరిస్తూ మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి పదవినుంచి విరమించిన వారంటివారికి హైకోర్టులో తిరిగి సంబంధం కలుగజేసుకోవానికి యింతటి తరుణం కన్నా వేరేపదవకాశం ఉండదు మద్రాసు హైకోర్టులో మంచి ఖ్యాతి గడించిన న్యా॥ పి వెంకటరమణరావు తనతోపాటు, ఆయన సమకాలుడు శ్రీ పి వి రాజమన్నారును, అల్లుడు శ్రీ కోకా సుబ్బారావును హైకోర్టు న్యాయమూర్తుల ఎదవుల అధిష్ఠించారు ఇట్టి సంధానికి దేశంలో న్యాయ పరిపాలనా చరిత్రలో వేరేసామ్యంలేదు

ఆంధ్రప్రదేశ్ ప్రధాన ప్రధాన న్యాయమూర్తిగా శ్రీ కోకా సుబ్బారావు నియామకం ఆంధ్రులైన వారు అమందానందం కలిగించింది ఆరాధ్యం శేషదశలో వున్నమా మంచిపేరు ప్రఖ్యాతులుగల స్త్రీ పురుషులు ఆదర్శ పంథాలో తమ లక్ష్యాల సాధనకు కృషి చేస్తున్నారు

న్యాయమూర్తులు పౌరుల హక్కులు సంరక్షకులేగాక రాజకీయవేత్త వలె రాజ్యాంగ నిర్వహణలోకూడా ప్రధాన బాధ్యత వహించిదగినవారు అమెరికా న్యాయమూర్తులలో ప్రఖ్యాతు డయిన శ్రీ॥ న్యా॥ మార్షల్ రాజ్యాంగ నిర్వచన విషయంలో కొన్ని సందర్భాలలో ప్రభుత్వాధికారానికి ప్రతికూలమైనా సమర్థనీయమైన విధమున అభిప్రాయాలను నిరూపించుకోగల్గినారు.

శ్రీ కోకా సుబ్బారావు వంటి మేధావంపన్నులు ప్రధాన న్యాయమూర్తిగా ఉండడం ఆంధ్రప్రదేశ్ మహాభాగ్యం ఆయన ఇతర న్యాయమూర్తులకు ఆదర్శ ప్రాయమై వున్నారు ఆయనకు మున్ముందు సర్వసంపద సౌభాగ్యము ఆయురారోగ్యములు చేకూరగలవని ఆశిస్తున్నాము" అని పర్ వెంకటసుబ్బారావు చెప్పారు

శ్రీ కోకా సుబ్బారావు చిత్రపటమును కడుదక్కగా రచించిన చిత్రకారుడు శ్రీ చామకూర్‌ను ఆయన అభినందించారు

శ్రీ పి శ్రీనివాసన్ వందనసమర్పణతో కార్యక్రమం ముగిసినది

సంపాదకునకు లేఖలు

మార్కాపురం ప్రాంతపు వైద్యావసరాలు

పశ్చిమ బెంగాల్ మంత్రివర్గం

ఈ 25 న గవర్నర్‌కు జాబితా సమర్పణ

కలకత్తా, ఏప్రిల్ 22 పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి సి రాయ్ యీ నెల 25 న తేదీన కొత్త మంత్రుల పేర్లను గవర్నర్ శ్రీమతి పద్మజా నాయుడుకు సమర్పిస్తారు

గవర్నర్, ఆ మరుసటి రోజున, నూతన మంత్రివర్గం చేత ప్రమాణ స్వీకారం చెయిస్తారని భావిస్తున్నారు

ఆర్యా, మార్కాపురం వైద్యశాల అభివృద్ధి పట్ల ప్రభుత్వపు ఆసక్తిని నేటి ఆంధ్ర పత్రికలో చూచినాక పంతోషమయినది ఈ ఆసక్తికి మార్కాపురం ప్రజలు తాలూకా ప్రజలు ప్రభుత్వానికి కృతజ్ఞత చూపిస్తారు ప్రజలు తాలూకా కాంగ్రెసు కమిటీ ఘనము కోరింది స్థానిక ప్రభుత్వ వైద్యశాలను అభివృద్ధి చేయాలనీ మంచాలు పెంచాలనీ, తరచుకొరత పడుతున్న ఔషధాల సరఫరాను సరిచేయాలని ఈ ప్రాంతంలో 90 మైళ్ళ వైదూరం వెళ్తే వేతప్పడడాక్టరు లభించడం ఈ వైద్యశాలలో నైనా ఒకఆడ డాక్టరను నియమించడం ఉచితం 26 మైళ్ళదూరంలో ఉన్న త్రిపురాంతకం 18 మైళ్ళదూరంలోఉన్న దూపాడు గ్రామాలనుంచీ, వాటిపైన 20 మైళ్ళ దూరం వరకు విస్తరించిన గ్రామాల అవసరాలకూ, దీర్ఘ వ్యాధిపీడితులకే మార్కాపురం వైద్యశాల సౌకర్యంగా ఉంటుందిగానీ అత్యావసర పరిస్థితులలో అందుబాటులో ఉండదు ప్రభుత్వం ఇది గమనించదగిన విషయం జిల్లాబోర్డు నైనా ఒత్తిడిచేసి పలుకుబడిని ప్రయోగించి వైద్యశాలలు నెలకొల్పాలి. ముప్పై నలభై మైళ్ళ మేర ఉన్న గ్రామాలకు ఖుందులూ చికిత్సా ఏవీ లేవు ఒక పక్కా వైద్యశాల నెలకొల్పి పత్రికలు సూచించిన మేరకు మార్కాపుర పరిసరాల అవసరాలను గమనించ కోరుతున్నారు

ఒ వి రమణయ్య

* * *

ప్రజాస్వామ్యంలో విమర్శల విలువ

ఆర్యా, ప్రజాప్రభుత్వములో ప్రజలకు కావలసిన సౌకర్యములు అధికారులకు తెలుపుకొనుట, నిర్మాణాత్మకమయిన విమర్శలు ద్వారా ప్రభుత్వమును సరిగా పనిచేయించుట మొదలగు బాధ్యతలు ప్రజలకు గలవనియు ప్రతి ఓటరు, ప్రతి వ్యక్తికి, ప్రతి పౌరుడు బాధ్యతగలదని నమ్ముచున్నాను

అధికారులకు ఏ విషయమును తెలిపినను వారు మామూలుగా ఉదాసీనము చేయుట అలవాటు యిటీవల శ్రీ నెహ్రూ గూడా ప్రభుత్వ వ్యవహారములలో అవసరమైన కాలహరణము వల్లనే లంచగొండితనము, అవినీతి పెరుగుచున్నదని నెలవిచ్చినారు.

యిటువంటి పరిస్థితులలో ఫలానా అధికారి ఫలానాచోట ఫలానా పరిస్థితిలో ఫలానావారినుండీ ఫలానా మొత్తమును వసూలుజేసి జేబులో వేసుకొన్నారని మైయిధికారులకు నిర్భయముగా తెలుపుకొని, దానిపై తగుచర్య తీసికోవలసినదని పై అధికారులను కోరగల ధైర్యము ఏ సామాన్య మానవునికీ పాధ్యమైన పనిగాదు అందుటి వ్యక్యరచనలవల్లా, పగటున జరుగుచున్న అన్యాయముల గురించి పత్రికలలో ప్రచురించుటచే కొంతవరకూ ఫలితాలు కలుగవనియు, దానిని చూచియైన పై అధికారులు, న్యాయకులు, కనులు తెరచి కొంతవరకైనా ప్రజాభిప్రాయము గమనించి నిజము తెలుసుకొని ప్రజలతో సహకరింతురని మా బోటి గ్రామీణ మానవులకు మూఢ నమ్మకము కలదు

కాని యిటీవల ఒకానొక బాధ్యత గల న్యాయకుడు, పత్రికలలో వ్రాసిన విషయములను చదువవలసిన అవసరము గాని, దానిలోని సూచనలను పరిందవలసిన అవసరముగాని, దానికి బదులు చెప

దురాక్రమణ నిరోధం

సమష్టికృషి అవసరం

డల్లెస్ హెచ్చరిక

న్యూయార్క్, ఏప్రిల్ 22 దురాక్రమణకు ఏమాత్రం అవకాశం ఉండరాదనీ, అన్ని దేశాలు సమిష్టిగా కృషి చేసినప్పుడే యీ దురాక్రమణను పూర్తిగా నిరోధించటం సాధ్యం అవుతుందనీ, అమెరికా విదేశాంగ విభాగాన్ని వివరిస్తూ, విదేశాంగమంత్రి శ్రీ డల్లెస్ చెప్పారు

ఇక్కడ పత్రికా విశేషకుల సంఘంలో ప్రసంగిస్తూ శ్రీ డల్లెస్ యింకా యీవిధంగా తెలియజేశారు

"ఈ దురాక్రమణకు ప్రతిద్వంద్వి అయిన సైనికశక్తిమాత్రమే దీనిని నిరోధించగలదు.

ప్రపంచయుద్ధం అంటూ సంభవించే పక్షంలో దాన్ని ఎవరూ విజయులత్యే అవకాశంలేదు

పంపంచాన్ని స్వతంత్రదేశాలూ, కమ్యూనిస్టుదేశాలు అని విభజించినంత మాత్రాన యుద్ధానికి దోహదంకలుగుతుందని అమెరికా అంగీకరించదు

శాంతి, సమత స్వాతంత్ర్య రక్షణకు జరిగే కృషి విఫలం కాదు. కాగూడదు కూడా"

తరువాత పశ్చిమాసియా పరిస్థితిపై ప్రసంగిస్తూ శ్రీ డల్లెస్ యీవిధంగా అన్నారు

"ఈ ప్రాంతంలో పరిస్థితులను కాపు పరచాలని అమెరికా అభిలషిస్తున్నది అయితే యీ లక్ష్యం త్వరితంగాను, తొలి యత్నంలోనే సిద్ధించాలని మేము కోరటంలేదు

రష్యా సామ్రాజ్య వాదాన్ని ఖండిస్తాము గూడా, అస్వతంత్రంగా అణిగిమణిగి ఉన్న రాజ్యాలకు విముక్తి కల్పించటమే మా ఆశయం అయితే యీ చర్యల మూలంగా రష్యాను కుట్టు కుట్టాలని మా అభిప్రాయంకాదు చీలి చీలి పోయిన రాజ్యాలు తిరిగి ఏకమై ఆత్మస్వతంత్ర దేశాలు మళ్ళీ స్వతంత్రం అయితే సేతప్పు, శాంతి స్వేచ్ఛలకు అర్థమే ఉండదు ఇవి మమ్ము అవుతాయి

మిక్కిలి శక్తివంతమైన దురాక్రమణను నిలువరించగల శక్తి సామర్థ్యాలను ఒక్క అమెరికాకు మాత్రమే ఉన్నాయి. దీనికి ఆయోధర్మాన్ను గూడా మేము తప్ప మరెవరూ భరించలేరు

"కాబట్టి మా బడ్జెట్ లో విదేశీ సహాయం అని యితరదేశాలు కోరుకొంటున్న యీ వ్యయాన్ని తగ్గించటం అదా చెయటం అనిపించుకోదు అసలు విదేశీ సహాయం అవటమే తప్పు యుద్ధసామగ్రిని తగ్గించటం, సాధ్యమే, ఈ విధంగా చేయటం ఖచ్చితమైనదే తప్పనిసరి గూడా

ఈ చర్య క్రమంగాను అతి జాగ్రత్తతోను జరుగుతుందని ఆశిస్తున్నాను

సమతి సిద్ధాంతాలపట్ల అమెరికాకు గల శ్రద్ధాసక్తులను పశ్చిమాసియా ప్రతిష్టంభనలు శోధించాయి

అయితే ప్రపంచ సంస్థ పట్ల భక్తి విశ్వాసాలతో ఉండాలనే మేము నిశ్చయించుకున్నాము

తాంనిర్ణయం పామాన్యమైనదికాదు చాలా కఠినమైనది

ప్రపంచంలోని కొంత ప్రాంతంలో నిరంకుశత్వం స్వైవిహారం చేస్తున్నది మిగతా దేశాలు అవిధంగా కాక పరస్పర సహకార మార్గాన్ని అవలంబించి స్వతంత్రంగా మనుతున్నాయి ఈ కారణంచేత కొత్తగా స్వతంత్రం అయిన దేశాలకు మధ్యేమార్గం తేమకరంకాదు"

'ఐసెన్‌హోవర్ కోసం పోరాడము'

అమ్మాన్, ఏప్రిల్ 21: నేను కమ్యూనిస్టును కాదు కమ్యూనిజంను పోరాడటమే నా లక్ష్యం అయితే నా పద్ధతిలో నేను పోట్లాడతాను కాని ఐసెన్‌హోవర్ కోసం, ఐసెన్‌హోవర్ పద్ధతులప్రకారం పోరాడను అని జోర్డాన్ విదేశాంగమంత్రి శ్రీ సులేమాన్ నబుల్సీ నేడు పత్రికా విలేఖరులతో అన్నాడు

రష్యాతో జోర్డాన్ సంబంధాలను గురించి, రష్యాతో రాయబారి సంబంధాలను నెలకొల్పుకోవడాన్ని గురించి ఆయన ప్రధానిగావుండగా నిర్ణయాన్ని గురించి విలేఖరులు శ్రీ నబుల్సీని ప్రశ్నించారు నబుల్సీ ఇట్లా సమాధానం చెప్పారు నేను ప్రధానిగా వుండగా జరిగిన ఆ నిర్ణయాన్ని మార్చినట్లు నాకు ఏమీ కన్పించడంలేదు ప్రభుత్వంగూడా ఆ నిర్ణయాన్ని మారుదామన్న ఆలోచన పెట్టుకోలేదు అదీకాక, రష్యాతో జోర్డాన్ రాయబార సంబంధాలు ఏర్పాటు చేసుకుంటే, యీ గల్లంతు అంతా దేనికో నాకు అర్థంకాకుండా వుంది. లిబియా ఆ సంబంధాలు పెట్టుకుంది అది నిజంగా ఒక బ్రిటిష్ వలస ప్రదేశాన్ని ఏమీ ఎందుకు అనరో, ఒక్క జోర్డాన్ నే ఎందుకు అంటారో నాకు అర్థంకాకుండావుంది"

అమ్మాన్‌లో రష్యా రాయబారి కార్యాలయంవుంటే, కమ్యూనిజంతో పోట్లాడ్డం సాధ్యమా అని ఇంకో ప్రశ్న వేశారు రష్యా రాయబారి సంగతి యేమో చెప్పలేనుగాని, ఇప్పుడు వున్న కొన్ని దేశాల రాయబారులు మా కా ఇది గా మా వ్యవహారాలలో జోక్యం చేసుకుంటున్నారనిమాత్రం గట్టిగా చెప్పగలను అని శ్రీ నబుల్సీ సమాధానం ఇచ్చారు అదీకాక ఇక్కడ అరబ్ జాతీయవాదానికి తప్ప, ఇంకో వాదానికి తావులేదని స్పష్టంగా చెప్పారు

జోర్డాన్ విదేశాంగ విధానాన్ని గూర్చి మాట్లాడుతూ, అదిమారదని అది మారవలసిన అవసరం ఏమీ ఇప్పుడు లేదని శ్రీ నబుల్సీ వివరించేశారు

ఇజ్రేల్‌కు సహాయం చేయవద్దని విజ్ఞప్తి

ఇజ్రేల్‌కు సహాయం చెయ్యడం మానుకోవాలని అమెరికాకు నేడు జోర్డాన్ ప్రధాని డాక్టర్ హుస్సేన్ ఖరీది విజ్ఞప్తి చేశారు

డాక్టర్ ఖరీది పాలస్తీనా నిర్వాసి ఒకరోజున అరబ్బులు తిరిగి ఇజ్రేల్‌లో ప్రవేశించాలన్న భావం కలవాడు అరబ్బులకు కమ్యూనిజం అంటేకన్నా ఇజ్రేల్ అంటే భయం అధికం అని నేడు ఆయన స్పష్టంగా ప్రకటించారు కమ్యూనిజం మాకు దూరపు ప్రమాదం ఇజ్రేల్ మన్నిహిత ప్రమాదం అన్నారు.

జోర్డాన్‌లో ఇరాక్ సేనల ప్రవేశం?

రాజబంధువులు కుట్రలు పన్నుతున్నట్లు ఆరోపణ

త్వరలో అంతఃకలహాలు ప్రారంభం కాగల సూచనలు: సిరియాలో ఆందోళన

కైరో, ఏప్రిల్ 22 ఇరాక్ సైన్యాలు జోర్డాన్ ప్రవేశించినవని జోర్డాన్ రాజధాని అయిన అమ్మాన్‌నుంచి పశ్చిమాసియా వార్తా సంస్థ తెలియపరిచిన వార్తను అరబ్ రాజ్యాలలో పత్రికలన్నీ ప్రముఖంగా ప్రకటించాయి కాని ఇరాక్, జోర్డాన్ రాజధానులలో అధికారులు సైన్యాలు, ప్రవేశించలేదని ప్రకటించారు

జోర్డాన్‌రాజు హుసేన్ తల్లి అయిన జరీనా రాణి ఇటీవల బాగ్దాద్‌కు తరచు వెళ్లిరావడం రాజభవనం వారితోనూ జాతీయవాద విరోధులైన రాజకీయ నాయకులతోనూ అమెరికా రాయబారి రహస్య మంతనాలు సాగించడం తెలుపుతూ ఆ దేశంలో అరబ్ జాతియోద్యమాన్ని అణిచివెయ్యడానికి సామ్రాజ్యవాదులు కుట్రపన్నారని కైరో పత్రికలు ఆరోపించాయి

జాతీయోద్యమాన్ని అణిచివెయ్యడానికి రాజాంతఃపురం ప్రయత్నిస్తున్నదని, సైన్యాధిపతి పదవికి రాజీనామా ఇచ్చిన జనరల్ హియారీ డెమూస్కస్‌లో పత్రికా సమావేశంలో తెలిపారట

ఇరవై నాలుగు గంటలలోగా జోర్డాన్‌లో పెద్ద జాతీయోద్యమం ప్రారంభం కాగలదని కైరో పత్రికలు వ్రాస్తున్నాయి

పూర్వ ప్రధాని, ప్రస్తుత విదేశాంగ మంత్రి అయిన శ్రీ నబుల్సీ మంత్రి వర్గంనుంచి రాజీనామా ఇవ్వగలరట

సామ్యవాద పక్షం, బాత్ పక్షం, కమ్యూనిస్టు పక్షాలు త్వరలోనే జోర్డాన్‌నది పశ్చిమతీరంలో నబుల్స్ వద్ద పెద్ద సభ జరపబోతున్నారట

సిరియా అధ్యక్షుని ఆందోళన

ఇరాక్ సైన్యాలు జోర్డాన్ ప్రవేశించినాయనే వార్త కేవలం కల్పితమని జోర్డాన్ అధికారులు అన్నారు ఇరాక్ అధికారులు కూడా ఇదేవిధంగా వార్త నిజంకాదని ప్రకటించారు

కాని అరబ్ రాజ్యాలలో పత్రికలన్నీ పరాకాష్ఠికలతో ఇరాక్ సేనలు ప్రవేశించినట్లు వార్తలు ప్రకటించాయి

ప్రవేశించినట్లు వార్త, జోర్డాన్ రాజధాని అయిన అమ్మాన్ నగరం నుంచి అరబ్ వార్తాసంస్థ ప్రత్యేక విలేఖరి పంపారు.

ఇరాక్ సేనలు జోర్డాన్ సరిహద్దులు దాటి మార్చ్ చేసుకున్నాయని ఆ విలేఖరి తెలిపాడు మార్చ్ వద్దనే సిరియా సేనలున్నాయి రాజాహుసేన్ కోరిక మనసరించి ఇదివరలో వానిని అక్కడ నిలవరించారు. అందువల్ల సిరియా ఇరాక్ సేనల మధ్య పోరాటం సంభవించవచ్చునే అందోళనతో, సిరియా అధ్యక్షుడు శ్రీ షుక్రీఎల్‌కువాట్లీ జోర్డాన్‌రాజు హుసేన్‌తో టెలిఫోన్‌లో మాటలాడి ఆ వార్తలపట్ల తమ ఆందోళన వ్యక్తం చేశారట.

సామ్రాజ్యవాదుల కుట్రలు

జోర్డాన్‌లో సామ్రాజ్యవాదులు పాల్గొన్న కుట్రలను తీవ్రంగా నిరసిస్తూ కైరో పత్రికలు సంపాదకీయాలు వ్రాశాయి.

జోర్డాన్ కుట్రలలో కొందరు విదేశ రాయబారులు కోక్యంఉన్నదని, సైన్యాధిపతిపదవికి రాజీనామా ఇచ్చి సిరియా రాజధానిలో ఉండిపోయిన జనరల్ హియారీ వెళ్లడి చేసినట్లు అబ్బార్ అనే పత్రిక వ్రాసింది

రాజాపై జోర్డాన్ సైన్యంలో కొందరు కుట్రపన్నినట్లు నిరూపించాలనే విదేశీయులు కుట్ర చేస్తున్నారని జనరల్ హియారీ ఆరోపించారట

"జోర్డాన్‌ను సామ్రాజ్యవాదుల పక్షాన చేర్చడానికి కొత్తప్రభుత్వాన్ని నెలకొల్పితే, ప్రజలు ప్రతిఘటించేగలరు అని శ్రీ నబుల్సీ సమాధానం ఇచ్చారు అదీకాక ఇక్కడ అరబ్ జాతీయవాదానికి తప్ప, ఇంకో వాదానికి తావులేదని స్పష్టంగా చెప్పారు

జోర్డాన్ విదేశాంగ విధానాన్ని గూర్చి మాట్లాడుతూ, అదిమారదని అది మారవలసిన అవసరం ఏమీ ఇప్పుడు లేదని శ్రీ నబుల్సీ వివరించేశారు

ఇజ్రేల్‌కు సహాయం చేయవద్దని విజ్ఞప్తి

ఇజ్రేల్‌కు సహాయం చెయ్యడం మానుకోవాలని అమెరికాకు నేడు జోర్డాన్ ప్రధాని డాక్టర్ హుస్సేన్ ఖరీది విజ్ఞప్తి చేశారు

డాక్టర్ ఖరీది పాలస్తీనా నిర్వాసి ఒకరోజున అరబ్బులు తిరిగి ఇజ్రేల్‌లో ప్రవేశించాలన్న భావం కలవాడు అరబ్బులకు కమ్యూనిజం అంటేకన్నా ఇజ్రేల్ అంటే భయం అధికం అని నేడు ఆయన స్పష్టంగా ప్రకటించారు కమ్యూనిజం మాకు దూరపు ప్రమాదం ఇజ్రేల్ మన్నిహిత ప్రమాదం అన్నారు.

సైన్యాధిపతి పదవికి రాజీనామా ఇచ్చి దేశం విడిచి సిరియా పారిపోయారు

అమ్మాన్‌లోని విదేశీ రాయబార కార్యాలయాలకు చెందిన సైనికోద్యోగులతో రాజబంధువులు కుట్రచేస్తున్నట్లు రుజువు పరిచే కొన్ని పత్రాలు చిక్కాయట్టుకుని, జోర్డాన్ సైనిక గూఢచారి శాఖ ప్రధానాధికారి కర్నల్ మహమూద్ ఎల్ మూసీ డెమాస్కస్ పారిపోయారట

నబుల్సీ రాజీనామా వార్త

పూర్వ ప్రధాని, ప్రస్తుత విదేశాంగ మంత్రి అయిన శ్రీ సులేమాన్ నబుల్సీ మంత్రి వర్గంనుంచి రాజీనామా ఇవ్వగలరని డెమాస్కస్ నుంచి పశ్చిమాసియా వార్తా సంస్థ విలేఖరి తెలుపుతున్నారు

జనరల్ నువారీ, జనరల్ హియారీ లమధ్యదిశ డెమాస్కస్ పారిపోతారనే అనుమానంలో, జోర్డాన్ సైనిక భద్రతాశాఖ అధికారి కర్నల్ మహమద్ మ్యూటాను వారి నివాసభవనంలో నిర్బంధంలో ఉంచారట

ఐక్ రాయబారి అమ్మాన్ వెళ్లే విషయం

వాషింగ్టన్, ఏప్రిల్ 22 ఐసెన్‌హోవర్ పథకాన్ని పశ్చిమ సీరియా రాజ్యాల చేత ఒప్పించడానికి అమెరికా అధ్యక్షుడు తమ ప్రత్యేక రాయబారిగా పంపిన శ్రీ జేమ్స్ రిచర్డ్ జోర్డాన్, సిరియా వెళ్లేది లేనిది ఇంకా నిర్ణయం కాలేదని అమెరికా విదేశాంగ శాఖాధికారి చెప్పారు

ఇజ్రేల్ సేనల జోర్డాన్ సరిహద్దు అతిక్రమణ

అమ్మాన్, ఏప్రిల్ 22: నిన్న ఇజ్రేలీ సైనికులు 2 సార్లు జోర్డాన్ సరిహద్దులు అతిక్రమించి వచ్చి, జోర్డాన్ సైనికులపైకి, పసులకాపరులపైకి తుపాకులు కాల్చారని జోర్డాన్ అధికారిత్యా ప్రకటించింది ఈవిషయమై సమితి పర్యవేక్షక సంఘానికి జోర్డాన్ ఫిర్యాదుచేసింది

జోర్డాన్‌కు అరబ్ రాజ్యాల ద్రవ్య సహాయం

అమ్మాన్, ఏప్రిల్ 22 బ్రిటన్ ఆర్థిక సహాయం స్థానే ద్రవ్యసహాయం చెయ్యడానికి సమ్మతించిన ఈ జిప్టు, సిరియా, సౌదీ అరేబియా, ఒప్పందం ప్రకారం 3 అరేబి మాసాల వాయిదాలలో కట్టవలసిన 50 లక్షల పౌండుల అరబ్ బాంకులలో ఒకసారి జోర్డాన్ పేర కట్టివేసిందని జోర్డాన్ ఆర్థిక శాఖ ప్రకటించింది

ఈజిప్టు అర్థ సంవత్సరపు వాయిదా మొత్తం 25 లక్షల పౌండు త్వరలో జోర్డాన్ పేర యూరోపియన్ బాంకులలో ఖాతాలు పెట్టగలదని తెలియపరిచింది

సిరియాలో పార్లమెంటు బడ్జెట్‌ను ఆమోదించగానే మొదటి వాయిదా మొత్తం జోర్డాన్‌కు అందచెయ్యగలదని సిరియా రాయబారి తెలిపారట.

కాశ్మీర్‌పై జారింగ్ నివేదిక

సమితి కార్యదర్శికి ప్రధాన విషయాల వెల్లడి

న్యూయార్క్, ఏప్రిల్ 22 సమితి కార్యదర్శి శ్రీ డాగ్ హామర్ షెల్డ్ నేడు కాశ్మీర్ దూత శ్రీ జారింగ్‌తో, భారతదేశం, పాకిస్తాన్‌లలో ఆయన నడిపివచ్చిన జాతీయాన్ని గూర్చి చర్చించారు

ఈ సందర్భంలో శ్రీ జారింగ్, తాను రచిస్తున్న నివేదికలో ప్రధాన విషయాలను సమితి కార్యదర్శికి తెలియచేసినట్లు తెలుస్తున్నది

శ్రీ జారింగ్ నివేదిక, రచన, ఇంకా పూర్తి కాలేదు కొద్ది రోజుల్లో పూర్తి అవుతుందని, అప్పుడు దాన్ని ఆయన భద్రతా సంఘానికి సమర్పిస్తాడని అంటున్నారు ముందుగా, ఆ నివేదికను ప్రకటించడం అంటూ ఉండదనిగూడా చెబుతున్నారు.

ప్రపంచ సమస్యలు

మేలో నెహ్రూ బండార్ నాయకేల చర్చ

కొలంబో, ఏప్రిల్ 22 ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ మేనెలలో ఇక్కడకు వచ్చినప్పుడు, సింహళ భారతీయుల వ్యవహారాలనుగూర్చి, ప్రపంచ రాజకీయాలను గురించి, శ్రీలంక ప్రధాని శ్రీ బండారు నాయకేతో చర్చించవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

అంతర్జాతీయ వ్యవహారాలనుగురించి వీరు పాల్గొంటే చర్చలు, జూన్‌లో జరిగే కామన్వెల్త్ ప్రధానమంత్రుల సభ దృష్టిలో పెట్టుకుని జాగింతగలదని గూడా ఈవర్గాలవారు భావిస్తున్నారు

శ్రీలంక భారతీయులను గురించి జరిగే సమాలోచనలు సమగ్ర సమాలోచనలుగా వుండవని, మామూలుగా మాత్రం చర్చిస్తారని చెబుతున్నారు ఇందుకు కొన్ని కారణాలు వున్నాయి శ్రీ నెహ్రూతో, సింహళ భారతీయుల భవిష్యత్తునగూర్చి చర్చించే ముందు, వారు పెట్టుకున్న పౌరసత్వ పత్రాల పరీక్ష పూర్తికావాలని, అది ముగిసిన తర్వాత, శ్రీ నెహ్రూతో తాను మాట్లాడదలచుకున్నానని శ్రీ బండారనాయకే అనివున్నారు. మరి ఈ పౌరసత్వపత్ర పరీక్ష మే నాటికి పూర్తికాదు అందువల్ల వీరిద్దరు మేలో కలుసుకున్నప్పుడు, ఈ వ్యవహారాన్ని గురించి సామాన్యమైన చర్చలు జరిపి, తక్కిన వ్యవహారాలను ఉద్యోగులకు వదులుతారని అనుకుంటున్నారు

ఈజిప్టువై దాడి; ఈడెన్ పట్టుదల

మంచిదికాదని బుల్గానిన్ లేఖ

యుద్ధానికిముందు ఉత్తర ప్రత్యుత్తరాల ప్రచురణ

లండన్, ఏప్రిల్ 22 ఈజిప్టుపై ఇజ్రేల్ బ్రిటన్ ఫ్రాన్సుల దురాక్రమణ ప్రారంభం కాకముందు, సూయజ్ కాలువను ఈజిప్టు జాతీయం చేసిన తరవాత, బ్రిటను, ఫ్రాన్సులు సైనిక సన్నాహాలు చేస్తున్న సమయంలో, అప్పటి బ్రిటిషు ప్రధాన మంత్రి సర్ ఆంతోనీ ఈడెన్, రష్యా ప్రధాన మంత్రి శ్రీ బుల్గానిన్‌ల మధ్య నడిచిన ఉత్తర ప్రత్యుత్తరాలను బ్రిటిషు ప్రభుత్వం ఇవాళ విడుదల చేసింది

విశ్వరాజ్య సమితి నియమాలను నిర్లక్ష్యంచేసి బ్రిటను ఫ్రాన్సులు వ్యవహరిస్తున్నవని, రష్యాప్రధాని శ్రీబుల్గానిన్ 1956 సెప్టెంబరు 11 వ తేదీన వ్రాసిన మొదటి లేఖలో విమర్శించారు.

పైప్రెస్‌లో ఫ్రెంచి బలాలను దింపడం, ఈజిప్టుపై సైనిక దర్శకు సన్నాహాలు చెయ్యడం, ఇవన్నీ, విశ్వరాజ్య సమితి సభ్యులుగా ఉండికూడా బ్రిటన్ ఫ్రాన్సులు ఎలా సమర్థించుకోగలరని శ్రీ బుల్గానిన్ అడిగారు

సైనిక చర్యవల్ల సూయజ్ కాలువకు పెట్రోల్ గనులకు, రవాణా గొట్టాలకు అపారంగా నష్టం సంభవించగలదని శ్రీ బుల్గానిన్ హెచ్చరించారు.

పరాయి దండయాత్రా దురులను నిరోధించడానికి విత్రసమరంఅంటూ అరబ్ ప్రజలందరూ ఏకమై తిరుగబడతారు దీనివల్ల యూరప్‌కి, ముఖ్యంగా బ్రిటన్ ఫ్రాన్స్‌లకి విశేషనష్టం కలుగుతుంది పెట్రోల్ రవాణా పూర్తిగా స్తంభించిపోతుంది

బాహ్య స్థితిగతులను గ్రహించకుండ సిందని శ్రీ బుల్గానిన్ శ్రీ ఈడెన్‌కు విజ్ఞప్తి చేశారు. ఈజిప్టు భూభాగంపై దాడిచేస్తే, ఆసియా ఆఫ్రికా రాజ్యాలన్నింటిలోనూ ద్వేషం రెచ్చగొట్టినట్లవుతుందని హెచ్చరించారు

కాలం మారిపోయింది పెదిరింపులూ, ఆయుధాల ఝుళిపింపులూ ఇంకెంతమాత్రం పనిచెయ్యవు. ఎటువంటి సైనిక చర్యలకు దిగినా పరాజయం తప్పదు అని శ్రీ బుల్గానిన్ శ్రీ ఈడెన్‌కు వ్రాశారు

యుద్ధాలలో ఒక యుద్ధంలో పరాజయం పొందు, అల్జీరియాలో మరో యుద్ధం సాగిస్తున్న ఫ్రాన్స్, తన వలస సామ్రాజ్యపు చిప్పుల్లో బ్రిటన్‌ను కూడా ఇరికించాలని చూస్తున్నట్లు తెలిసిపోయిందేమో అని అడిగారు.

చిన్న చిన్న యుద్ధాలే పెద్ద యుద్ధాలుగా పరిణమిస్తాయి పెద్ద యుద్ధాల దారుణ ఫలితాలకు సిద్ధపడవలసి ఉంటుంది

బ్రిటన్ ఫ్రాన్స్‌లలో కొన్ని వర్గాల వారు సైనిక చర్యలు తీసుకోవాలని ఒత్తిడి తెస్తున్నారు. వారు వారి కోరికలను ఎటువంటి ప్రమాదకరమైన మార్గాలలో నడిపించాయని చూస్తున్నారో గమనిస్తున్నందువల్ల వీరి ఒత్తిడి ఫలించరాదనే రష్యా ఆశిస్తున్నది

ఈ సమస్య విషయంలో సోవియట్ రష్యా మిన్నకుండలేదు. విపరీతం మూపి వ్యవహరించక పోతే ఎలాటి దారుణ పరిణామాలు రాగలవో గమనించకపోవడం లేదని మైత్రిపూర్వకంగా రష్యా హెచ్చరిస్తున్నది అని శ్రీ బుల్గానిన్ వ్రాశారు

ఈ లేఖకు బ్రిటిష్ ప్రధాని సర్ ఆంతోనీ ఈడెన్ సెప్టెంబరు 16వ తేదీన జవాబిస్తూ, బ్రిటిష్ ప్రభుత్వాన్ని గురించి అపోహలతోనూ, యథార్థాలను గ్రహించకనూ వ్రాసినట్లు స్పష్టమౌతున్నదని వ్యాఖ్యానించారు.

ఈజిప్టు సైనిక సైన్యాలను అంపడానికి సిద్ధంగా ఉన్నట్లు అధికారులు ప్రకటిస్తున్నారని వ్రాశారు అటువంటి అధికార ప్రకటన ఎన్నడూ జరగలేదు, సరిగదా శాంతియుతమైన పరిష్కారం సాధించడమే అభిమతం అని బ్రిటిష్ ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించి ఉంది

కర్నల్ నాసర్ దౌర్జన్యం, అక్రమాలకు ప్రతిక్రియగా బ్రిటన్ సూయజ్ సమస్య చర్చించడానికి అంతర్జాతీయ సమావేశం జరిపింది సైనిక రక్షణ సన్నాహాలు పూర్తిగా న్యాయం సమర్థనీయం అని నిర్మొగమాటంగా చెప్పక తప్పదు, అని శ్రీ ఈడెన్ వ్రాశారు ఈజిప్టువాయకుడు సైనికవాది, అంటూ శ్రీ ఈడెన్ శ్రీ నాసర్ వ్రాసిన గ్రంథాల నుంచి కొన్ని భాగాలను ఎత్తిచూపారు

సూయజ్ కాలువకు సంబంధించిన అన్నులన్నింటినీ స్వాధీనపరుచుకుని నాసర్ కొలువక కంపెనీ ఉద్యోగులను తొలగిస్తున్నారు నాసర్ ఇంత దౌర్జన్యంగా ప్రవర్తించినా, ఇజేమ నిమార్కోలో ఒక్కరు ఆక్షేపించలేదు

సూయజ్‌పై అంతర్జాతీయ యాజమాన్యం ఉండాలని 1946లో రష్యా అభిప్రాయం ప్రకటించిన సంగతి శ్రీ ఈడెన్ గుర్తుకు తెచ్చారు "మాకు కావలసింది అంతే దానికి ఈజిప్టు స్వాతంత్ర్యానికీ, సమితి నిబంధనలకూ వైరుధ్యం ఎంతమాత్రం లేదు" అని శ్రీ ఈడెన్ వ్రాశారు

సెప్టెంబరు 28వ తేదీన రష్యా ప్రధాని శ్రీ బుల్గానిన్ ఇంకో లేఖ వ్రాశారు సైనిక సన్నాహాలు సమర్థనీయమే అని ఈడెన్ ప్రకటించినందుకు బ్రిటన్ ఫ్రాన్స్‌లూ, అమెరికా కూడా ఈజిప్టుని బెదిరిస్తున్నందుకు శ్రీ బుల్గానిన్ విమర్శించారు అయితే భద్రతామండలిలో చర్చకు తేవడం కంటే మెరుగే అన్నారు కాని ఈజిప్టు అభిమతాన్ని ధిక్కరించి కాలువ విని యోగదార్ల పథకాన్ని భద్రతామండలిలో ప్రవేశపెట్టడానికి ప్రయత్నిస్తున్నందుకు శ్రీ బుల్గానిన్ విమర్శించారు ఈ పథకం ఈజిప్టు రాజ్యాధికారాలకి అతిక్రమణే అన్నారు 1888 కాన్‌స్టాంటినోపుల్ ఒప్పందానికి కూడా విరుద్ధం అన్నారు భద్రతా మండలి ఉపసంఘం ఒకటి ఈ సమస్యను పరిశీలించడం మేలు అని శ్రీ బుల్గానిన్ సూచించారు.

ఈజిప్టు అంతరంగిక వ్యవహారాలలో అక్రమ ప్రమేయం, ఈజిప్టుపై సైనిక బలాలు మోపి బెదిరింపులూ ఇవి ప్రమాదకరంగా పరిణమించగలవనీ, పశ్చిమ సీయాలో శాంతిని భగ్నపరచగలవనీ హెచ్చరించారు.

అక్టోబరు 6వ తేదీన బ్రిటిష్ ప్రధాని ఈడెన్ దీనికి జవాబిస్తూ, సమితి నియమాల ప్రకారమే కాకుండా, ఈజిప్టు ధోరణిని బట్టి చూసినా బ్రిటన్ ఫ్రాన్స్‌ల సైనిక సన్నాహాలు సమర్థనీయమే అన్నారు

కర్నల్ నాసర్ దౌర్జన్యం చేశాడు కాలువగట్ల శ్రీ ఇందట కైరోలో యూరోపియనను హామీపూర్వకంగా హత్యకు పాలుచేశాడు నాసర్ ప్రోద్బలంవల్లనే మళ్ళీ ఈజిప్షియన్ గుంపులు దౌర్జన్యం ప్రారంభించవచ్చు

కర్నల్ నాసర్ దౌర్జన్యాన్ని రష్యా సమర్థించి, ఆ దౌర్జన్యానికి గురైనవారి రక్షణకు సన్నాహంచేస్తే, ఏ దౌర్జన్యం చెయ్యకపోయినా వీరిని విమర్శించడం విచారంగా ఉంది

శాంతియుత పరిష్కారానికి చెయ్యి వలసిన కృషి అంతా జరిగింది బ్రిటను ఫ్రాన్సు అమెరికాలు ఒక సమావేశం జరిపి ఈజిప్టును ఆహ్వానిస్తే నిరాకరించింది సూయజ్ వినియోగదార్ల సంఘాల స్థాపన ఈజిప్టు రాజ్యాధికారానికి ధిక్కారం అనే వాదాన్ని ఒప్పుకునేదిలేదు

వినియోగదార్ల హక్కులను గుర్తించి పరిష్కారం సాధించడంలో రష్యా సహాయపడితే, శాంతిని కాపాడ్డమే కాదు, బ్రిటన్‌తో మైత్రిని కూడా సాధించుకోగలదు, అని శ్రీ ఈడెన్ వ్రాశారు.

అక్టోబరు 26 వ తేదీన రష్యాప్రధాని పదవంనుంచి ఆఖరులేఖ వచ్చింది భద్రతా మండలిలో ఆరు సూత్రాలపై ఒప్పందం కుదిరినందుకు తృప్తి కలిగిందని శ్రీ బుల్గానిన్ ఇందులో వ్రాశారు దీనికి శ్రీ ఈడెన్ జవాబివ్వలేదు

ఇరవైయ్యేళ్లుగా మరమ్మతులేని చెరువు

వెంటనే బాగుచేయించాలని విజ్ఞప్తి

హైదరాబాదు, ఏప్రిల్ 22 రాధంపేట గ్రామంలోని రధసాగరం చెరువు రాధంపేట, శివిని, ధనంజయపురం గ్రామాలలోని ప్రజలకు ఆధారం ఈ చెరువు పాడైపోయి ఇరవై సంవత్సరాలవుతున్నది కనుక వెంటనే బాగుచేయించవలసినదిగా నీటిపారుదల సాగు కార్యాలయాధ్యక్షులకి మంత్రికి రాధంపేట, శివిని, ధనంజయపురం గ్రామాల ప్రజలతరఫున శ్రీయుతులు చంద్రమౌళి జే వీ, బి గంపస్వామిపట్నాయక్ గారలు విజ్ఞప్తిచేశారు.

చినమరికి గ్రామంవద్ద వరహాలుగెడ్డపై ఆనకట్టకడితే ఒక వెయ్యి యకరాలు పొలంలోకి వస్తవి, కనుక ఈ ఆనకట్టను కట్టించేవిషయంలో సహాయపడవలసినదిగాకూడా విజ్ఞప్తిలో మంత్రిని కోరారు

సర్చార్జీ వసూలు; జమా బంది

దివితాలూకా గ్రామ ఉద్యోగులు నిరాకరణ

లంకపల్లి, ఏప్రిల్ 19 సెలకు 100 లోపు జీతబత్తెములు కలవారికి ప్రభుత్వం ప్రకటించిన 6 శాతం బత్తెములు యివ్వాలి కాబట్టి గ్రామోద్యోగులకు ఇవ్వవలసినదిగా, వ్యవసాయ, తక్కావీ, ఋణాలు రైతులకిప్పించి వసూళ్లు చేయించి పెట్టే పనుకు ఇంతవరకు కమీషన్ సొమ్ము ప్రభుత్వం ఇవ్వకపోవడం, సర్చార్జీ వసూళ్ళు చేసే గ్రామ నౌకర్లకు మున్సబులకు అదనపు బత్తెం మంజూరు చేయవలసినదిగా, తక్కావీ, వ్యవసాయ ఋణాల వసూళ్లు కాకుండా కంగా అప్పచేయాలని సర్చార్జీ, భూమిశిస్తు, కాకీలను వసూళ్లు చేయరాదని దివి తాలూకాలోని అన్ని శిక్కాల గ్రామోద్యోగ సంఘాలు నిర్ణయించాయి గ్రామోద్యోగులకు నెలకు 6 అదనంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరాయి. పోలీసు శాంత్రాలు న్న గ్రామాలలో గ్రామోద్యోగులకు ఒక్కరోజు బత్తెం మాత్రమే ఇస్తే పుచ్చుకోరాదని తీర్మానించారు

గ్రామోద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు జమా బందికి హాజరు కారాదని మూడు తీర్మానం చారు సర్చార్జీ వసూళ్లకు కరణాలకిచ్చేయరి తీసుకోరాదని నిర్ణయించారు

వీరాల, ఏప్రిల్ 21 నిన్న ఆంధ్రబ్యాంకు ఉద్యోగులు ఆరగంటసేపు సమ్మెచేసి శాంతంగా నిరాదాలు చేసి, తిరిగి పనిలోకి వెళ్ళారు ఈ ప్రకారం ఆంధ్ర బ్యాంకు ఉద్యోగుల సంఘం ఆఫీసు ప్రకారం తమ పెల 26 తేదీవరకూ చేస్తారు. జీతభత్యాలను వృద్ధిచేయాలని బ్యాంకు యజమానులకు సంఘం కన్నకోర్కెలు ఫలించక ఇలా చేస్తున్నారు.

ప్రొద్దుటూరు బస్సుకు ప్రమాదం

9 మందికి గాయాలు

కాడిపత్రి, ఏప్రిల్ 21 ప్రొద్దుటూరునుంచి వస్తున్న బస్సు నిన్న ఉదయం వెంకటరెడ్డిపల్లె సమీపంలో రోడ్డు ప్రక్కన ఒరిగిపోయినది 9 మందికి గాయాలు తగిలాయి. వారిలో ఇద్దరు స్త్రీలు వీరందరిని ఇక్కడ ఆస్పత్రిలో చేర్చారు

బస్సుడ్రైవరును అరెస్టుచేశారు (స్వ వి)

కాపట్ల డిస్ట్రిక్టు ముసఫబు కోర్టు
O P 26/56.

పిటిషనర్: షేక అల్లాబక్స బావట్ల
రెస్పాండెంట్లు: షేక మీరా సాహెబ్ వగైరా బావట్ల

లేటు దాదాసాహెబ్‌కు బాంక్ ఆఫ్ బావట్లలో గం 781 to 740 నెం: షేర్ల కాబాకు మొత్తమునకు పిటిషనదుపేర సర్టిఫికేట్ యిప్పించవలసినదని పిటిషనర్ దాఖలు చేయగా ఆక్షేపణలకు 25-4-57 వాయిదా నాడు ఎవరికైనా ఆక్షేపణ లున్నయెడల తెలియపర్చుకోవలసిన

చుండూరులో చక్కెర ఫ్యాక్టరీ

ప్రభుత్వ అనుమతికి దరఖాస్తు

హైదరాబాదు, ఏప్రిల్ 22 జి 60 శాతుల పెట్టుబడితో, వ్యాపారస్తులనిర్వహణలో "శ్రీ బాలాజీశ్వర ఇండస్ట్రీస్ అండ్ సుగర్ వర్క్స్" అనే పేరున తెనాలి తాలూకా చుండూరులో చక్కెర ఫ్యాక్టరీని ఏర్పాటుచేసే కృషి జరుగుతోంది. ఇందుకు అవసరమైన అనుమతిని ఇప్పించవలసినదిగా ప్రభుత్వానికి దరఖాస్తు చేశారు. ఫ్యాక్టరీ ఏర్పాటుచేయడానికి కావలసిన పెట్టుబడి సమకూర్చుతామని పెనుగొండ నివాసి శ్రీ మూలి సత్యనారాయణ తదితరులు వాగ్దానాలు చేశారని చక్కెర ఫ్యాక్టరీ ఏర్పాటుచేయడానికి కృషి చేస్తున్న శ్రీ ప్రసాదరావు అన్నారు.

అణ్వస్త్ర ప్రయోగాలు

హైదరాబాదు సోషలిస్టు పార్టీ నిరసన

హైదరాబాదు, ఏప్రిల్ 22 అణ్వస్త్రాల ప్రయోగాలను నిరసిస్తూ తాజాగా 19 న జరిగిన హైదరాబాదు నగర సోషలిస్టు పార్టీ సమావేశంలో తీర్మానించారు. ఈ ప్రయోగాలపట్ల అసమ్మతి, ఆక్షేపణ తెలియచేయవలసినదిగా శాంతిప్రియులందరికీ తీర్మానంలో విజ్ఞప్తి చేశారు. పార్టీ నిర్వహణకు సంబంధించిన మరికొన్ని తీర్మానాలు చేశారు.

హైదరాబాదు నియోజకవర్గంలోని కిష్కింధపురా గ్రామంలో సోషలిస్టుపార్టీ కార్యాలయాన్ని ఏర్పాటుచేశారు. కార్యాలయం ప్రారంభోత్సవానికి శ్రీ విఠల్‌రావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు వి సత్యనారాయణరెడ్డి ఎస్ రఘువీరరావుగారలు మాట్లాడారు.

మదరాసు వార్తలు

మదరాసు, ఏప్రిల్ 23 త్వరలో మదరాసునుండి పరాపరిరంగూన్‌కు విమానములను నడుపబోతున్నారు. భారత విమానయాన సంస్థ ఇందుకు సంబంధించిన వివరాలను సేకరించి ఏర్పాట్లు చేస్తున్నారు.

* * *

విద్యుచ్ఛక్తి సరఫరా చట్టం క్రింద విద్యుచ్ఛక్తి మండలిని ఏర్పాటుచేయటానికి మదరాసు ప్రభుత్వం అంగీకరించింది. అదట్టం క్రింద ప్రతిరాష్ట్రం విద్యుచ్ఛక్తి మండలిని ఏర్పాటుచేయవలసివుంది. కాని ఇంతవరకు పశ్చిమ బెంగాలు, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, బొంబాయి, కేరళ రాష్ట్రాలు మాత్రం ఏర్పాటు చేశాయి మిగిలిన రాష్ట్రాలు త్వరలో ఏర్పాటు చేస్తామని చెప్పాయి.

* * *

ట్రిప్లికేన్ అర్బన్ కోఆపరేటివ్ సొసైటీ మూసనపాలక వర్గం సమావేశమై శ్రీ కె వీరరాఘవులు చెట్టిని అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. మూడు సంవత్సరాలకు డాక్టరు పి కృష్ణస్వామిని ఉపాధ్యక్షుడుగనూ, న్యాయ సలహాదారుగా శ్రీ జి యన్ రంగస్వామిని, శ్రీ టి వి వెంకటాచారిని మేనేజింగ్ డైరెక్టరుగా ఎంచుకున్నారు.

* * *

పళ్లిపట్టు మాంబళంలో 21 న జేడీన కొత్తగా కట్టిన శ్రీ రామ, ఆంజనేయ, కృష్ణ, వినాయక దేవాలయంపద్ద మండలాభిషేకం జరిగింది.

* * *

మదరాసు ప్రభుత్వం 1957-58లో మదరాసు కార్పొరేషన్‌కు, కొన్ని జిల్లాల్లోని స్థానిక సంస్థలకు ప్రాథమిక పాఠశాలల భవనాల నిర్మాణమునకు ఆర్థికఖర్చులో పనానికి మించిన మొత్తం ఇవ్వటానికి మంజూరు చేసింది. అయితే ఈ మొత్తం భవన నిర్మాణం పూర్తిఅయిన తరవాత ఇస్తారు. నిర్మాణం 1958 మార్చి 1 లోపల పూర్తి అవ్వాలి.

* * *

న్యా॥ శ్రీ కె రామస్వామిగౌండర్ సోమవారం ఉదయం పైదాపేట దినిజన్‌లో నగరపాలక సంఘం వారి ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభించారు. నగర పాలక సంఘం ఇంతవరకు ఇల్లాంటి కార్యాలయాలు అయిదింటిని ప్రారంభించింది.

* * *

శ్రీ టి ఎస్ పట్టాభిరామన్, శ్రీ యన్ రామకృష్ణఅయ్యర్ రాజ్యసభ సభ్యులుగా ఎన్నికయినట్లు ఎన్నికల అధికారి శ్రీ టి హనుమంతప్ప ప్రకటించారు.

* * *

పోలింగ్ కేంద్రాలవారీగా ఎన్నికల ఫలితాలను ఇక ముందు జరిగే లోకసభ, శాసనసభ ఎన్నికల్లో ప్రకటించ కూడదని మదరాసు ప్రభుత్వం తెలియచేసింది. కేంద్రం వారీగా ఎన్నిక ఫలితాలను వెల్లడించటం ప్రజాప్రతినిధ్య చట్టానికి వ్యతిరేకమని కూడా ప్రభుత్వం అభిప్రాయపడ్డది.

* * *

మదరాసు ప్రభుత్వ మంత్రిగా నియమితులైన శ్రీ ఆర్ వెంకట్రామన్ ఈ నెల 26 వేదిన ఉదకమండలంలో ప్రమాణం స్వీకరిస్తారు గవర్నరు 23 తేదీన బయలుదేరి ఉదకమండలం వెడుతున్నారు.

మొత్తం జీతంలో నాలుగో వంతు ఎక్కువచెయ్యాలి

ఆంధ్రప్రదేశ్ రహదార్లశాఖ ఉద్యోగుల విజ్ఞప్తి

హైదరాబాదు, ఏప్రిల్ 22 జీవనవ్యయప్రమాణం పెరిగిపోయింది కనుక, మొత్తం జీతంలో నాలుగోవంతు జీతం వెంటనే ఎక్కువచేయవలసినదిగా ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ రహదార్లశాఖ ఉద్యోగుల ప్రథమ మహాసభ విజ్ఞప్తిచేసింది.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల రహదార్లశాఖ ఉద్యోగుల ప్రత్యేక మహాసభ నిన్న ఇవాళ్లు యిక్కడ జరిగింది. ఈ రెండు ప్రాంతాల రహదార్లశాఖ ఉద్యోగుల సంఘాలూ కలిపి మొత్తం రాష్ట్రానికి ఒకే ఒక సంఘాన్ని రూపొందించడానికి అవసరమైన ఏర్పాట్లు చెయ్యాలని నిర్ణయించారు. పదివేలమంది రోడ్డుపనివారి తరఫున ఉభయ ప్రాంతాలనుంచీ 300 మంది ప్రతినిధులు ప్రత్యేక మహాసభకు వచ్చారు. ఈ శాఖ ఉద్యోగుల వేతనాల వ్యవహారాన్ని పరిశీలించేందుకు ఉద్యోగులు ప్రతినిధులుగాగల సంఘం ఒకదానిని ఏర్పాటు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికంటే ఎక్కువ కరవు భత్యం ఇప్పించవలసినదిగానూ, సెలవు సౌకర్యాలనూ, పనివారికి ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యుయిటీ పథకాలను ఏర్పాటు చేయించవలసినదిగా కూడా ప్రభుత్వాన్ని కోరారు.

రోడ్డు పనివారికి ఆంధ్రప్రాంతంలో ఒకరకం వేతనాలనూ, తెలంగాణాలో మరొకరకం వేతనాలనూ ప్రస్తుతం ఇస్తున్నారు. అట్లా కాకుండా రాష్ట్రమంతటా రోడ్డుపనివారందరికీ ఒకే ఒకరకం వేతనాలను ఇచ్చే ఏర్పాటు చేయించవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రోడ్డు మేస్త్రీల ఉద్యోగాలకు "కోడ్ ఇన్‌స్పెక్టర్లు" అని పేరుపెట్టవలసినదిగా కోరారు. ఆంధ్ర ప్రాంతంలో రోడ్డు మేస్త్రీలకు ఇదివరకు సైకిల్ ఖర్చుకింగా నెలకు రు. 5 ఇచ్చేపద్ధతి ఉండేది. ఇప్పుడు మళ్లీ ఆ పద్ధతిని ఏర్పాటు చేయించవలసినదిగా కూడా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నారాయణపురం ప్రాజెక్టు పని

త్వరగా జరిపించవలసినదిగా విజ్ఞప్తి

హైదరాబాదు, ఏప్రిల్ 22 నారాయణపురం ప్రాజెక్టు పని త్వరగా జరిగే ఏర్పాటు చేయించవలసినదిగా నీటి పారుదల సౌకర్యాల శాఖ మంత్రికి శాసనసభ్యులు శ్రీయుతులు తమ్మిరెడ్డి పాపారావు, చౌదరి పట్టాభిరామగారలు విజ్ఞప్తి చేశారు. విజ్ఞప్తిలో ఇట్లా ఉన్నది. "నారాయణపురం ప్రాజెక్టు పని పత్రికల్లో వదకగా జరుగుతున్నది. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలలో అంతులేని అసంతృప్తి పుట్టుకొస్తున్నది. ఇక ముందు కూడా ఇదే విధంగా పని జరిగితే ఈ ప్రాజెక్టు పూర్తికావటానికి పదిసంవత్సరాలాలస్టేటున్నది. నిమ్మకోర్లాడ, గరిమెళ్ళ, కోట, వలస, నీపేనుపేట గ్రామాలకు కూడా ఉపయోగపడేటట్లు ఈ ప్రాజెక్టు పల్లపుకాలవను తవ్వించాలి. కూటబల్లి దగ్గర కాలవ ఆగిపోకుండా పైమూడు గ్రామాలకు కూడా కాలవ నీరు లభించేటట్లు చెయ్యాలి. కుడికాలవ పొడవును ఎక్కువ చేస్తే ఇప్పటి కంటే చాలా గ్రామాలకు నీరు లభించే అవకాశం ఉంటుంది."

పరిశ్రమల సహాయ నిధి నిర్వహణ

చట్టానికిగవర్నరు ఆమోదం

హైదరాబాదు, ఏప్రిల్ 22 1957 హైదరాబాదు పారిశ్రామిక నిధుల నిబంధనల చట్టాన్ని (ఆంధ్ర ప్రదేశ్ సవరణ) గవర్నరు ఆమోదించారు. పరిశ్రమలకు సహాయపడేందుకు 1929 లో పూర్వ హైదరాబాదు ప్రభుత్వం ఏర్పాటుచేసిన మండలిని ఈచట్టం రద్దు చేస్తున్నది. పరిశ్రమల సహాయ నిధిని రాష్ట్ర ప్రభుత్వ నిర్వహణలోకి తీసుకునే అధికారం ఈ చట్టంప్రకారం లభిస్తున్నది.

దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశం

మే రెండవవారందాకా వాయిదా

మద్రాసు, ఏప్రిల్ 23 దక్షిణ ప్రాంతీయమండలి తొలిసమావేశం రాష్ట్రపతి ఎన్నిక జరిగేవరకు జరగదు. లోగడ మే 8 తేదీన సమావేశం జరపాలనుకున్నారుగాని మే 6 న రాష్ట్రపతి ఎన్నిక జరగవలసియున్నందున సభ్యులు హాజరు కాలేకపోవచ్చును కాబట్టి సమావేశం మే రెండవవారంలో ఎప్పుడో జరుగవచ్చును.

అస్సాం మంత్రివర్గ ప్రమాణ స్వీకారం

ప్రస్తుతం 9 మంది మంత్రులు 7 గురు ఉపమంత్రులు

షిల్లాంగ్, ఏప్రిల్ 22: శ్రీ బిష్ణూరామ్ మేధీ నాయకత్వమున నూతన అస్సాం మంత్రివర్గం ఇవ్వాళ సాయంత్రం ప్రమాణ స్వీకరణ చేసింది. గవర్నరు శ్రీ ఫజల్ అలీ తొమ్మిదిమంది మంత్రులచేత ఏడుగురు ఉపమంత్రుల చేత ప్రమాణం చెయించారు.

మరొక మంత్రిని, ఇద్దరు ఉపమంత్రులను, ముగ్గురు పార్లమెంటరీ కార్యదర్శులను దరిమిలా నియమించవచ్చును.

ప్రమాణం స్వీకరించిన తొమ్మిది మంత్రులలో ముఖ్యమంత్రిని కలుపుకొని నలుగు పాతమంత్రి వర్గంలో వున్నవారే. పాతమంత్రిగా వున్న శ్రీ హరేశ్వర దాసు ఇప్పుడు మంత్రి అయ్యారు. శ్రీయుతులు జిశేశ్వరశర్మ, కామాఖ్య ప్రసాద్ త్రిపాఠి, నీలాయ సుల్ హక్ చౌదరి, భక్తసింగ్, తెరాన్ కొత్త మంత్రులయ్యారు. శ్రీమతి ఉషాభరత కుమార్ ఉపమంత్రిణి అయింది.

మంత్రి మండలి వివరాలు ముఖ్యమంత్రి-శ్రీ బిష్ణూరామ్ మేధి, శ్రీ సిద్ధినాథ్ శర్మ, శ్రీ మోతీలాంబోరా, శ్రీ రూపనాథ్ బ్రహ్మ, శ్రీ జిశేశ్వరశర్మ, శ్రీ కామాఖ్యప్రసాద్ త్రిపాఠి, శ్రీ మోయినుల్ హక్ చౌదరి, శ్రీ హరేశ్వర దాసు, శ్రీ భక్తసింగ్ తెరాన్.

ఉపమంత్రులు శ్రీ పురాణచేతియా, శ్రీ మోహికాంతిదాసు, శ్రీ ఇంద్రేశ్వర ఠాంగ్, శ్రీమతి ఉషాభరత కుమార్, శ్రీ గిరీంద్రనాథ్ గోగాయి, డాక్టరు ఘనశ్యాము జాను, శ్రీ మోహేంద్రనాథ్ హజారికా.

ప్రొద్దుటూరులో వేమన జయంతి

వేదాంత విషయాలపై ప్రముఖుల ప్రసంగాలు

శ్రీ వేమన జయంత్యుత్సవ సందర్భంలో 16 తేదీన శ్రీమాన్ కవిరాజ కొండూరి వరిసింహాచార్యులు అధ్యక్షతన వేమన వేదాంతం గురించి సభ జరిగింది.

పరవరావుపేట న్యాయవాది శ్రీ రామచంద్రరావు వారిభార్య శ్రీమతి వీరామహాలక్ష్మమ్మ వేమన వేదాంతం అచల వేదాంత సిద్ధాంతములు, దీక్షితీయ సాంప్రదాయాలను వివరించారు. గుంటూరు న్యాయవాదులు శ్రీ షేక్ మొహిదీన్ సాహెబ్ తమ అచల గురుపీఠ సాంప్రదాయాలను వివరిస్తూ వేదపుస్తకాలు, వేదాంత సూత్రాలు భగవద్గీతా శ్లోకాలు, కొరాన్‌సూక్తులు వుదహరించారు.

అధ్యక్షులు మాట్లాడుతూ శంకర, రామానుజ, మధ్వాచార్యుల శోధనలను వివరిస్తూ పేటి మానవులకు ముక్తిమార్గ మత్యావశ్యకమనీ వేదాంత విషయాలు సూక్ష్మపదితులలో ప్రజలకు బోధించవలసి వున్నదనీ, చెప్పారు.

శ్రీ బి కొండారెడ్డి ఉపన్యసిస్తూ తాము ముద్రాసులో విద్యార్థిగా వున్నకాలంలో కొండపల్లి వసతి గృహంలోని విద్యార్థులు 1921 సంవత్సరంలో శ్రీ వేమన జయంత్యుత్సవములు జరిపించే వారని అప్పట్లో తాము వేమన వ్యాసపోటీలో బహుమతి పొందామని, ఆనాటి సభకు అధ్యక్షుడుగా వహించిన స్వర్గీయ కట్టమంచి రామలింగారెడ్డి ప్రశంసల పొందామని ఇక్కడి వేమన సుందర నిర్మాణం మొదలు యింతవరకూ యీ విషయంలో సహకరిస్తూ వుండటం కలత వేమనకు తమకు అనిర్వాచ్య సంబంధం నున్నదని అన్నారు.

మహిళల సభలో శ్రీ తాము మాలక్ష్మమ్మ మహిళలకు వేమన తత్వం బోధించారు.

జమ్మలమడుగు డిప్యూటీ కలెక్టరు శ్రీ ఆర్ సత్యనారాయణ, శ్రీ కడివేటి వరహారెడ్డి అచల సిద్ధాంతం, దీక్షితీయ సాంప్రదాయాలు గురించి ఉపన్యసించారు.

ఉత్సవాలలో పాల్గొన్న ప్రముఖులకు భోజనాదులు శ్రీ కడివేటి నరసారెడ్డి, ప్రభుత్వ శాలిశోన్నతి పాఠశాల ప్రధానోపాధ్యాయి వి యన్ లక్ష్మీకొండమ్మ, చేశారు. (స్వ వి)

కాంగ్రెస్ కార్యకర్తల అధికార పిపాస

ప్రమాదకరమని ధేబర్ హెచ్చరిక

కాన్పూర్, ఏప్రిల్ 22 రాజకీయ పక్షాలలో సిద్ధాంతాల పైరుధ్యం కన్నా కార్యకర్తలలో ఉద్యోగాపేక్ష, అధికార వాంఛ ఎక్కువ ప్రమాదకరమని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ధేబర్ పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

ప్రదేశ్ కాంగ్రెసు సంఘాల అధ్యక్షుల కార్యదర్శుల సమావేశంలో "అధికార వ్యామోహం" కూడదంటూ చేసిన హెచ్చరికను పునస్కరణ చేసి కాంగ్రెసువాదులను నిస్వార్థమైన ప్రజాసేవకు కంకణం కట్టుకోవాలని శ్రీ ధేబర్ అర్థించారు.

"స్వార్థం లేనివారికిగాని ప్రజల కష్టాలంటే ఏమిటో తెలియవు. స్థూలముగా చెప్పాలంటే అభిప్రాయ భేదాలవల్ల సంస్థ బలహీనం కాకపోవచ్చు కాని స్వార్థ సంఘర్షణవల్ల సంస్థ బలహీనమై తీరుతుంది" అని అధ్యక్షుడు చెప్పారు.

కేరళ కమ్యూనిస్టుల ఆహ్వానం

పి ఎస్ పి. నాయకుని సమాధానం

తిరువనంతపురం, ఏప్రిల్ 22 కేరళలో ఎన్నికలకు ముందు, తరువాత కూడా మీరు మేము కలిసి మంత్రివర్గం ఏర్పాటు చేద్దామంటూ కమ్యూనిస్టు పార్టీ చేసిన ప్రతిపాదనను ప్రజాసోషలిస్టుపార్టీ సందేహానికి అవకాశం లేకుండా నిరాకరించిందని రాష్ట్ర ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ పటం తానుపిళ్లై చెప్పారు. అయితే కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అజయ ఘోష్ మళ్ళా ఎంగుకు ఆహ్వానించారో అర్థం కాకుండా వుందన్నారు.

కమ్యూనిస్టుపార్టీ పంథాకు నిదర్శనంగా కమ్యూనిస్టుపార్టీ శ్రీ తానుపిళ్లై ముఖ్యమంత్రి చేయటానికి అంగీకరించి వుండేది కాదు" అని అజయఘోష్ ప్రకటనను వ్యాఖ్యానించారు. అయన ప్రజాసోషలిస్టుపార్టీ వారెవరూ కూడా శ్రీ తానుపిళ్లేను ముఖ్యమంత్రి చేయాలని కోరలేదని శ్రీ పిళ్లే చెప్పారు.

కేరళ ప్రభుత్వ పరిపాలనకు అడ్డం వస్తే హింసాకాండకు కమ్యూనిస్టుపార్టీ దిగుతుంది అని ప్రకటన వెలువడిన చాలా రోజులకు దానిమీద విమర్శను చూచి సుందరయ్య తాము అల్లా చెప్పలేదంటూ ప్రకటన చేశారని ఆ ధోరణిలోనే శ్రీ రణదివు చేసిన ప్రకటన ఎల్లాంటి ఖండన లేకుండా అల్లాగే వుందని శ్రీ తానుపిళ్లే అన్నారు.

మధ్యప్రదేశ్‌లో మరో కాగితపు మిల్లు

త్వరలో ఏర్పాటు: రోజూ 100 టన్నుల ఉత్పత్తి

భోపాల్, ఏప్రిల్ 22 మధ్యప్రదేశ్‌లోని రేవా మండలంలో త్వరలో ఒక కాగితపు యంత్రాగారాన్ని నెలకొల్పటం జరుగనుందని అధికారులు ప్రకటించారు. ఇందులో రోజుకు వందటన్నుల కాగితం ఉత్పత్తి అవుతుంది.

ఈ యంత్రాగారం 1959 జూలైకి ఉత్పత్తి ప్రారంభిస్తుందని భావిస్తున్నారు.

భారత్‌కు అమెరికా అప్పు ఇచ్చిన వెండి

1720 లక్షల బొన్నులు తిరిగి చెల్లింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 రెండవ ప్రపంచయుద్ధ సమయంలో అమెరికా నుంచి అప్పుగా తీసుకున్న 1720 లక్షల బొన్నుల వెండిని తిరిగి యిచ్చివేస్తున్నట్లు భారతప్రభుత్వం ప్రకటించింది.

ఈ మొత్తంలో 8 కోట్ల బొన్నుల వెండిని కడ్డీలుగాను, మిగతా వెండిని పాతపావులా నాణాల్లోను చెల్లిస్తారు. పావులా నాణెంలో సూటికి 50 పరుతులు వెండి, 40 పరుతులు రాగి, 8 తుత్తునాగం, 2 పరుతులు నికెలు ఉన్నాయి.

తిరువూరు బేసిక్ పాఠశాల

రామకుమార్ వర్మ ఉపవాస విరమణ

విజయవాడ, ఏప్రిల్ 21: తిరువూరు ఆంధ్ర బేసిక్ ట్రెయినింగ్ పాఠశాల వ్యవహారం పందొమ్మిదో రోజు నేటికి ఆదివారం. ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ కొల్లి రామకుమార వర్మ గతరాత్రి ప్రాయోపవేశాన్ని విరమించారు. ఆయన దీక్ష ప్రాయోపవేశాన్ని విరమింపచేసే కృషిలో సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియచేస్తూ శ్రీయుతులు గోపాటి బ్రహ్మయ్య, అన్నే అంజయ్యగారలు ఒక ప్రకటన చేశారు.

3 ఏండ్లు పనిచేసిన వారిని ఖాయపరచాలి

చిత్తూరు తంతితపాలా ఉద్యోగిసంఘం వినతి

చిత్తూరు, ఏప్రిల్ 22 తంతి, తపాలా శాఖలలో మూడు సంవత్సరాలపాటు పనిచేసిన వారినందరినీ ఖాయపరచాలనీ ప్రాంతీయ తపాలా సిబ్బంది నిన్న శ్రీ కె రామస్వామి అయ్యంగారు అధ్యక్షతను సమావేశమై ప్రభుత్వాన్ని కోరారు.

సమావేశానికి జిల్లాలోని పలుప్రాంతాలనుంచి తపాలా సిబ్బంది ప్రతినిధులు, బాల్లవశ్రేణి ఉద్యోగుల ప్రతినిధులు హాజరయ్యారు. శ్రీ ఎస్ హాజీ పీర్ సమావేశాన్ని ప్రారంభిస్తూ ఉద్యోగుల కనీసస్థాలను తెల్పారు. తపాలాశాఖ డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ కె రామాచార్ ఉద్యోగులు క్రమశిక్షణకు లోబడి ప్రజల మన్ననలు పొందేటట్లుగా కృషిచేస్తే వారి కోరికలు తప్పకుండా నెరవేరుతాయన్నారు. ఉద్యోగుల సంఘకార్యదర్శి శ్రీ బాలగంగాధర్ వార్షికనివేదిక సమర్పించారు. శాసనసభ్యుడు శ్రీ ఎస్ రంగనాథమొదలియార్ సూట్లాడుతూ ఉద్యోగుల ఇబ్బందులను ప్రభుత్వం గమనించి సహాయం చెయ్యాలని విజ్ఞప్తి చేశారు.

బాలవశ్రేణి ఉద్యోగులు, తపాలా సిబ్బంది, శాఖలో గుమాస్తా ఉద్యోగాలు సంపాదించే నిమిత్తం హాజరుకావలసిన పరీక్షకు కనీసం మూడుసంవత్సరాలు పనిచేసినవారినందరినీ రానివ్వాలనీ, తిరుత్తిని, ముదనపల్లి పటణాలలోని తపాలా కార్యాలయాలకు భవనాలు నిర్మించాలనీ, తపాలా సిబ్బందికి సైకిల్ భత్యం ఇవ్వాలనీ సమావేశంలో తీర్మానించారు. శాఖలో క్రొత్తఉద్యోగులను నియమించేటప్పుడు సగంమందిని ప్రస్తుతం పనిచేస్తున్న వారి కుటుంబాలకు చెందిన వారినే నియమించాలనీ, ఉద్యోగులపిల్లలకు స్కూలుఫైనల్ పరీక్షవరకూ ఉచిత విద్యాసౌకర్యాలు కలిగించాలనికూడా విజ్ఞప్తి చేశారు. (స్వ వి)

హోమియోసంఘం నియమించాలి

తూర్పుగోదావరిజిల్లా వైద్యుల వినతి

రాజమండ్రి, ఏప్రిల్ 19 ఆంధ్ర హోమియో వైద్య చట్టాన్ని అనుసరించి వెంటనే వైద్య సంఘాన్ని నియమించాలని జిల్లా హోమియో వైద్యులు ఈ నెల 14 వ తేదీన డాక్టరు పి దీక్షితులు అధ్యక్షతను సమావేశమై ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వైద్య సంఘం కార్యదర్శి డాక్టరు ఎం రామకృష్ణరావు వార్షిక నివేదిక సమర్పించి రాష్ట్రంలో పటిష్టమైన హోమియో వైద్య మండలిని ఏర్పాటు చెయ్యవలసిన అవసరాన్ని వివరించారు. హోమియో వైద్య అభివృద్ధికి ఒక పరిశోధన కేంద్రం నెలకొల్పాలనీ రాష్ట్ర హోమియో వైద్య మండలిని అఖిల భారత హోమియో వైద్య మండలికి అనుబంధ సంస్థగా రూపొందించాలనీ కూడా ఆయన చెప్పారు.

జిల్లా హోమియో వైద్య సంఘం నూతన కార్యవర్గానికి దిగువ పద్యులు ఎన్నికయ్యారు. శ్రీయుతులు పి దీక్షితులు (అధ్యక్షుడు), కె సూర్యనారాయణ, వి వెంకటనుణిశర్మ (ఉపాధ్యక్షులు), ఎం రామకృష్ణరావు (కార్యదర్శి), పి ఎస్, కృష్ణమూర్తి, ఎస్ అప్పారావు (సంయుక్తకార్యదర్శులు) జి వెంకటభట్, టి శేషిరాజన్, సి వి రామారావు, పి జనార్దనరావు, టి వెంకటరత్నం, పి శ్రీ రామమూర్తి మరికొందరు (సభ్యులు)

మైసూరు మంత్రుల శాఖలు

బెంగుళూరు, ఏప్రిల్ 22 మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్ నిజలింగప్ప ఇవ్వాళ వివిధ మంత్రులమధ్య శాఖలను ఇట్లా విభజించారు.

శ్రీ ఎస్ నిజలింగప్ప సాధారణ పరిపాలన, ఉద్యోగులు, బంగారం గనులు.

శ్రీ యం పి పాటిల్ రెవిన్యూ.

శ్రీ పి యం పూనాచ్చ రాష్ట్రీయ వ్యవహారాలు, పరిశ్రమలు, సమాచారం,

శ్రీ హెచ్ ఎస్ రుద్రప్ప వ్యవసాయం, అడవులు

శ్రీ టి మరియప్ప: ఆర్థిక, న్యాయ వ్యవహారాలు

శ్రీ ఆర్ చెన్నిగిరాముయ్య స్థానిక స్వపరిపాలన

శ్రీ హెచ్ కె వీరన్నగౌడ నిర్మాణములు, విద్యుచ్ఛక్తి

శ్రీ వి వెంకటప్ప విద్య

శ్రీ వైకుంఠబలిగా కార్మికులు.

శ్రీ ఆర్ ఎం పాటిల్ ఆరోగ్యం

శ్రీ మహమ్మదలీ అల్కాలీ, గ్రామ పరిశ్రమలు.

శ్రీమతి గ్రేస్ టక్కర్, శ్రీ రామకృష్ణ హెగిడే శ్రీ వీరేంద్ర పాటిల్ ఇవ్వాళ మధ్యాహ్నం ఉపమంత్రులుగా ప్రమాణం స్వీకరించారు. ముఖ్యమంత్రి వీరిచేత ప్రమాణస్వీకరణ చేయించారు.

శ్రీమతి గ్రేస్ టక్కర్ విద్యామంత్రికి

శ్రీ రామకృష్ణ హెగిడే ముఖ్యమంత్రికి

శ్రీ వీరేంద్రపాటిల్ రాష్ట్రీయ వ్యవహారాలమంత్రికి ఉపమంత్రులుగా పని చేస్తారు.

నూటికి నూరుపాళ్లు పన్ను వసూలు

భీమవరం పురపాలక సంఘం కమీషనరు కృషి

భీమవరం, ఏప్రిల్ 21 భీమవరం పురపాలక సంఘం కమీషనరు శ్రీ టి సత్యనారాయణ కృషి ఫలితంగా పురపాలక సంఘానికి రావలసిన అన్ని బాకీలు పన్ను మొత్తం రు 2,27,150 కూగాను రు 2,26,288 వసూలయినవి. అంటే మొత్తం పన్నులలో సూటికి రు 99 7 వసూలయినట్లన్నమాట. ఆంధ్రప్రదేశ్‌లోని రెండవ తరగతి పురపాలక సంఘాలలో ఇట్లా ఎక్కువ వసూలు చేసిన పురపాలక సంఘంగా ఈ పరిశీలనట. క్రిందటి సంవత్సరం వసూలు కావలసిన మొత్తంలో రు 9617 బాకీని పురపాలక సంఘం రద్దు చేయవలసిరాగా ఈ యేడు రు 1321 మాత్రమే రద్దు చేశారు. (స్వ వి)

రాయలసీమ గ్రామోద్యోగుల మహాసభ

రాయలసీమ గ్రామోద్యోగుల మహాసభ ఈ నెల 26 వ తేదీన అదవానిలో జరుగుతుంది. తమ కోర్కెలను నెరవేర్చుకునేందుకు సమితి, పులివెందల, ఆలూరు, పత్తికొండ తదితర తాలూకాలలో గ్రామోద్యోగులు ప్రత్యేక చర్యకు దిగే సమస్యను ఈసభలో నిర్ణయిస్తారు.

ఆంధ్రపత్రిక

సచిత్ర వారపత్రిక

రాబోయే (1-5-57) సంచికలో ప్రారంభం

బొమ్మలసీరియల్

"అసంప్రేక్ష్య కారిత్వము"

[పంచతంత్రములోని ఐదవ భాగము]

బొమ్మలు బాపు

రేయరచన • సిందూరి రామమోహనరావు.

★

నేడే మీ ప్రతి రిజర్వు చేసుకోండి.

ఇండియన్ బ్యాంకు, లిమిటెడ్

(పాత పేరు 1917)

హెడ్ ఆఫీసు పారీస్ రోడ్, మద్రాసు - 1.

మద్రాసు ఆఫీసులు:

ఎస్ప్లనేడ్ పెరాంబూరు ఎగ్మోర్ కోడంబాక్కం, జార్జ్ రోడు రాయపేట ఆల్వార్‌పేట మైలాపూర్, పైలాపూర్ గాంధీనగర్ అన్నానగర్ పైదాపేట కోడంబాకం మంగళాపురం పరమేశ్వరం పెరియమెట్ట బసవరం తుమలయ రాయపురం

దక్షిణ భారతం అంతటనూ బొంబాయి కలకత్తా న్యూఢిల్లీ కొలంబో సింగపూరు ఎస్ ఎమ్. ఎస్ మొదలగు దేశాల్లో విదేశీ ఆఫీసులు గలవు

మూలధనం

అనుమతి పొందిన	.... రు	1 00 00 000
అంచా వేయబడిన	.... రు	72 00 000
చెల్లింపబడిన	.... రు	63 83 130
రిజర్వులు & ఇతర నిధులు	.... రు	90 50 000
డిపాజిట్లు (31 12 56)	... రు	33 56 కోట్లు

పాకెట్ ఎస్కేంతతో సహా అన్నిరకముల బ్యాంకింగ్ వ్యాపారము జరుపబడును

డి పి పార్థసారథి,

పి వి. (అవధ్వ) జి. ఎస్

సెక్రటరీ

తెల్లని వెంట్రుకలు లేకుండాచేస్తుంది

పురుషులకు స్త్రీలకు ఇది అదర్శప్రాయమైనది పెరోజా కేశమునకు పట్టుతనమును చాలా సంవత్సరములు యువకులుగా కమనీయతనేస్తుంది

టెలోటా

హెయిర్ డార్కెనర్

వివరణ పత్రికకు వ్రాయండి...

డిస్ట్రిబ్యూటర్లు:

జి అధెర్టన్ అండ్ కంపెని ప్రయివేట్ లిమిటెడ్

బొంబాయి. కలకత్తా ఢిల్లీ మద్రాసు

క్రీమ్ పౌడర్

ADVERTS

మనోహరమైన కేశములకు మలభమైన కిటుకు

తాతావారి సుగంధిత కొబ్బరి తలనూనె మరియు షాంపూ

నాకాశ్చర్యం వేస్తుంది...

ప్రపంచములో గ్లేక్సో ఇంత త్రాగే అభ్యసవంతులైన పసిపిల్లలు ఎందరున్నారో అనం కొన్నే తండ్రులు! నిజంగా తల్లి పాల నిచ్చుటకు ఇంకే పాలైనా ఇచ్చునని నేమహిళ తాలదు. ఎందుకంటే అది పసిబిడ్డపైన అనుభవపూర్వకము త్రాగి తల్లి తన బిడ్డ ఆరోగ్యముగాను పుష్టిగాను వుండాలని కోరుకుంటుంది. కనుక అలావుండుటకు 'గ్లేక్సో' ఇవ్వడమే పరిపూర్ణ పరిష్కారమగు పాలు-ఆహారమువంటి, ఎముకలను పెంపొందిస్తుంది, దృఢపడ్చుటకు తిరుగులేని రక్షణ కల్పిస్తుంది. పాలు ఎంతో పుష్టిగా వుండుటలో ఆశ్చర్యము లేదు. పాలు పొగడుకోవలసిందే — పాలకు దక్షుని విశ్వసించి పుచ్చుకుంటిరంగారా!

పాలు గ్లేక్సోను నిధానము చేయుచున్నాను

Glaxo

ఇది పసిబిడ్డలకు శుద్ధమైన పాల ఆహారము

* గ్లేక్సో పాలు పట్టుటకు ఆరు ఒక్క ప్రమాణము (రోజు ఒక్కటి మాత్రం) కి ఆ రోజు ఇరవై గ్లేక్సో పిల్లలకు పట్టుటకు 2 పని కలదు

గ్లేక్సో లేబరటరీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి . కలకత్తా . మద్రాసు . న్యూఢిల్లీ